

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..

4 నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల చప్పుడు తెలంగాణ పత్రిక..

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 299 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, ఫిబ్రవరి, 2, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## అడిగిందేంటి..? ఇచ్చిందేంది..?



## కేంద్ర బడ్జెట్ పై సీఎం ఆగ్రహం

హైదరాబాద్,ఫిబ్రవరి,1, తెలంగాణ పత్రిక : కేంద్ర బడ్జెట్ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి ఇవాళ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోడిప్యూటీ సీఎం భట్టితోపాటు మంత్రులు, ఆర్థిక శాఖ అధికారులతో సమావేశమై చర్చించారు. బడ్జెట్‌లోతెలంగాణకు అన్యాయంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. 'కేంద్ర ప్రభు త్వానికి మనం అడిగింది ఏంటి? వాళ్లు ఇచ్చింది ఏంటి?' అని అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోరాష్ట్రంలో అనుసరించాల్సిన ఆర్థికపరమైన విధానాలు,పథకాల ప్రాధాన్యతపై చర్చించినట్లు తెలిసింది. అంతకుముందు మంత్రులతో ఎమ్మెల్సీ,పంచాయతీ ఎన్నికలపై సీఎం చ ర్చించినట్లు తెలుస్తోంది. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో పనిచేయాలని, జిల్లా మంత్రులు,ఎమ్మెల్యేలకు గ్యాప్ లేకుండా చూసుకోవాలని సూచించినట్లు సమాచారం.

# రూ.50,65,345 కోట్ల కేంద్ర బడ్జెట్..

### ఆరోగ్య రంగానికి పెద్ద పీట.. - 200 జిల్లాల్లో కేన్సర్ కేంద్రాల ఏర్పాటు

### రక్షణ, వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, ఐటీ, పట్టణాభివృద్ధి, శాస్త్ర, సాంకేతిక రంగాలకి ప్రాధాన్యత.

### 2025-26 యూనియన్ బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 01: 2025 కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో యూనియన్ బడ్జెట్ 2025-26 ను ప్రవేశపెట్టారు. ఈసారి రూ.50,65,345 కోట్ల భారీ బడ్జెట్ కేటాయించబడింది. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, వివిధ రంగాలకు మరింత మద్దతుగా ఈ నిధులను కేటాయించారు. రక్షణ, వ్యవసాయం, ఆరోగ్యం,విద్య,ఐటీ,పట్టణాభివృద్ధి, శాస్త్ర, సాంకేతిక రంగాలు వంటి ముఖ్యమైన శాఖలకు ఈ బడ్జెట్‌లో ప్రాధాన్యత ఇచ్చారు. ఇకపోతే ఏ శాఖకు ఎంత బడ్జెట్ అన్న విషయానికి వెళ్తే.. శనివారం ఉదయం 11గంటలకు సభ ప్రారంభం కాగానే బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆమె ప్రసంగాన్ని ప్రారంభించారు. పలు రంగాలకు కేటాయింపుల గురించి మాట్లాడుతున్నారు. ఈ బడ్జెట్‌లో ఆరోగ్య రంగానికి పెద్ద పీట వేస్తున్నట్లు ప్రకటించారు.ఆరోగ్య రంగానికి సంబంధించి ఈ బడ్జెట్లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతి జిల్లాలోనూ కేన్సర్ కేంద్రాలు ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 200 జిల్లా కేంద్రాలలో కేన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే పీఎమ్ జన్‌ఆరోగ్య యోజన కింద ఆరోగ్య బీమా కూడా కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పథకం ద్వారా కోటి మంది గిగ్ వర్కర్లు ప్రయోజనం చేకూరబోతోంది. బడ్జెట్ లోని కీలక వివరాలను వివరించి పార్లమెంట్ లో ప్రవేశ పెట్టడానికి ఆమె అనుమతి కోరారు. బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు అనుమతిస్తూ రాష్ట్రపతి ముర్ము కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు స్వీటు తినిపించారు. రాష్ట్రపతితో సమావేశం ముగిసిన అనంతరం ఆర్థిక శాఖ ఉన్నతాధికారులతో కలిసి కేంద్ర మంత్రి పార్లమెంట్‌కు చేరుకున్నారు. 2025-26 వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. ది పవర్ ఆఫ్ రైజింగ్ మిడిల్ క్లాస్ పేరుతో బడ్జెట్ 2025ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా దేశమంటే మట్టికాదోయి దేశమంటే మనుషులోయి అంటూ గురజాడ అప్పారావు సూక్తిని నిర్మలా సీతారామన్ ప్రస్తావించారు. వికసిత్ భారత్ లక్ష్యంగా తమ ప్రభుత్వం ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు.. ఆరోగ్య రంగానికి సంబంధించి ఈ బడ్జెట్లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రతిజిల్లాలో నూ కేన్సర్‌కేంద్రాలు ఏర్పాటుచేయబోతున్నట్లు ప్రకటించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలోనే 200 జిల్లా కేంద్రాలలో కేన్సర్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అలాగే పీఎమ్‌జన్ ఆరోగ్యయోజన కింద ఆరోగ్య బీమా కూడా కల్పిస్తున్నట్లు ప్రకటించారు. ఈ పథకం ద్వారా కోటి మంది గిగ్ వర్కర్లు ప్రయోజనం చేకూరబోతోంది. పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడానికి ఆమె అనుమతి కోరారు. బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు అనుమతిస్తూ రాష్ట్రపతి ముర్ము కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌కు స్వీటు తినిపించారు.

### దేశ అభివృద్ధి జర్నీలో

## మైలురాయి...

### 140 కోట్ల ప్రజల ఆకాంక్షల బడ్జెట్ - బడ్జెట్‌పై ప్రధాని మోదీ



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 01: ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశఅభివృద్ధి జర్నీలో ఇదొకమైలురాయి అని,140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేబడ్జెట్ అని నిర్మలాసీతారా మన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తుమని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపుబడ్జెట్ అడుగులు వేయిస్తుందనిచెప్పారు. ఆదాయంపన్ను పరిమితిని రూ. 12లక్షలకు బడ్జెట్‌లో నిర్మలా సీతారామన్ పెంచడంపై మాట్లాడుతూ, ఈబడ్జెట్ ప్రజల సేవింగ్స్‌పెంచేందుకుఉద్దేశించిందని అన్నారు. రూ. 12లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని,అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని,ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్,పెట్టుబడులు,వినియోగం పెరగడంతో పాటుశీఘ్రవృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటిజనతా జనార్ధ న్,పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమెటీమ్‌మొత్తానికి తాను అభినందనలు చెప్పారు.



## నిర్మలమ్మ పై కేంద్ర మంత్రులు, సీఎంల ప్రశంస...

# విజనరీ బడ్జెట్..

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 01: కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపె ట్టిన యూనియన్ బడ్జెట్ 2025పై పలువురు కేంద్ర మంత్రులు, ముఖ్యమం త్రులు ప్రశంసలు కురిపించారు. ఇది విజనరీ బడ్జెట్ అని, అందర్నీ కలు పుకొని వెళ్లే బడ్జెట్ అని అభివర్ణించారు. వరుసగా ఎనిమిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌కు కేంద్రహెూ మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్రగ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, హైవేస్ మంత్రి నితిన్ గడ్కరి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్రఫడ్నవిస్ తదితరులు అభినందనలు తెలిపారు.కేంద్ర బడ్జెట్‌పై అమిత్‌షా సోషల్ మీడియాలో ప్రధాన మంత్రి మోదీ, ఆర్థిక మంత్రిని అభినందించారు. "ప్రతి రంగంలోనూ అభివృద్ధి చెందుతున్న, బెస్ట్ ఇండియా నిర్మాణం దిశగా మోదీ ప్రభుత్వ విజన్‌కు బడ్జెట్ 2025 ఒక బ్లూప్రింట్. రైతులు, పేదలు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, బాలల విద్య, న్యూట్రీషియన్ అండ్ హెల్త్ నుంచి స్టార్టప్, ఇన్నొవేషన్ వరకూ ప్రతి రంగంపైన బడ్జెట్‌లో దృష్టి సారించారు" అని అమిత్‌షా అన్నారు. మధ్యతరగతి వర్గం ఎప్పుడూ మోదీ హృదంయలో ఉంటారని, 12 లక్షల ఆదాయం వరకూ జీరో టాక్స్‌వల్ల మధ్యతరగతి వర్గానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని,లబ్దిదారులందరికీ ఈ సందర్భంగా అభినందలు తెలుపుతున్నానని అన్నారు.

# బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుంది..



## బడ్జెట్‌పై రాహుల్ విమర్శ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి 01: పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రినిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్-2025 పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు,కాంగ్రెస్‌ఎంపీ) రాహుల్‌గాంధీ స్పందించారు. ఈబడ్జెట్ 'బుల్లెట్‌గా యాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా ఉంది అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుతంప్రపంచమంతా అస్థిరత నెలకొని ఉందని, ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. బడ్జెట్‌లోని సానుకూల అంశాలు, లోపాల ప్రస్తావన ఎత్తకుండా రాహుల్ గాంధీ నేరుగా 'బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ లా బడ్జెట్ ఉంది' అని వ్యాఖ్యానించారు.

# జై మార్కండేయ.. జై జై మార్కండేయ...

### మార్కండేయ మహా యజ్ఞం. -ఆకట్టుకున్న శోభాయాత్ర.

### సిరిసిల్లలో మార్కండేయ జయంతి ఉత్సవాలు...





రాజన్నసిరిసిల్ల బ్యూరో. ఫిబ్రవరి 1(తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో మార్కండేయ జయంతి ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. పద్మశాలి సంఘం అనుబంధం సంఘాల ఆధ్వర్యంలో శివభక్త మార్కండేయ ఆలయంలో ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పద్మ పురోహితుల ఆధ్వర్యంలో మార్కండేయ మహా యజ్ఞం నిర్వహించారు. సాయంకాలం ఆధ్యాత్మిక వాతావరణంలో పద్మశాలీలు ఐక్యంగా నిర్వహించిన ఆధ్యాత్మిక శోభాయాత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. వాహనంపై చేతి మగ్గంపై నేస్త పట్టణంలోని ప్రధాన కూడలలో శోభయాత్ర కొనసాగుతుంది. శోభ యాత్ర అనంతరం మగ్గంపై నేసిన శేష వస్త్రాన్ని మార్కండేయుడుకి సమర్పిస్తారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# కెసిఆర్‌ను ప్రజలే ఫామ్ హౌస్ పంపిరి

### కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి - కెసిఆర్ వైఖరిపై ధ్వజం



సమావేశంలో మాట్లాడుతున్న కేకే మహేందర్ రెడ్డి.

రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఫిబ్రవరి 1(తెలంగాణ పత్రిక): కెసిఆర్ ను ప్రజలే ఫామ్ హౌస్ కు పంపించారని సింహం నిద్ర లేచింది అంటూ మాట్లాడడంపై సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 2023 నవంబర్లో ప్రజలు కొట్టిన దెబ్బకు కుంభకర్ణుడిలా ఏడాదిన్నర పాటు ఫామ్ హౌస్ లో నిద్రపోయి ఇప్పుడు తానేంటో చూపిస్తానంటూ నంగనాచి మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ మేధావులలో ఒకడిగా ప్రకటించుకున్న కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయ్యిందని కాంగ్రెస్ కట్టించిన శ్రీరామ్ సాగర్ ద్వారా నీళ్లు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలపై ప్రేమతో కెసిఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు రాలేదని మరోసారి ప్రజలను వంచించే ఉద్దేశంతో మాట్లాడుతున్నారని ఆరోపించారు. కెసిఆర్ కుటుంబ కంపెనీల వ్యవహరించి 16 లక్షలకోట్ల మిగులుతో ఉన్న రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల్లో ఉంచారని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని బీసీలు ఇప్పుడు గుర్తుకొచ్చారా అంటూ నిలదీశారు. ఢిల్లీ లిక్కర్స్ మర్చిపోకముందే కేరళ లిక్కర్స్ లో కవిత పేరు వినిపిస్తోందని అన్నారు. తన అనుభవంతో ప్రభుత్వానికి సలహాలు ఇస్తే తీసుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని అసెంబ్లీ కి రావడం చేతకాక కేసీఆర్ వ్యవహరిస్తున్న తీరును తప్పు పట్టారు. అడ్డగోలుగా మాట్లాడితే ప్రజలు సహించబోరని అన్నారు. సమావేశంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మావోలకు మరో ఎదురుదెబ్బ..!

### ఎన్‌కౌంటర్‌లో 8 మంది హతం



బీజాపూర్,ఫిబ్రవరి01: ఛత్తీస్‌గఢ్‌లో మరోసారి మావోయిస్టులకు భారీ ఎదు రుదెబ్బ తగిలింది. ఇటీవల కాలంలో వరుస దెబ్బలు తగులుతున్నాయి. అయినా గుణపాఠం నేర్చుకోవడం లేదు. ఓవైపు భద్రతా సిబ్బంది దాడులు చేస్తున్నా మావోలు మాత్రం కార్యకలాపాలు కొనసాగిస్తూనే ఉన్నారు. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు హతం అయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఈ ఘటనలో 8 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఎదురుకాల్పుల్లో 8 మంది మావోయిస్టులు చనిపోయారని పోలీస్ అధికారులు తెలిపారు.

## ఫిబ్రవరి 4న యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ప్రమాణస్వీకార మహోత్సవం



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 1( తెలంగాణ పత్రిక)కొత్తగూడెం: ఫిబ్రవరి 4 తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు గాంధీభవన్ లో సీఎం రేవంత్ రెడ్డి గారు, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నేషనల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో గెలిచిన రాష్ట్ర, జిల్లా అధ్యక్షుల ప్రమాణస్వీకారం జరగనుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొనాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

## నూతన వధువరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 1 ( తెలంగాణ పత్రిక):పాల్వంచ లోని సుగుణా గార్డెన్స్ నందు కాంగ్రెస్ నాయకులు వూకంటి గోపాలరావు, లక్ష్మి ల పుత్రిక వివాహ వేడుకకు హాజరైన పొంగులేటి ప్రసాద్ రెడ్డి , ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ,భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు అశ్వారావుపేట ఎమ్మెల్యేజారే ఆదినారాయణ ,ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ బాబు , తుంబురు.దయాకర్ రెడ్డి ,టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు నూతన వధూవరులు తన్మయి -సాత్విక్ లను ఆశీర్వదించారు.

## కట్ట అచ్చమ్మ మరణం పట్ల సంతాపం వ్యక్తం చేసిన.కోనేరు.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కేంద్రంలో పెనగడప గ్రామానికి చెందిన కట్ట అచ్చుమ్మ రోడ్డు ఆక్సిడెంట్ లో మరణించారు వారి మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని) వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థించారు.వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సహకార సంఘం అధ్యక్షులు మండే హనుమంతరావు. మాజీ సర్పంచ్ మాలోత్ లక్ష్మణ్ గారు,ముగితే కరుణాకర్,మాజీ ఉప సర్పంచ్ కట్ట సంతోష్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రావి రాంబాబు, ఆకిరెడ్డి శ్రీను,అల్లి వినయ్,కట్ట సాంబశివరావు,అల్లి నాగయ్య, మన్నె వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఏసిపి విష్ణుమూర్తి, సీనియర్ విలేకరి శివమూర్తిలకు మాతృ వియోగం



కొత్తగూడెం ( ) ఏసిపి సబ్బతి విష్ణుమూర్తి, సీనియర్ విలేకరి సబ్బతి శివమూర్తిల తల్లి సబ్బతి మంగాయమ్మ అనారోగ్యంతో శుక్రవారం కన్నుమూశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులోని స్వగృహంలో ఆమె పార్థివదేహానికి డీజేయూ జిల్లా కన్వీనర్ సీమకుర్తి రామకృష్ణ, కో కన్వీనర్ లు చెంగపొంగు సైదులు, అఫ్జల్ పఠాన్, అభ్యుదయ కళాసేవాసమితి అధ్యక్షులు మద్దెల శివకుమార్, రిపోర్టర్ మురళి కృష్ణ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

## మున్సిపాలిటీ కమిషనర్ రాజలింగును సన్మానించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు

మందమర్రి టౌన్ ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక )ఈ రోజు బిఆర్ఎస్ పార్టీ మందమర్రి పట్టణ అధ్యక్షుడు జె,రవీందర్ ఆధ్వర్యంలో మందమర్రి మున్సిపాలిటీకి నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన తుంగపిండి రాజలింగు కి పుష్పగుచ్చం అందజేసి, సన్మానం చేసి మర్యాదపూర్వకంగ కలిసి స్వాగతం పలికిన మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, టిబి జీకేస్ యూనియన్, ఏరియా , సెంట్రల్, మహిళ నాయకురాలు యూత్,విద్యార్థి, సోషల్ మీడియా, నాయకులు



# జర్నలిస్ట్ మహిపాల్ మృతిపై పలు అనుమానాలు
# సమగ్ర విచారణకు గ్రామస్తులు, జర్నలిస్టుల డిమాండ్..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01:కెమెరామెన్ మహిపాల్ మృతి పలు అనుమానాలకు దారితీస్తుంది. ప్రమాదంలో మృతి చెందాడ లేక ఎవరైనా గిట్టని వాళ్ళు మట్టు పెట్టారా? విచారణ జరపాలని గ్రామస్తులు, జర్నలిస్టులు కోరుతున్నారు. ఎడపల్లి మండలం తాడం గ్రామం చెందిన కెమెరామెన్ శుక్రవారం రాత్రి గ్రామం నుంచి బైకుపై నిజామాబాదుకు బయలుదేరిన మహిపాల్ జానకంపేట్ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ దగ్గర సబ్ స్టేషన్ వద్ద ప్రమాదానికి గురైనట్లు 108 కు సమాచారం అందించారు. సకాలంలో అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది తీవ్ర గాయాలైన క్షతగాత్రున్ని తీసుకెళ్తామని చెప్పగా మా బామ్మర్ది వచ్చి నన్ను హాస్పిటల్కు తీసుకెళ్తాడు నేను అంబులెన్స్ లో రానని మాట్లాడిన మహిపాల్. అంతలోనే మృతి మృతి చెందడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఈ విషయమై పోలీసు ఉన్నదా అధికారులు సమగ్ర విచారణ జరిపితే అసలు విషయం బయటపడే అవకాశాలు ఉన్నాయి. ప్రమాదంలో మహిపాల్ కాళ్లకు దెబ్బలు తగిలి రక్తస్రావం ఎక్కువై చనిపోయాడా? సమయానికి వైద్యం అందగా చనిపోయాడా? అసలు ప్రమాదానికి గురికావడానికి అసలు కారణమేంటి? తేలాల్సి ఉంది. సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎడపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. పోలీసులు అన్ని కోణాలలో సమగ్ర విచారణ జరిపితే వాస్తవాలు బయటకు వచ్చే అవకాశాలున్నాయి.

# ఫిబ్రవరి 5, 6 తేదీల్లో పాల్వంచ పట్టణంలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### ఎస్ఎఫ్ఐ మండల నాయకులు పి.పవన్

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 1 ( తెలంగాణ పత్రిక):జూలూరుపాడు: పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జూలూరుపాడు మండల నాయకులు పి. పవన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పాల్వంచ పట్టణ కేంద్రంలో ఈనెల 5-6 తేదీలల్లో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహా సభలు విజయవంతం కై శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.పవన్ మాట్లాడుతూ... జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్నదనీ, పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిల విడుదల కోసం, మెస్ కాస్మోటిక్స్ చార్జీల పెంపు కోసం, ప్రభుత్వ పాఠశాలల్లో, కళాశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో, కళాశాలల్లో ఫీజులు నియంత్రించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలు, కేజీబీవీలు, గురుకులాలు, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్, ప్రభుత్వ హైస్కూల్లో ప్రాథమిక పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించామన్నారు. ఎస్ఎఫ్ఐ పోరాట ఫలితంగానే మెస్, కాస్మోటిక్స్ చార్జీలు పెరిగాయన్నారు. దేశ సమైక్యత, సమగ్రతలను కాపాడేందుకు నిరంతరం కృషి చేస్తోందనీ, విద్యార్థులను బోర్డు,ఇతర పోటీ పరీక్షలకు సన్నద్ధం చేసేందుకు పదవ తరగతి టాలెంట్



టెస్ట్, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పరీక్షలు అత్యున్నత ప్రమాణాలతో మోడల్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు, విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపొందించడానికి జాతీయ నాయకుల జయంతులు, వర్ధంతులు, సమాజం పట్ల అవగాహన కల్పించేందుకు పలు అంశాలపై సెమినార్లు, చర్చాగోష్ఠులు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. అనేక మంది విద్యార్థి అమరవీరులు ప్రాణ త్యాగం చేసిన త్యాగాల గడ్డపై 4వ మహాసభలు నిర్వహించడం చారిత్రాత్మకం అన్నారు. జిల్లా మహాసభలకు జిల్లాలోని 23 మండలాల నుంచి 250 మంది ప్రతినిధులు హాజరు కానున్నట్లు తెలిపారు, భవిష్యత్తులో జిల్లా విద్యారంగ అభివృద్ధికి అనేక అంశాలపై సమగ్రంగా చర్చించి పలు తీర్మానాలు చేయనున్నట్లు తెలిపారు. మహాసభల జయప్రదంకై విద్యారంగ శ్రేయోభిలాషులు, మేధావులు, ఉపాధ్యాయులు, అభ్యుదయవాదులు, విద్యార్థులు తమ విలువైన సూచనలు, సలహాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ హైస్కూల్ నాయకులు సాయి, కిరణ్, చరణ్, హర్ష, నందిని, అఖిల తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన ర్యాలీ కరపత్రాలు ఆవిష్కరణ

### నియోజకవర్గం ఇంచార్జ్ పోచీరాం



కోటగిరి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 1: కోటగిరి మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయ ఆవరణలో బాన్సువాడ నియోజకవర్గ ఇన్చార్జ్ కే. పోచిరాం ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న చలో హైదరాబాద్ లో చేపడుతున్న ఎస్సీ వర్గీకరణ అమలుపై లక్షల డబ్బులు వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన ర్యాలీ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోచిరాం మాట్లాడుతూఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వాల్ పోస్టులను ఆవిష్కరిస్తూ హైదరాబాద్ లో ఎల్బీ స్టేడియం నుండి పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు మాదిగ బిడ్డలందరూ బాన్సువాడ నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయోత్సవ సభనువిజయవంతం చేయాలని నియోజకవర్గ ఎంఆర్పిఎస్ నాయకులకు పిలుపు నిచ్చారు. ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయని యెడల ఉద్యమాన్ని ఉదృతం చేస్తామన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసి మాదిగలకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నవీన్ శంకర్ జిల్లా నాయకులు అద్దంకి లింగన్న అబ్బయ్య మనోహర్ కొత్తపల్లి రేణి సాయిలు చైతన్ నగర్ గ్రామ అధ్యక్షులు నర్సింలు సంజీవ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష డబ్బుల వేల గొంతుకుల చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని సింగభూపాలెం గ్రామపంచాయతీలో . హలో మాదిగ చలో హైదరాబాద్ ఫిబ్రవరి 7 కార్యక్రమం విజయవంతంలో భాగంగా, సింగభూపాలెం గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగింది ,మనందరి ఆత్మీయ అభిమాన నాయకుడు పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ గారు తలపెట్టిన వేల గొంతులు లక్షల డప్పుల కార్యక్రమానికి ప్రతి ఒక్కరం డప్పు తో హైదరాబాద్ తరలి వెళదామని జై మాదిగ జై మందకృష్ణ మాదిగ అంటూ నినాదాలు మోగించటం జరిగింది. ఈ కార్యక్రమం మాదిగ ఐక్యవేదిక మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ దామెర్ల సర్వేశ్వరరావు గారి అధ్యక్షతన జరిగింది" ఈ ప్రచార కార్యక్రమంలో సుజాతనగర్ మండల ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్, గౌరవ సలహాదారురాలు కనుకుంట్ల నిర్మల, గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, కాకటి బాబు , పెంబుల నరసింహారావు ,చర్ల నవీన్ ,కాకటి తిరుపతయ్య, చర్ల అమృత రావు, బుట్టి శ్రీను ,కాకటి దానియేలు ,కాకటి నరేష్, కాకటి సిలువ ,కాకటి



శ్రీకాంత్, బుట్టి ఏసు ,కాకటి సంజీ ,పెంబుల మహేష్ ,బుట్టి అరవింద్ ,సిరికొండ మోషే ,కాకటి రవి, కాకటి సీతారాములు, కాకటి సుధాకర్ ,గుర్రం ఆనంద్, దామెర్ల నరేందర్ ,రాగ నరసింహారావు, కంకణాల జగన్ ,పోతురాజు రంజిత్, దామర్ల తేజ ,కాటమ్మ ,అమృతమ్మ, సావిత్రి , సరోజినీ, నిర్మల ,భీమ పోగు నాగేష్, కాకటి రమేష్ ,బుట్టి సామేలు, కాకటి పెద్ద సీతారాములు, భీమపోగు వెంకటేశ్వర్లు , ఏర్పుల అశోక్ ,కాకటి ఆంధ్రయ, కాకటి సర్వయ్య, తదితరులు పాల్గొన్నారు.

## నాదమయ్య హఠాన్మరణం, పర్మర్శించిన బిఆర్ఎస్ శ్రేణులు - రావుల చంద్రశేఖర్ రెడ్డి,సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సంతాపం

పెబ్బేరు వనపర్తి జిల్లా, ఫిబ్రవరి01 ( తెలంగాణ పత్రిక):పెబ్బేరు మండలం పాతపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్,బీఆర్ఎస్ నాయకుడు నాదమయ్య గుండెపోటుతో శనివారం ఉదయం మరణించాడు. విషయం తెలుసుకున్న మాజీ రాజ్యసభ సభ్యుడు రావుల చంద్రశేఖర్ రెడ్డి,మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మృతదేహాన్ని పరామర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...క్రమశిక్షణ కలిగిన నాయకుడిని కోల్పోవడం దురదృష్టక రమని అన్నారు.ఆయన మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు పార్టీ మండల అధ్యక్షులు వనం రాములు,కర్రెస్వామి, రాజశేఖర్,శంకర్ నాయుడు,ఎల్లారెడ్డి, విశ్వరూపం, వడ్డే రమేష్,ఎండి



మజీద్,చిన్న ఎల్లారెడ్డి,ఆంజనేయులు, జగన్నాథం నాయుడు,పాతపల్లి గోవిందు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక :వెల్దుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే సునిత లక్ష్మారెడ్డి కృషితో శనివారం బి ఆర్ ఎస్ నాయకులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు అనారోగ్య కారణంతో ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించుకున్న వెంకటేశ్వర్లు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా రూ 60వేల నిధులు మంజూరయ్యాయి బాధ్యత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు సీఎం సహాయ నిధి పథకం నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ మోహన్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్ మాజీ ఎంపిటిసి అశోక్ గౌడ్ వెల్దుర్తి మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు శాకారం శ్రీనివాస్ గౌడ్ తోట నరసింహులు చినింగి కిష్టయ్య యాదవ్ నాలాచెరువు శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు

## ఫేక్ యాప్‌తో మోసగిస్తున్న ఇద్దరి అరెస్ట్..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01:ఫేక్ యాప్ ద్వారా నగరంలో అమాయకులను మోసం చేస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన షేక్ ఆమెర్, సయ్యద్ ఇమ్రాన్ ఇద్దరూ కలిసి టెలిగ్రామ్‌లో ఉన్న ఎంజీఐ యాప్ ద్వారా మార్కెటింగ్ ప్రారంభించారు. ఈ యాప్‌లో చేరితే అధిక లాభాలు వస్తాయని ఆశచూపి సుమారు 12 మంది వద్ద నుంచి రూ.2.40 లక్షలను వసూలు చేశారు. బాధితులు ఫిర్యాదు చేయడంతో 5వ టౌన్‌లో కేసు నమోదు చేశారు. అనంతరం ఇరువురిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఏసీపీ తెలిపారు.

## శాంతిగూడెంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ సహకారంతో నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



తెలంగాణ పత్రిక :చారకొండ మండలంలోని శాంతి గూడెం గ్రామంలో అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిశెట్టి నాగేంద్ర ఆధ్వర్యంలో గ్రామంలో నూతనంగా నాలుగు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ వైర్లను బిగించడం జరిగింది. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకుంటామని ఆయన చెప్పారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ జానకి రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్యామ్, అది, తిర్మల్, తోట రవి లైన్ మెన్ వెంకటయ్య గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## పూడూరులో ఘనంగా వేంకటేశ్వర స్వామి కల్యాణం



కొడిమ్యాల ఫిబ్రవరి 01.తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండలం పూడూరు గ్రామంలో శ్రీవెంకటేశ్వర, భక్త మార్కండేయస్వామి ఆలయాల్లో శనివారం స్వామివారి కల్యాణం ఘనంగా నిర్వహించారు.ఉభయ దేవాలయాల్లో ముందుగా ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ వెంకటేశ్వరస్వామి కల్యాణాన్ని కనుల వైభవంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి అధికంగా భక్తులు తరలిరావడంతో ఆలయం గోవింద నామస్మరణతో మార్మోగింది. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఉచిత ప్రసాదాలు, అన్న వితరణ స్వామివారి దర్శనం భక్తులకు ప్రశాంతంగా నిర్వహించారు.



# సంపాదకీయం

## ఆర్థిక వృద్ధికి మార్గం ఏది?

ప్రభుత్వం తరపున వకాల్తా పుచ్చుకుని మాట్లాడేవారంతా–అటు కన్సల్టెన్సీ సంస్థల మొదలు ఇటు ఆర్థిక వ్యవహారాల మీద రాసే పత్రికల వరకూ–అందరూ ఇప్పుడు ఒకటే పాట అందుకున్నారు. దిగజారిపోతున్న భారతదేశ ఆర్థిక వృద్ధి రేటు మళ్ళీ పుంజుకోవాలంటే దేశీయంగా వినిమయాన్ని పెంచే దిశగా చర్యలు తీసుకోవాలంటూ వారంతా ఘోషిస్తున్నారు. ఈ బృందంతో తాజాగా ఇప్పుడు రిజర్వు బ్యాంకు కూడా గొంతు కలిపింది. పారిశ్రామికవేత్తల 'వేటాడే జంతు ప్రవృత్తి'ని మళ్ళీ ప్రేరేపించాలంటే తక్షణమే దేశీయ వినిమయాన్ని పెంచాల్సిందేనంటూ తాజా బులెటిన్‌లో ఆర్‌బిఐ పేర్కొంది. వాళ్ళందరూ చెప్తున్నట్టు 2024–25లో మన దేశ ఆర్థిక వృద్ధిరేటు ముందు అనుకున్న 7 శాతం బదులు 0.5 శాతం తగ్గి 6.5 శాతంగా ఉండబోతోందన్నదే వాస్తవమైతే ఇంత ఆందోళన పడిపోవడం దేనికి? 6.5 శాతం వృద్ధి రేటు గనుక ఉండేట్టయితే అదేమీ అంత దిగజారిపోవడం కాదు. అర్జెంటుగా 'వేటాడే జంతు ప్రవృత్తి'ని ప్రేరేపించాల్సిన అగత్యమూ లేదు. ఐనా వాళ్ళంతా ఇంత ఆందోళన పడుతున్నారంటే వాళ్ళు చెప్తున్న జిడిపి లెక్కలన్నీ తప్పుల తడకలన్నమాట. అతి అంచనాలు వేసి మనకు చూపిస్తూ వచ్చారన్నమాట. ఇక ఆర్‌బిఐ మాట్లాడుతున్న 'దేశీయ వినియోగం' అనేది శ్రామిక ప్రజల వినియోగం కాదు. కేవలం పట్టణ మధ్య తరగతి వినియోగం మాత్రమే. ఒకవేళ శ్రామికవర్గ పేదల వినియోగాన్ని పెంచాలని అనుకుంటే అందరికీ వేతనాల స్థాయిని పెంచితే సరిపోతుంది. చట్ట ప్రకారం చెల్లించవలసిన కనీస వేతనాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయిస్తే చాలు. కాని ఎల్ అండ్ టి చైర్మన్ వారానికి 90 గంటలు పని ఉండేలా పెంచాలని డిమాండ్ చేశాడు. తక్కిన ఏ పరిశ్రమాధిపతీ అతనితో విభేదించలేదు. అతను కోరినదే గనుక అమలైతే అప్పుడు మన ఫ్యాక్టరీలన్నీ జర్మన్ నాజీ నిర్బంధ శిబిరాలుగా మారుతాయి. వాటిలోకి వెళ్ళినవాళ్ళు మళ్ళీ తిరిగి రావడం అంటే శవాలుగానే! ఇళ్ళల్లో భార్యల కళ్ళల్లోకి చూసుకుంటూ కాలాన్ని వృధా చేసేకన్నా ఆ సమయాన్ని డ్యూటీలో వెచ్చించడం మంచిదని ఆ ఎల్ అండ్ టి చైర్మన్ వ్యాఖ్యానించాడు! జర్మనీ లోని ఆశ్విజ్ కాన్సెంట్రేషన్ క్యాంప్ దగ్గర "పని చేయడం ద్వారానే స్వేచ్ఛ పొందుతారు" అన్న బోర్డు ఉండేది. ఇతగాడు చెప్పినది చూస్తే ఆ బోర్డు గుర్తుకొస్తోంది. ఏదేమైనా, యజమానులు పని గంటలు పెంచాలంటున్నారే తప్ప వినిమయ శక్తి పెంచుతాం అని, లేదా వేతనాలను పెంచుతాం అని చెప్పడం లేదు. మరి పట్టణ మధ్య తరగతి ప్రజల వినిమయ శక్తిని పెంచడానికి ఏం చేయాలని సూచిస్తున్నారు? ఆహార వస్తువుల ధరల పెరుగుదలను నియంత్రించాలని సూచిస్తున్నారు. అలా చేస్తే ఇతర వినిమయ వస్తువుల కొనుగోళ్ళ పెరుగుతాయని అంటున్నారు. ఆహార వస్తువుల ధరల నియంత్రణ చేయవలసిందే. కాని దానివలన పట్టణ మధ్య తరగతి ప్రజల వినియోగం కొత్తగా పెరిగిపోయేది ఎంత? వారి ఆదాయాల్లో ఇప్పుడు ఆహార వస్తువుల కొనుగోలు కోసం ఎంత శాతం ఖర్చు చేస్తున్నారు? శ్రామిక వర్గం అయితే తమ ఆదాయంలో అత్యధిక శాతం ఆహార వస్తువుల కొనుగోలుకే వెచ్చిస్తున్నారు. వాటి ధరలు పెరిగితే వాటి వినియోగం పడిపోతుంది. బడా పరిశ్రమలు ఉత్పత్తి చేసే సరుకుల ప్రధాన వినియోగదారులు పట్టణ మధ్యతరగతి ప్రజలు. ఆహార వస్తువుల ధరలను నియంత్రించినంత మాత్రాన ఆ సరుకుల డిమాండ్ పెరిగేది పెద్దగా ఏమీ ఉండదు. వాణిజ్యాన్ని పూర్తిగా సరళతరం చేశాక నయా ఉదారవాద వ్యవస్థలో ఆర్థికవృద్ధి వేగం పుంజుకోవాలంటే ఎగుమతులు పెరిగితేనే సాధ్యపడుతుంది. దేశీయంగా తాత్కాలికంగా రియల్ ఎస్టేట్ మార్కెట్ పుంజుకున్నప్పుడు అది కూడా వృద్ధికి తోడ్పడవచ్చు. కాని అది నిలకడగా ఉండేది కాదు. ఎగుమతుల మార్కెట్ విస్తరిస్తేనే వృద్ధి వేగం పెరుగుతుంది. ఇంతవరకూ ప్రభుత్వం కూడా ఎగుమతులను పెంచడం ద్వారా వృద్ధి జరగాలనే చెప్తూ వస్తోంది. మరి ఇప్పుడు ఉన్నట్టుండి ఆ విషయాన్ని వదలిపెట్టి దేశీయ డిమాండ్‌ను పెంచుకోవాలని ఎందుకంటున్నారు? నయా ఉదారవాద వ్యవస్థ పరిధి లోపల వాళ్ళు కోరుతున్నట్టు దేశీయ డిమాండ్‌ను పెంచుకోవడం సాధ్యపడేదేనా? రుణాలను మరింత ఎక్కువ మొత్తంలో అందించడమో, లేక రుణాల మంజూరును మరింత సరళతరం చేయడమో పరిష్కారం కాదు. దాని వలన పట్టణ మధ్య తరగతి కూడా తమ విని యోగాన్ని పెంచు కుంటారని భావించలేము. తాత్కాలికంగా అప్పులు తీసుకుని సరుకులు కొన్నా, ఆ అప్పుల వాయిదాలు కట్టడానికి ఆ వెంటనే ఎక్కువ మొత్తాన్ని ఆదాయం నుంచి కేటాయించాల్సి వస్తుంది. అప్పుడు మళ్ళీ డిమాండ్ పడిపోతుంది. అందుచేత పట్టణ మధ్య తరగతి మరింత ఎక్కువ అప్పు కావాలని కోరుకోరు. ఆహార వస్తువుల ధరలను తగ్గించినా అది కూడా తాత్కాలికంగా వినిమయాన్ని పెంచుతుందే తప్ప వినిమయం నిరంతరాయంగా పెరుగుతూ పోయే పరిస్థితి ఉత్పన్నం కాదు. వినిమయం పెరిగితే అప్పుడు ఆదాయాలు కూడా పెరుగుతాయి. అలా ఆదాయాలు పెరగడం మళ్ళీ వినిమయం పెరగడానికి దారితీస్తుంది. ఇలా వినిమయమూ, ఆదాయాలు ఒకదాని వెంట మరొకటి పెరుగుతూ పోతాయి కదా అని వాదించవచ్చు. కాని ఏ కారణంగానైనా ఒకానొక కాలంలో వినిమయం పడిపోతే అప్పుడు ఆదాయాలు పడిపోవడం కూడా మొదలౌతుంది. ఈ క్రమాన్ని కూడా ఎవరూ ఆపలేరు. అంటే వినిమయాన్ని పెంచడం ద్వారా సాధించే వృద్ధిని పడిపోకుండా నిలబెట్టాలంటే వెలుపలి నుండి ఒక దన్ను ఉండాలి. ప్రభుత్వ వ్యయాన్ని పెంచి తద్వారా వచ్చే అదనపు ధనాన్ని వినియోగదారులకు అందించగలిగితే అప్పుడు వినిమయం పడిపోకుండా నిలబెట్టడం సాధ్యపడుతుంది. ఇది జరగాలంటే ప్రభుత్వ వ్యయాన్ని ఒక్కసారిగా పెంచాల్సి వుంది. అవసరం అయితే నేరుగా వినియోగదారులకు నగదును కూడా బదిలీ చేయవచ్చు. కాని ప్రభుత్వం అదనపు వ్యయాన్ని చేయాలంటే అందుకోసం అప్పులు చేసైనా ఖర్చు చేయాలి (దాన్నే ద్రవ్య లోటు పెంచడం అని కూడా అంటారు). లేదా సంపన్నుల మీద అదనపు పన్నులు విధించి అలా సమకూరిన సొమ్మునైనా ఖర్చు చేయాలి. పేదవాళ్ళ మీద పన్నులు విధిస్తే ప్రయోజనం ఉండదు. పేదవారిమీద రూ.100 పన్ను అదనంగా విధిస్తే ఆ మేరకు వారి వినియోగం పడిపోతుంది. ఆ సొమ్మును మళ్ళీ ప్రభుత్వం ఖర్చు చేస్తే మహా అయితే ఆ రూ.100 వరకే పేదలు మళ్ళీ ఖర్చు చేయగలుగుతారు. మొత్తం మీద వినిమయం పెరిగేది ఏమీ ఉండదు. అందుచేత సంపన్నుల మీద అదనపు పన్నులు విధించడమో లేక ద్రవ్యలోటును పెంచడమో ఏదో ఒకటి గాని రెండూ గాని ప్రభుత్వం చేయాలి. కాని నయా ఉదారవాద వ్యవస్థ ఇందుకు అంగీకరించదు. ఎఫ్‌ఆర్‌బిఎం చట్టం ప్రభుత్వ వ్యయం మీద ఒక పరిమితిని విధించింది. ఇక సంపన్నుల మీద అదనపు పన్నుల విధిస్తే వాళ్ళు తమ పెట్టుబడులను ఈ దేశాన్నుంచి ఇతర దేశాలకు తరలించుకుపోతారు. అప్పుడువృద్ధి రేటు పెరగకపోగా పడిపోతుంది. దేశాన్ని విడిచిపెట్టి క్షణాల మీద బైటకు జారుకునే పెట్టుబడిలో ద్రవ్య పెట్టుబడి పారిశ్రామిక పెట్టుబడి కన్నా ముందే ఉంటుంది. దాని ఫలితంగా దేశ ఆర్థిక వ్యవస్థ మరీ చిక్కుల్లో పడుతుంది. వ్యవసాయదారుల ఆదాయాలను పెంచే దిశగా చర్యలు తీసుకుంటే అప్పుడు వారి వినిమయం పెరిగి ఆర్థిక వృద్ధి వేగం పెరుగుతుంది.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**- ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**






సిరిసిల్ల, ఫిబ్రవరి–01,(తెలంగాణ పత్రిక): శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ,అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటిని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ,సిరిసిల్ల జిల్లాలో పట్ట భద్రులకు సంబంధించి 28 పోలింగ్ కేంద్రాల పరిధిలో మొత్తం 22 వేల 473 మంది ఓటర్లు, ఉపాధ్యాయులకు సంబంధించి 13 మండలాల పరిధిలో 928 మాది ఓటర్లు ఉన్నారని తెలిపారు.ప్రస్తుతం అధికారుల వద్ద 149 పట్టభద్రులు, 40 ఉపాధ్యాయుల ఓటర్ నమోదు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని పరిశీలించి సకాలంలో డిస్పోస్ చేయడం జరుగుతుందని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో మొత్తం 7 పోలింగ్ కేంద్రాలను పట్టభద్రులకు, ఉపాధ్యాయులకు కామన్ గా ఏర్పాటు చేశామని అన్నారు. పట్టభద్రులకు ప్రత్యేకంగా 32 పోలింగ్ కేంద్రాలు, ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా 6 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల వేములవాడ రెవెన్యూ డివిజన్ అధికారులు రాధాభాయి, రాజేశ్వర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్‌బాబుచే ఎస్‌జిటియు డైరీ ఆవిష్కరణ

**ఎస్ జి టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం ఫిబ్రవరి 1 తెలంగాణ పత్రిక:నేడు సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయ సంఘం డైరీని రాష్ట్ర మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు చే మినిస్టర్ క్వార్టర్స్ లో ఆవిష్కరించడం జరిగింది. గౌరవ మంత్రివర్యులకు ఎస్జిటియు రాష్ట్ర శాఖ పక్షాన ప్రాథమిక ఉపాధ్యాయుల సమస్యలపై చర్చించడం జరిగింది. ఎస్జీటీ లకు టీచర్ %మీాజ% ఓటు హక్కు కొరకై అసెంబ్లీ లో తీర్మానం చేయాలని, ఇటీవల సంగారెడ్డి జిల్లాలో చిన్న చిన్న కారణాలతో ముగ్గురిని ఎస్జీటీ ఉపాధ్యాయులను సస్పెండ్ చేసిన విషయాన్ని విన్నవించగా మంత్రిగారు స్పందిస్తూ ఈ విషయంపై అధికారులతో మాట్లాడతా అని తెలపడం జరిగింది.మరో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌ని మరియు డైరెక్టరీ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ లో నరసింహారెడ్డి ని కలిసి డైరీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కరివేద మహిపాల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికెల వెంకటేశం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు



,ఎస్ జి టి యు గ్రాడ్యుయేట్ అభ్యర్థి సంకినేని మధుసూదన్ రావు మరియు రాష్ట్ర నాయకులు పద్మారెడ్డి వివిధ జిల్లాల అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఆకుల ప్రభాకర్, నిమ్మల కిష్టయ్య, జింక అశోక్ , గణేష్ , లాలయ్య, సంగారెడ్డి ,మెదక్ జిల్లా మహిళా అధ్యక్షులు అరికెల నళిని , స్వర్ణలత , మంజీర ,స్వర్ణ పాల్గొన్నారు

## తృటిలో తప్పిన పెను ప్రమాదం, నుజ్జు నుజ్జు అయిన ప్యాసింజర్ ఆటో..



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 1( తెలంగాణ పత్రిక)చుంచుపల్లి మండలం రుద్రంపూర్ లో అండర్ బ్రిడ్జీ వద్ద ఆటోని,ద్వి చక్ర వాహనాన్ని ఢీ కొట్టి బొగ్గు టిప్పర్ బోల్తా పడింది. రుద్రంపూర్ పార్క్ సత్తుపల్లి నుండి వస్తున్న బొగ్గులోడు టిప్పర్ 5 ఇంక్లైన్ ఏరియాకి చెందిన వ్యక్తి జఫ్ఫార్ ఆటో కి ఢీ కొట్టి,అదుపుతప్పి జాతీయ రహదారి పై బోల్తా పడింది. ప్యాసింజర్ ఆటో డ్రైవర్ జాఫర్‌కి స్వల్ప గాయాలతో తృటిలో ప్రమాదం నుండి తప్పించుకున్నాడు. టిప్పర్‌లోని బొగ్గు జాతీయరహదారి పై పడడంతో రాకపోకలకు అంతరాయం నిలిచింది.ఈ ఘటనలో ఆటోతో పాటు రోడ్డు పక్కన పార్క్ చేసిఉన్న ద్విచక్ర వాహనం నుజ్జునజ్జయింది. ఇదేప్రాంతంలో తరచుగా ఆక్సిడెంట్ లు జరుగుజరుగుతూ ఉండడంతో రుద్రంపూర్ ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.అధికారులు ఇప్పటికైనా రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలని వాహనదారులు తమ ఆవేదన పరిచారు.

## కాసాని స్ఫూర్తితో పేదల పక్షాన భవిష్యత్ పోరాటాలు

**సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం**

కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 1 ( తెలంగాణ పత్రిక):కాసాని ఐలయ్య స్ఫూర్తితో భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం పిలుపునిచ్చారు. స్థానిక మంచికంటి భవన్ లో కాసాని చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో కాసాని కీలక పాత్ర పోషించారని పార్టీని నిర్మించే క్రమంలో ఎన్నో ఆటంకాలు,శత్రువుల నుండి భౌతిక దాడులు సైతం ఎదుర్కొన్నాడని అన్నారు.తన యావత్ జీవితాన్ని పార్టీకి ప్రజలకి అంకితం చేసిన ధన్యజీవి కాసాని అని కొనియాడారు.ఇళ్ల స్థలాల పోరాట్లో జైలుకు వెళ్లి పేదలకు భూమి పంచేవరకు పట్టు వదలని విక్రమార్కుడిలా పోరాటాలు చేసి సాధించడాని అన్నారు.ప్రస్తుతం పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించే క్రమంలో కాసాని మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. పేదల పక్షాన పోరాటమే కాసానికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.గ్రామ గ్రామాన కాసాని సంతాప సభలుసిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు



అమరజీవి కామ్రేడ్ కాసాని సంతాప సభలు జిల్లాలో వారం రోజుల పాటు గ్రామ గ్రామాన నిర్వహించాలని పిలుపునిచ్చారు. జిల్లా ఏర్పడ్డాక మొదటి జిల్లా కార్యదర్శిగా జిల్లాలో పార్టీని నడిపించడంలో ప్రజా పోరాటాలు నిర్మించడంలో కాసాని తనదైన ముద్ర వేదారని కొనియాడారు. కాసానిని స్మరిస్తూ సంతాప సభలు నిర్వహిస్తామని తెలిపారు.సంతాప సభను ఏర్పాటు చేస్తున్నట్లు,అఖిల భారత నాయకత్వం హాజరు కానున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె బ్రహ్మాచారి లీక్కి బాలరాజు అన్నవరపు సత్యనారాయణ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నిమ్మల వెంకన్న నందిపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీనరసింహా స్వామి వారికి గరుడ సేవ



మఠంపల్లి, ఫిబ్రవరి 1(తెలంగాణ పత్రిక )సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు శనివారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం, గరుడ సేవ దేవాలయ అర్చకులు అద్దేపల్లి లక్ష్మణాచార్యులు, ఫణిభూషణ మంగాచార్యులు, పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కల్యాణంలో దంపతులు సంపత్ కుమార్ శాంతి వారలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావు, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## లక్ష డప్పుల వెయ్యి గొంతుకల వెల్లుగపల్లి గ్రామ కమిటీ ఎన్నిక

తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక :ఫిబ్రవరి 1.తుంగతుర్తి మండలంలోని వెలుగుపల్లి గ్రామంలో లక్ష డప్పుల వేయి గొంతుకల తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చిప్పలపల్లి మల్లేష్ ఆదేశానుసారం తుంగతుర్తి మండల అధ్యక్షుడు గుడిపాటి కోటేష్ ఆధ్వర్యంలో ఈరోజు తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామంలో గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా గడ్డం ఉమా శివ, ఉపాధ్యక్షుడు వెంపటి రమేష్, ప్రధాన కార్యదర్శి గుడిపాటి సైదులు, కోశాధికారి గడ్డం శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి మల్లెపాక యాదగిరి ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ గ్రామ కమిటీలో వెలుగుపల్లి మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, గ్రామ కమిటీ సభ్యులు ఎల్లయ్య, నరసయ్య,రమేష్ ,వెంకన్న,శ్రీరాములు, పరశురాములు, మధుసూదన్, ప్రసాద్, దానయ్య, సుమన్, వెంకన్న ,మధుకర్ ,అరవింద్, రమేష్, నితిన్, జలంధర్,రాంబాబు, ప్రవీణ్ , కిరణ్ పాల్గొన్నారు..



## ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుక....

పాలకుర్తి ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలోని పట్టణ పద్మశాలీ కమ్యూనిటీ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం విద్యార్థి విభాగ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేడారపు సుధాకర్ హాజరై మార్కండేయ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెనుగొండ రమేష్,పాలకుర్తి పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు చిలకమారి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి చిదురాల మార్కండేయ, పోపా జిల్లా కార్యదర్శి చిదురాల ఎల్లయ్య, పెనుగొండ వెంకటేశ్వర్లు, చిలకమారి సోమేశ్వర్, చిలకమారి శ్రీధర్, కామారపు సునీల్, శివ, చిలకమారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## పంటల మద్దతు ధరను,రైతుల

# వ్యవసాయాన్ని విస్మరించిన కేంద్ర బడ్జెట్

### - సామాన్యుడిపై బారాలు మోపడమే లక్ష్యంగా బడ్జెట్-తెలంగాణ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్లో మొండి చేయి- అంకెల గారడితో అభివృద్ధి అంటూ మభ్యపెడుతున్న మోడీ ప్రభుత్వం- ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):రైతులను దేశీయ వ్యవసాయాన్ని దివాలా తీయించి కార్పొరేట్ వ్యవసాయాన్ని ప్రోత్సహిం చేందుకు కుట్రలో భాగంగానే పంటల మద్దతు ధర చట్టం, ఉత్పత్తి ఖర్చుల తగ్గింపు ప్రస్తావన లేకుండానే కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టడం ఆందోళనకరమని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నామని గొప్పలు చెప్పుకొంటు ఆచరణలో చేతిలో బెల్లం పెట్టి మోచేతిని నాకమన్నట్లు దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించి దోచుకునే విధంగా బడ్జెట్ రూపకల్పన చేస్తున్నారని దేశానికి వెన్నుముక అయినా దేశీయ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించకుండా రైతులు పండించిన పంటలకు కనీసం మద్దతు ధర చట్టం ప్రకటించకుండా పంటల ఉత్పత్తి ఖర్చులను తగ్గించకుండా వ్యవసాయ పారిశ్రామిక అభివృద్ధిని చేపట్టకుండా దేశ అభివృద్ధి ఏ విధంగా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. 50.65 లక్షల కోట్ల రూపాయల అంచనా బడ్జెట్లో వ్యవసాయ రంగానికి కేటాయించింది నామ మాత్రమేనని, పేద మధ్యతరగతి ప్రజల కనీస నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించే విధంగా ధరల నియంత్రణ నిధి ఏ ర్పాటు చేయకపోవడం విడ్డూరమన్నా రు. యువతకు ఉపాధి కల్పనకు సరైన కార్యాచరణ ప్రకటించకుండా కేవలం చిన్న మధ్యతరగతి పరిశ్రమలకు ప్రోత్సాహకాలు మాత్రమే ప్రకటించారని. బీహార్ ఏపీ రాష్ట్రాలకు అధిక ప్రాధాన్యతను ఇచ్చి నిధులు కేటాయిం చిన కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి మాత్రం కనీస నిధులు కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా ప్రచార ఆర్భాటాలు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే పనులు మాని క్షేత్రస్థాయిలో రైతులకు కూలీలకు కార్మికులకు ఉపయోగపడే బడ్జెట్ గా రూపకల్పన చేసి ఆచరణలో వికసిత్ భారత్ గా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు.



## ఈ దేశం లో ఉన్న పేదవానికి నేను పేదవాని అని గుర్తు చేసేటువంటి బడ్జెట్ .

### తోట దేవి ప్రసన్న- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక ): దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్ అని మొదలుెట్టినటువంటి బడ్జెట్ ఈ దేశ ప్రజల నోళ్లలో మట్టి కొట్టిన బడ్జెట్. 12 లక్షల ఆదాయము ఉన్నవాళ్లకు పన్ను మినహాయింపు అన్న దాంట్లో కూడా కోరీలు పెట్టారు, ఈ దేశంలో రెండున్నర మూడు కోట్ల జనాభా పన్ను కట్టే వారి వాడికి తప్ప బీదవానికి ఈ బడ్జెట్ వల్ల ఉపయోగం ఏమీ లేదు, ఈ దేశంలో 100 రూపాయల నుంచి 150 ఆదాయం సంపాదించుకొని దాంట్లోనే జీవనం గడిపేటువంటి పేదవానికి ఒరిగిందేంటి బడ్జెట్ వలన ఆ పేద వాడి గురించి ఆలోచించని బడ్జెట్ అవసరమా ఈ దేశానికి, మంచినీళ్ల లాగా రోజు ఖర్చు చేసే డీజిల్ పెట్రోల్ మీద ధర తగ్గించడం అటువంటి బడ్జెట్ దాని గురించి చర్చ లేదు తెలంగాణ రాష్ట్రానికి ఒట్టి చేతులు చూపించినటువంటి పరిస్థితి తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ ఎంపీలు మంత్రులు ఉన్నప్పటికీ కూడా తెలంగాణ రాష్ట్ర రీత్యా బడ్జెట్ ప్రవేశపెట్టమని అడిగేటువంటి ధైర్యం లేనటువంటి ప్రజాప్రతినిధులు వీరి వల్ల ఎవరికి ఉపయోగం, పైనుంచి విద్యుత్ సంస్కరణల పేరుతోని ప్రైవేటీకరణకు మార్గాలు వెతుకుతున్నటువంటి బడ్జెట్ ఎల్ఐసి ని ప్రైవేటీకరణ చేయడానికి పూర్తిగా సంసిద్ధమైనటువంటి పరిస్థితి వ్యవసాయ రంగానికి పెద్దపీట వేస్తూనే అమలు కాని మూడు చట్టాలకు దారులు వెతుకుతున్నట్టు అనిపిస్తా ఉన్నది



## సోమప్ప దేవాలయానికి

# నిధులు మంజూరు చేయాలి



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి :-ఫిబ్రవరి 1:500 సంవత్సరాల చరిత్ర ఉండి , మండలంలోని బూరుగుల తండాలో మూసీ నది తీరాన కాకతీయుల కాలం లో భృగు మహర్షి చే నిర్మితమైన భృగు మాలిక సోమేశ్వర (సోమప్ప) ఆలయానికి నిధులు మంజూరు చేయాలని సామాజిక కార్యకర్త మాజీ సర్పంచ్ సుంకర క్రాంతి కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సోమప్ప దేవాలయం లో పూజలు నిర్వహించిన అనంతరం మాట్లాడుతూ చరిత్ర కలిగిన ఈ దేవాలయానికి ఎన్నో సంవత్సరాలుగా వివక్షకు గురవుతోందని , ఒకప్పుడు శివరాత్రి సందర్భంగా నెలల తరబడి జాతర జరిగి లక్షలాది భక్తులతో వెలసిల్లిన ఈ దేవాలయం నేడు దేవదాయశాఖ, ప్రభుత్వ నిర్లక్ష్యంతో కనీసం సరైన రోడ్డు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్న ఎవరు పట్టించుకోవడంలేదని విమర్శించారు. నియోజకవర్గంలోని మేళ్లచెరువు శివాలయానికి ప్రతిఏటా కోట్ల రూపాయలు అభివృద్ధి నిధులు మంజూరు చేస్తూ అంతే పురాతనమైన ఈ దేవాలయానికి ఎలాంటి అభివృద్ధి నిధులు మంజూరుకు నోచుకో పోవడం బాధిస్తుందన్నారు. గతంలో రోడ్డు నిర్మాణం కోసం నిధులు కేటాయించినప్పటికీ పనులు జరగక ఆగిపోయిందని, ఫిబ్రవరి 26న జరిగే మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి గారు నిధులు మంజూరు చేసి రోడ్ల నిర్మాణంతోపాటు, గుడి అభివృద్ధి నిధులు మంజూరు చేసి సోమప్ప దేవాలయ విశిష్టతను కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తలు జింకల భాస్కర్, కాసాని నాగరాజు, పాల్వాయి గోపాలకృష్ణ, కోడి వెంకటేశ్వర్లు, నేరెళ్ల చంద్రయ్య, సీత్యా, తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు కోట్లాది ప్రజలకు

# పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు

### -అధ్యక్షులు గోరింకల నరసింహ

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 01, తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండలం నర్కుడ గ్రామంలో మత్స్య మహిళ సొసైటీ ఆధ్వర్యంలో మత్స్య మహిళా జాతీయ సదస్సు కరపత్రం విడుదల చేశారు. ఫిబ్రవరి 8న జరిగే మత్స్య మహిళా జాతీయ సదస్సు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మత్స్య కార్మిక సంఘం జాతీయ నాయకుడు లెల్లెల బాలకృష్ణ రాష్ట్ర అధ్యక్షులు గోరింకల నరసింహ ఈ కార్యక్రమంలో పాల్గొని సందర్భంగా మాట్లాడుతూ మత్స్య సంపద దేశానికి కోట్లాది రూపాయల విదేశీ మారకద్రవ్యం అందిస్తున్నది మత్స్యకారులు కోట్లాది ప్రజలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారన్నారు. పురుషులతో సమానంగా మహిళలు పనిచేస్తున్నారని తెలిపారు. చేపల ప్రాసెసింగ్ అందిస్తున్నారు కటింగ్ శుభ్రం చేయటం కొయ్య తలలు తొలచడం హొల్సేల్ రిటైల్ చేపల వ్యాపారం ప్రధానంగా చేపలు గంపల్లో నెత్తిన మోస్తూ వీధి వీధి తిరుగుతూ, ఫుట్పాతులపై అమ్ముతూ అనేక వేధింపులకు గురవుతూ జీవిస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా మత్స్య మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు ప్రణాళిక రూపొందించడానికి తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ నగరంలో ఫిబ్రవరి 8న మత్స్య మహిళల జాతీయ సదస్సు ఫిబ్రవరి 9న మత్స్యకారుల జాతీయస్థాయి సమావేశం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా రెండు రోజులపాటు 300 మంది మత్స్యకారుల మహిళలతో జరగబోతున్న ఈ సదస్సును విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్కుడ గ్రామ మధ్య సొసైటీ కార్యదర్శి నీరటి మల్లేష్, మత్స్య మహిళా సొసైటీ రాష్ట్ర నాయకురాలు నీరటి అనురాధ, మత్స్య మహిళ సొసైటీ లా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర బడ్జెట్ పూర్తిగా ఉత్తరాది బడ్జెట్ ల ఉంది

### జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01నిర్మల సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పూర్తిగా ఉత్తరాది బడ్జెట్ లాగా ఉంది. బీహార్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాలకు భారీ కేటాయింపులు చేసి ఆదాయం ఇచ్చే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసారు. నిజామాబాద్ జిల్లా లోని ఆర్మూర్ నుంచి నిర్మల్ మీదుగా ఆదిలాబాద్ వరకు రైల్వే లైన్ కు పైసా ఇవ్వలేదు. గల్ఫ్ కార్మికుల కోసం పాలసీ ఏర్పాటు చేయలేదు. ఇక ఆర్భాటం చేసిన పసుపు బోర్డుకు నిధులు ఇవ్వలేదు. ఇది పూర్తిగా కార్పొరేట్ శక్తులకు మేలు చేసే బడ్జెట్.



# ఆపరేషన్ స్మైల్..99 మంది బాలకార్మికులకు విముక్తి

### - జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్
### - బాల కార్మికుల వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్క సహకరించాలి
### -చిన్నపిల్లల తో పనులు చేస్తున్న 61 మంది యాజమాన్యం పై కేసులు నమోదు

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 01:బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్-11 విడతలో జిల్లా వ్యాప్తంగా 99 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపిఎస్ తెలిపారు. ఈ ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 03 సబ్ డివిజన్ లలో మూడు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్- 11కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా జరిగింది. అన్ని శాఖల సమన్వయంతో 99 మంది బాలకార్మికులను గుర్తించి కాపాడడం జరిగిందని తెలిపారు. ఇందులో 88 మంది మగ పిల్లలు 11 మంది బాలికలు ఉన్నారని తెలిపారు. మీరందరినీ వారి కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 61 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగింది. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నదని, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని కోరారు. అలాగే ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని తెలిపారు. ఆపరేషన్ స్మైల్ -11 లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.



## తెలంగాణ రాష్ట్ర బీసీ ఆర్గనైజింగ్

# రాష్ట్ర సెక్రటరీగా గోడిశాల రామనాథం



పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, పిబ్రవరి 01,,తెలంగాణ పత్రిక : పినపాక కాంగ్రెస్ మండల అధ్యక్షుడుకి మరో అరుదైన గౌరవం దక్కింది. సీనియర్ కాంగ్రెస్ నాయకులుగా ఉన్న ఆయనకు కాంగ్రెస్ పార్టీ సముచిత స్థానం కల్పించి గౌరవం ఇచింది. పార్టీ కోసం, బీసీ సంక్షేమము కోసం నిరంతరం పనిచేస్తున్న గొడిశాలను తెలంగాణ రాష్ట్ర బిసి ఆర్గనైజింగ్ రాష్ట్ర సెక్రటరీగా నియమించినది. ఈ మేరకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ప్రకటన విడుదల చేసారు. బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి జిల్లా ఇంచార్జి బుర్ర సోమేశం గౌడ్ చేతులమీదుగా శనివారం రామనాదం నియామక పత్రం అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం లో ఎమ్మెల్యే పాయం హయాంలో బీసీలకు అధిక ప్రాధాన్యత దక్కుతుందని, అందుకు తనకు లభించిన పదవే ఉదాహరణ అని రామానాదం పేర్కొన్నారు. జిల్లాలో బీసీ సంక్షేమము కోసం నిత్యం పోరాటం చేస్తానని, తనకు పదవి ఇచ్చినందుకు నాయకులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు

# కార్మిక భవన్ ముట్టడి విజయవంతం

ధర్మసాగర్ ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక):జనవరి 31 వ తారీఖున హైదరాబాద్ కార్మిక భవన్ లో చెలీల రాములు ఆధ్వర్యంలో కార్మిక భవన్ ముట్టడి చేయడం జరిగింది ఈ సభకు ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు ధరిపెల్లి చంద్రం గిన్నారపు మహేందర్ విచ్చేసి మాట్లాడుతూ కార్మిక శాఖ నుండి కార్మికులకు రావాల్సిన సంక్షేమ పథకాలకు చెందిన లబ్ధి నేరుగా లబ్ధిదారుల ఖాతాకి బదిలీ చేయలని ఈ ఎస్ ఐ హాస్పటల్ సౌకర్యం కల్గించాలని బోగస్ కార్డులను తొలగించాలనీ కార్మికుని కార్డును జీవితకాలం కొనసాగించాలనీ కార్మికుడికి 55సం పెన్షన్ సౌకర్యం కలిగించాలనీ కార్మిక వెల్ఫేర్ బోర్డుకి మా కార్మికుడి చైర్మన్ నీ చేయాలని కార్మిక శాఖకు మంత్రి నీ నియమించాలిలని ఈ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం కోసం ఎంతటి పొరటానికైన సిద్ధం అన్నారు. కార్మిక శాక డిప్యూటీ కమీషనర్ ఈ గంగాధరం హైదారాబాద్ కు కార్మిక సమస్యల మీదవినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై కమీషనర్ స్పందించి సమస్యల పరిష్కార దిశగా మేము పని చేస్తామని చెప్పారు. ఈ కార్యక్ర ంలో రాష్ట్ర నాయకులు నల్లస్వామి తొట్ల పరిష రాములు కల్లెడ గంగాధర్ బస్కే దశరథం రాసమల్ల కొమురయ్య భూమా రమేష్ బైరపాక సుధాకర్ నాయిని రామస్వామి తదితదితరులు పాల్గొన్నారు.



## లయన్ కోనేరు పూర్ణచందర్రావు గారికి ఘనంగా సన్మానించిన ఎస్.కె నగర్,విద్యానగర్ కాలనీ ప్రముఖులు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఫిబ్రవర1 చుంచుపల్లి మండలం ( తెలంగాణ పత్రిక)ఇటీవల జరిగిన కొత్త క్లబ్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా క్లబ్ సెక్రెటరీ ఎన్నికైన మాజీ మంత్రి కోనేరు నాగేశ్వరరావు తనయుడు లయన్ కోనేరు పూర్ణచంద్రావు ఎస్ కె నగర్,విద్యానగర్ కాలనీ ప్రముఖుల సమక్షంలో కందిమల్ల ప్రసాద్ ఇంటి వద్ద ఘనంగా సన్మానించడం జరిగింది లిఈ కార్యక్రమంలో కందిమల్ల తిరుపతిరావు గారు,విద్యానగర్ కాలనీ సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ కొల్లి నాగేశ్వరరావు గారు,ఎన్.కె నగర్ సీనియర్ సిటిజన్ ప్రెసిడెంట్ సిహెచ్ కృష్ణయ్య వాసి రెడ్డి శేషగిరిరావు ,దస్తగిరి కోనేరు నాగేశ్వరరావు ,బొంతు కృష్ణమూర్తి ,బాల ప్రసాద్ గారు,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రవి రాంబాబు,22వ వార్డ్ కౌన్సిలర్ ఎస్కే మసూద్,సైమన్,అన్వర్,శకరు,కాలనీ ప్రజలు,కోనేరు అభిమానులు పాల్గొన్నారు

## మా పోడు భూములు మాకు ఇవ్వాల్సిందే

# లేదంటే పోరాటానికి సిద్ధమే

### - ప్రభుత్వం ఇప్పటికి అయినా న్యాయం చెయ్యాలి-- పినపాక ఆదివాసీ ప్రజలు



పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, పిబ్రవరి 01,,తెలంగాణ పత్రిక :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం మారేడుగూడెం గ్రామస్తులు 2006 సవంత్సరం కన్న ముందు నుంచే పొడు భూమి కొట్టుకొని సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నపుడు. 2006 ఆటవి హక్కుల చట్టం ప్రకారం 2008 సం//లో సర్వే చేసి 2009 సం//లో పొడు పట్టాలు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇచ్చారు. ప్రభుత్వం పొడుపట్టలు ఇచ్చిన గానీ ఫారెస్ట్ ఆధికారుల అరాచకం ఆగ లేదు. పొడుపట్టలు ఉన్నటువంటి గిరిజనుల భూములను బలవంతంగా లాగేసుకొని పట్టాలు ఉన్నాయ్ అనిచెప్పినా విన్నకుండా మా భూములు మాకు ఇవ్వాలని అడిగితె వారిపై కేసులు పెట్టటం మళ్ళీ అడిగితే అడిగే వారి పిల్లలపై క్రిమినల్ కేసులు పెడతాం అని బెదిరిస్తున్నారు. ఇదే తరుణం లో 30/1/2025 కూడా మళ్ళీ కేసు పెట్టారు. గిరిజనులపై ఫారెస్ట్ ఆధికారుల అరాచకాలు, అధికార జులుం ఎప్పటికి అప్పుడు చూపిస్తూనే ఉన్నారు. అధికారం ఉంటే ఏదైనా చేయొచ్చా.? ఎలా అయినా ప్రవర్తించవచ్చా..?? ప్రభుత్వం ఉద్యోగులు అంటే అంత ప్రత్యేకమా..?? ఆదివాసి బిడ్డల హక్కులను అడిగినా మాకు న్యాయం చెయ్యాలని విన్నమించిన అన్యాయం గా వారిపై ఫారస్ట్ అధికారులు కేసులు పెడుతారా..?? ఇదెక్కడి న్యాయం అని మాకు తగు న్యాయం చెయ్యాలని మా బిడ్డల బతుకుకు ఒక మార్గం చూపించాలని మారేడుగూడెం ఆదివాసులు వారి గోడును విన్నమించుకుంటున్నారు. ఈ కార్యక్రమం లో సోంబోయిన కృష్ణ, మాడే పొట్టయ్యా, అరేం పగిడయ్య, మాడే చిన్న సోమయ్య, కోరం జయంతి, కోరం మల్లమ్మ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు...

## హిందూ జాగృతం ఆధ్వర్యంలో కుంభమేళా యాత్రకు పయనం



పెబ్బేరు వనపర్తి జిల్లా, ఫిబ్రవరి 01( తెలంగాణ పత్రిక)పెబ్బేరు హిందూ జాగృతం ఆధ్వర్యంలోశనివారం రోజు, కుంభమేళ కు 144 సంవత్సరాలకు ఒకసారి వచ్చే కుంభమేళా యాత్రకు పెబ్బేరు హిందూ జాగృతం సభ్యులు యాత్రకు వెళ్ళడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక): నల్లబెల్లి మండలం రేలకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు వాంకుడోత్ సరిత– రవి పుత్రిక బిందు కిషోర్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమంలో. మండల పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయ యుద్ధభేరిని విజయవంతం చేయాలి

### జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పానుగోటి రంగా



మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి 1, (తెలంగాణ పత్రిక)బీసీ రాజ్యాధికారం కోసం పార్టీలకు అతీతంగా కుటుంబ సమేతంగా ప్రతి గడపగడప కదలి రావాలని సూర్యాపేట జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పానుగోటి రంగా అన్నారు. మునగాల మండల కేంద్రంలో శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ అగ్రవర్ణాల వెన్నులో వణుకు పుట్టేలా బీసీ కుటుంబాల మహా సమ్మేళనం ఉంటుందని అన్నారు. బీసీల రాజ్యాధికారం సాధించేందుకు, బహుజనులే రాజ్యం ఏలేందుకు రాజకీయ యుద్ధభేరికి బీసీలు కదలి రావాలని పిలుపునివ్వడం జరిగింది. ఆదివారం వరంగల్‌లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో నిర్వహించే బిసి రాజకీయ యుద్ధభేరి విజయవంతంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## నిఖార్సైన వార్తలతో ప్రజల గుండెల్లో నిలిచిన పత్రిక తెలంగాణ పత్రిక

### డిఎస్పి కే.రాజశేఖర్ రాజు



తెలంగాణ పత్రిక మిర్యాలగూడ ఫిబ్రవరి 1:పత్రికా రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ సమాజానికి ఉపయోగకరమైన సమాచారాన్ని అందిస్తూ వార్త సేకరణలో తెలంగాణ పత్రికకు ఓ ప్రత్యేక బ్రాండ్ ఉందని డిఎస్పీ కే.రాజశేఖర్ రాజు అన్నారు. శనివారం మిర్యాలగూడ డిఎస్పీ కార్యాలయంలో తెలంగాణ పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను డీఎస్పీ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న తెలంగాణ పత్రికను అభినందించారు. ఈ ఆవిష్కరణలో టూటౌన్ సీఐ పి. నాగార్జున,హుజూర్నగర్ సిఐ, మిర్యాలగూడ రూరల్ ఎస్సై లోకేష్,పత్రికా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీలలో మత్స్య కళాశాల విద్యార్థుల ప్రతిభ

పెబ్బేరు వనపర్తి జిల్లా, ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక )పెబ్బేరు పట్టణంలో శ్రీ శ్రీ శ్రీ చౌడేశ్వరి జాతర సందర్భంగా నిర్వహించినటువంటి ఉమ్మడి పెబ్బేరు మండల స్థాయి వాలీబాల్ పోటీలలో మత్స్య కళాశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి తృతీయ బహుమతిని కైవాసం చేసుకున్నారు ప్రతిభ కనబరిచినటువంటి విద్యార్థులను కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ నాగలక్ష్మి,ఓఎస్ఏ డాక్టర్ భాను ప్రకాష్‌లు అభినందించారు. వీరు మాట్లాడుతూ క్రీడలలో రాణించినవారు అన్ని రంగాలలో ముందు ఉంటారని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకుంటారని వారు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ఫిజికల్ డైరెక్టర్ దామోదర్ పాల్గొన్నారు.



# ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు గా పోల విఠల్ రావు గుప్తా.ప్రమాణ స్వీకారం...





కోటగిరి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 1. కోటగిరి మండల కేంద్రంలోని శ్రీసాయి అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో ఆర్యవైశ్య జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాన్సువాడ ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్త హాజరై ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జిల్లా నూతన కార్యవర్గానికి ప్రమాణ స్వీకారం చేయించడం జరిగింది. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... బాన్సువాడ నియోజకవర్గం నుండి ఆర్య వైశ్య నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా ఏకీగ్రీవంగా ఎన్నుకున్నందుకు జిల్లా కార్యవర్గానికి హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వ్యక్తిత్వాన్ని గుర్తించి ఎన్నుకోవడం అభినందనీయమని కొనియాడారు. శ్రీసాయి అయ్యప్ప ఆలయ నిర్మించిన మహా గొప్ప వ్యక్తి అని పేర్కొన్నారు. ఆర్యవైశ్య సంఘంలో పుట్టిన వారందరూ హృదయ స్వభావం కలిగిన వారిని పేర్కొన్నారు. విట్టల్ రావు గుప్త ఎవరికి అన్యాయం చెయ్యని వ్యక్తి అని అన్నారు. అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్తా మాట్లాడుతూ... ఉత్తర ప్రదేశ్ నిర్వహిస్తున్న కుంభమేళా కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతున్న సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా విఠల్రావు ప్రమాణ స్వీకారం చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. గౌరవాధ్యక్షులు అంజయ్య గుప్తా ప్రధాన కార్యదర్శి ప్రదీప్ గుప్తా కోశాధికారి భాస్కర్ గుప్త మహిళా విభాగం జిల్లా అధ్యక్షులు బేజుగాం చైతన్య ప్రధాన కార్యదర్శి పోల దివ్య కోశాధికారి గోరంటి వసుధ రాష్ట్ర జిల్లాల మండల ఆర్యవైశ్య సంఘ నాయకులు మండల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో ఎమ్మెల్సీ ఎన్నికల నియమావళిని పటిష్టంగా అమలు చేయాలి


### సబ్ కలెక్టర్ నారాయణ అమిత్

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 1:ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ వారి కార్యాలయం నందు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ టీమ్,ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్, స్పెషల్ వీడియో టీమ్ అన్ని టీమ్స్ వారందరితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవరంగల్–ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయులకు తెలంగాణ రాష్ట్ర శాసనమండలికి ద్వైవార్షిక ఎన్నికలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వస్తోందని, ఎంసీసీని పటిష్టంగా అమలు చేసేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృం దాలు, ప్రత్యేక వీడియో టీమ్‌లను ఏర్పాటు చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. పైన పేర్కొన్న వాటిని దృష్టిలో ఉంచుకుని టీమ్స్ లను ఏర్పాటు చేయడం జరిగింది. నియోజకవర్గంలో



ఎన్నికలకు సంబంధించి ప్రవర్తనా నియమావళిని ను పటిష్టంగా అమలు చేయాలని, ఎన్నికల విధుల పట్ల అలసత్వంగా అజాగ్రత్తగా ఉండకూడదని తగిన సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యూసఫ్, డివిజన్ అధికారులు పాల్గొన్నారు.

# వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నాం : - ఎంపీఓ వెంకటేశ్వరరావు



పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, పిబ్రవరి 01,,తెలంగాణ పత్రిక : వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలేత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నామని ఎంపీ ఓ వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం ఆయన పిరపాక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ సెక్రటరీలు తమ తమ పరిధిలో నీటి ఎద్దడి ఉన్న గ్రామాలను గుర్తించాలని ఆదేశించారు. అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజలకు త్రాగునీరు (మిషన్ భగీరథ) ద్వారా అందించడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడైనా నీటి కొరత తలెత్తితే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం తాగునీటిని సరఫరా చేస్తామన్నారు. తాగునీటి సరఫరాను గ్రామాలలో నిరంతరం అందేలా చూస్తామని, త్రాగునీరుకు ఇబ్బంది లేకుండా బోరుబావులు, చేతిపంపుల ముందస్తు మరమ్మత్తులు చేపట్టి పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా సిద్ధం చేస్తామన్నారు. పైప్ లైన్లు మోటార్లను కూడా సరిచూసుకోవాలని సెక్రటరీలకు సూచించారు. ఇట్టి పనులలో నిర్లక్ష్యం తగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# గాయత్రి స్కూల్లో విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 1.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని గాయత్రి హైస్కూల్లో. విద్యార్థులు ఒకరోజు టీచర్లు అయిన వేల స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా. విద్యార్థిని విద్యార్థులు, కొందరు సీఎం రేవంత్ రెడ్డి వేషధారణ పాత్రలో, రాష్ట్ర మంత్రివర్యుల వేషధారణలో, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాత్రలో మరియు డీఈవో, ఎంఈఓ,హెడ్మాస్టర్, ప్రిన్సిపల్,వివిధ అధికారుల హోదాలలో వేషధారణ పాత్రలో విద్యార్థులు నిమగ్నమై ప్రభుత్వ అధికారులుగా నాయకులుగా ప్రజాప్రతినిధులుగా చక్కగా వారి పాత్ర నిర్వహించినారు. వేషధారణ పాత్రలో చూసేవారికి కనువింపుగా సంతోషంగా ఒక వేడుకలుగా కనిపించిందని .గాయత్రి యజమాన్యం మీడియా ద్వారా మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



జరుపుకుంటామని,ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అనురాధ మురలీధర్ రెడ్డి కొంత్తం బిక్షపతి పాలాకుర్లావెంకటేశం, భీమిడి కవిత నవీన్ రెడ్డి దయాకర్ మల్లికార్జున్ సాయి విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అకస్మిక తనిఖీ చేపట్టిన మిషన్ భగీరథ ఉన్నతాధికారులు

### - తాగునీటి సరఫరాకు అధిక ప్రాధాన్యత
### - పాంపాడ్ మిషన్ భగీరథ తాగునీటి వనరులపై పరిశీలన

రాయికోడ్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 01 రాయికోడ్ మండల కేంద్ర పరిదిలో ఉన్న పాంపాడ్ మిషన్ భగీరథ ప్రాజెక్టు ను అకస్మిక తనిఖీలు చేపట్టిన 5 జిల్లాలకు అధికారిగా ఉన్న సిఈ వెంకటేష్ అనంతరం తాగునీటి సమస్యపై ఆరాతీశారు నీటి పరిశుద్ధతను పరిశీలించారు అంతే కాకుండా భగీరథ నీరు ఎన్ని మండలాలకు సరఫరా అవుతున్నాయనే విషయంపై ఆరాతీశారు ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీటిని అందించాలని ఆదేశించారు భాగీరథకు సంబంధిత మొటొర్ పరికరాలను పరిశీలించారు తాగునీటి సరఫరా కీలకమైనదిగా పేర్కొన్నారు దీనిని దృష్టిలో పెట్టుకొని అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కార్మికులకు సూచించారు తాగునీటి సరఫరాలో సమస్యను అడిగి తెలుసుకున్నారు. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని తెలిపారు నదిలో నిల్వాగా ఉన్న నీటిని పంపింగ్ చేసి ప్రజలు త్రాగే విధంగా అవసరాలకోసం వినియోగించుకోవాలని అన్నారు మిషన్ భగీరథ కార్మికులు సమన్వయంతో పని చేసి తాగు నీటి సరఫరాకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆకాంక్షించారు తదనంతరం ఫిల్టర్ హౌస్లో నీటిని శుద్ధి చేసే బేడ్లను పంపింగ్ మోటార్లను తనిఖీలు చేసి పరిశీలించారు. గ్రామాల్లోకి సరఫరాను సక్రమంగా చేయాలని ఆదేశించారు ఆయన



వెంట జిల్లా మిషన్ భగీరథ అధికారులు ఎస్సి రఘువీరా ఈ ఈ విజయలక్ష్మి డీ ఈ నాగేంద్రబాబు ఏఈ అనిల్ కుమార్ భగీరథ ల్యాబ్ టెక్నీషియన్ రమేష్ సూపర్వైజర్ సిద్దు విద్యుత్ ఆపరేటర్ లింగయ్య ఇంటెక్ వెల్ ఆపరేటర్ శిద్దారెడ్డి మల్లేష్, ఉన్నారు

## డాక్టరేట్ పొందిన వేదునూరి శేఖర్



ధర్మసాగర్ ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక): వేదునూరి శేఖర్ (తండ్రి వేదునూరి రాజయ్య) డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విశ్వవిద్యాలయం ఇండోర్ మధ్యప్రదేశ్ నుండి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ సబ్జెక్టులో ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఫ్యాకల్టీ విభాగంలో డాక్టరేట్ పొందారు. పరిశోధన అంశం మాసివ్ మిమో సిస్టం డిజైన్ ఆఫ్ ఎనర్జీ ఎఫిషియన్ట్ డైవర్సిటీ కంబైనింగ్ టెక్నిక్స్ .శేఖర్ డాక్టరేట్ పొందడం పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్థులు బంధు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

## ఇసుక రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు.. తహసిల్దార్ రాజు



(తెలంగాణ పత్రిక)నెల్లికుదురు ఫిబ్రవరి 1: మండలంలోని మునిగలవీడు, బ్రాహ్మణ కొత్తపల్లి అక్రమ ఇసుక దారులలో తహసిల్దార్ కోనిచింతల రాజు ఆదేశాల మేరకు శనివారం జెసిబి యంత్రంతో కందకాలు తవ్వించారు. మునిగలవీడు లో స్వయంగా తహసిల్దార్ పాల్గొని ట్రెంచ్ కొట్టించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ.. ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొన్నిచోట్ల కందకాలు పూడుచుతున్నారని అవి పునరావృతమైతే వదిలిపెట్టేది లేదన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ అబ్దుల్ రెహమాన్ పాల్గొన్నారు.

## నేరెళ్ల సాంబ శివ ఆలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కుంకుమ పూజలు





ధర్మపురి : ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలో మార్కండేయ జయంతి సందర్భంగా నేరెళ్ల మల్లన్న వాడ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సాంబ శివ ఆలయంలో శనివారం రోజున మహిళచే సామూహిక కుంకుమ అర్చన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా నేరెళ్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసారపు బాల గౌడ్ పాలుగోన్నారు వీరి వెంట మాజీ సర్పంచ్ పలిగిరి సత్యం డీలర్ పోశమల్లు మడిశెట్టి లక్ష్మణ్ పద్మశాలి సంఘం అధ్యక్షులు జంజూరు నర్సయ్య సంఘం నాయకులు చౌటుపెల్లి గంగన్న గాండ్ల ఇందయ్య మరియు కులస్తులు పాలుగోన్నారు

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బిల్డింగ్ పెయింటింగ్ యూనియన్ కమిటీ ఎన్నిక

నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:–ఫిబ్రవరి 1: 01 02 2025 శనివారం రోజున నేరేడుచర్ల వికాస్ జూనియర్ కళాశాల ఆవరణలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది పెయింటింగ్ యూనియన్ అధ్యక్షుడిగా వరాల సైదులు గౌరవ అధ్యక్షులు పంగ వెంకన్న ఉపాధ్యక్షులుగా మిరియాల మాల్సూర్ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి గోపి కోశాధికారి కుందేటి రాజశేఖర్ గౌరవ సలహాదారులు షేక్ రఫీ నన్నే పంగ మధు కార్యవర్గ సభ్యులు ఉపేంద్ర చారి పరంగి మైసయ్య పప్పుల నాగరాజు నల్ల గోపి నందిపాటి శివ కళ్యాణ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమం రద్దు జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 01:వరంగల్,ఖమ్మం,నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఈ నెల 3వ తేదీన నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని,ఫిర్యాదులు ఇచ్చేందుకు రావద్దని తెలిపారు.

## ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీ





సారంగాపూర్ మండలం (తెలంగాణ దినపత్రిక) ఫిబ్రవరి 1:ఈ రోజు జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలంలోని వివిధ ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీ నిర్వహించడం జరిగింది..ఇందులో భాగంగా యూరియా స్టాక్ వివరాలు మరియు గొడౌన్స్ ని తనిఖీ చేయడం జరిగింది.. ఎరువుల డీలర్లు ఎం ఆర్ పి ధరలకే ఎరువులను అమ్మలని మ రియు స్టాక్ వివరాలు తెలిసేలా షాప్ లో బోర్డు ఏర్పాటు చేయాలని, రైతులకు తప్పకుండా రశీదు ఇవ్వాలని అదే విధంగా స్టాక్ రిజిస్టర్స్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించడం జరిగింది..ఎవరైనా డీలర్లు ఎం ఆర్ పి కంటే ఎక్కువ ధరలకు ఎరువుల విక్రయించినట్టు తెలిస్తే లైసెన్సు రద్దు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది.

## ఎర్రవెల్లి ఫామ్ హౌస్ లో కెసిఆర్ తో కుసునూర్ గ్రామ ప్రెసిడెంట్ బస్వరాజు పాటిల్



రాయికోడ్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి01 బీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు వ్యక్తిగత ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ సమావేశంలో మండలంలోని కుస్నూర్ గ్రామ ప్రెసిడెంట్ బసవరాజ్ పాటిల్ యువ నాయకుడు అశోక్ పాటిల్ గారు నేరుగా కలిశారు ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ పార్టీ జహీరాబాద్ ఎమ్మెల్యే కే మాణిక్ రావు డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ ల ఆధ్వర్యంలో పార్టీ అధినేతను కలిసి ఆశీర్వచనాలు పొందారు అంతేకాకుండా సంగమేశ్వర బసవేశ్వర్ ప్రజేస్ట్ను కాంగ్రెస్ ప్రభుత్వం ఆపేసింది దీనికోసం పోరాటానికి అందోల్ జహీరాబాద్ నారాయణఖేడ్ నియోజక ప్రజలంతా సిద్ధంగా వున్నాం అని బస్వరాజు పాటిల్ యువ నాయకులు అశోక్ చెప్పడం జరిగింది

## మండల కేంద్రంలో ఉచిత కంటి వైద్య శిబిరంపర్పాటు

తెలంగాణపత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 1.వలిగొండ మండలం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రేఖల ప్రభాకర్ మీడియాతో మాట్లాడుతూ.వలిగొండ పట్టణ కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల ఆవరణలో కుంభం పౌండేషన్ ఆధ్వర్యంలో, కుంభం కీర్తి రెడ్డి సహకారంతో మండల వ్యాప్తంగా ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆది వారం నిర్వహిస్తున్నారు. గ్రామంలోని ప్రజలు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని ఉచిత వైద్య సేవలు అందుకోవాలని కోరినారు.

## పంట పొలాల్లోకి దూసుకెళ్లిన టాటా ఏసీ

తెలంగాణ పత్రిక ఖమ్మం : వైరా (ఫిబ్రవరి 1)వైరా మండలం పరిధిలోని స్టేజీ పినపాక బ్రిడ్జి వద్ద కూలీలతో వెళ్తున్న టాటా ఏసీ ఆటో ప్రమాదవశాత్తు టైర్ పంచర్ కావటంతో అదుపుతప్పి రోడ్డు పక్కన పంట పొలాల్లోకి దూసుకుని వెళ్లి పల్టీ కొట్టింది.ట్రాలీ ముందు టైరు పేలిపోవడంతో వాహనాన్ని డ్రైవర్ కంట్రోల్ చేయలేక పోవడంతో రోడ్డు పక్కన ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లి పల్టీ కొట్టింది ట్రాలీ ఆటోలో ప్రయాణిస్తున్న11మంది కొనిజర్ల మండలం పొద్దుటూరు తూటికుంట్ల గ్రామానికి చెందిన, వారు గుర్తించారు ఈ కూలీల్లో ముగ్గురికి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి వైరా సబ్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ భాగ్యరాజు, చేరుకొని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. పెద్ద మొత్తంలో ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు



# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి
- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన :రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 01: శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ..ఉమ్మడి కరీంనగర్,నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు,టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి,ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని,24 గంటలు,48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడరాతలు, జెండాలు,ప్రకటనలు తొలగించాలని,ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని ,ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ,ఫిబ్రవరి 11న స్క్రూట్ ని,ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు.ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని,పెండింగ్ లో ఉన్న టీచర్స్,పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు.ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా,సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని,ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు.ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు.బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు.ప్రతి




పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు.శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు.ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు,ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్,వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు,ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు.ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని,ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో,ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు మాట్లాడుతూ..యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు.ఉపాధ్యాయులకు జిల్లాలో మొత్తం 17 మండలాలకు 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఎలక్షన్స్ సెల్ సూపరెంటెంట్ శ్రీనివాసరెడ్డి,జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# నరేందర్ రెడ్డికి ఎమ్మెల్సీ టికెట్...

## - ఎన్ఎస్ యూఐ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి సంబరాలు..

హుజురాబాద్ ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):ఆల్ఫోర్స్ చైర్మన్ డాక్టర్. నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చినందుకు జమ్మికుంట లో మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్నారు.అనంతరం కరీంనగర్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్,మాట్లాడుతూ.నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయులుగా ఉండి నిరంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, విద్యను అందిస్తూ ,ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ లక్షాధి నిరుద్యోగ యువత ఉద్యోగాల్లో తన పాత్ర క్రియాశీలకమయినది..తను ఉపాద్యాయులుగా ఉంటూ అంచెలంచెలుగా ఎదుగుతూ ఆల్ఫోర్స్ సంస్థలను ప్రారంభించి కరీంనగర్ పేరును రెండు రాష్ట్రాలకు తెలియజెసిన నరేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ అంతే కాకుండా వేలాది నిరుపేదల విద్యార్థులకు ఉచిత విద్యను అందించి వాళ్ళ బ్రతుకులో వెలుగులు నింపారని..అంతే కాకుండా 55 ఆల్ఫోర్స్ సంస్థలు నిర్మించి,పది వేల ఉపాధ్యాయులకు ఉద్యోగలు ఇచ్చారని ..అంతేకాకుండా ఎన్నో స్వచ్చంద సంస్థలకు తన వంతు సహాయం చేసి ప్రజల గుండెల్లోఉన్న నరేందర్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ టికెట్ ప్రకటించినందుకు



మల్లికార్జున ఖార్గే ,రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి ,మహేష్ కుమార్ గౌడ్, పొన్నం ప్రభాకర్,బల్మూరీ వెంకట్, లకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, సన్నీ , సీనియర్ ఎన్ ఎస్ యు ఐ నాయకులు జియఉల్ అలీ, అజమాద, సోహల్, సమీర్,నరేష్ ,రాజేష్,బబ్బుల,మహేష్,సలీం, పాల్గొన్నారు..

# వృద్దులకు విద్యార్థులు చేయూత



మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి 1, (తెలంగాణ పత్రిక) : కోదాడ నయానగర్ కి చెందిన సిటీ సెంట్రల్ స్కూల్ విద్యార్థులు పిడికెడు బియ్యం వృద్ధుల ఆకలి అంటూ ప్రతి బుధవారం ప్రతి విద్యార్థి పిడికెడు బియ్యం తెచ్చి నాలుగు వారాల్లో రెండు న్నర కిలోల బియ్యాన్ని సిద్ధం చేసి ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. కొందరు విద్యార్థులు ఆర్థిక సహాయం అందించాలనే ఆలోచనతో ఆరు వేల ఏర్పాటుచేశారు. ఈ సహాయాన్ని మునగాల మండలం ముకుందాపురం వద్ద ఉన్న ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మకు శనివారం అందించారు. సన గ్రూప్ సంస్థల చైర్మన్ నజీరుద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులు పరోపకర ఆలోచనని అభినందించారు. చిట్టేడు చిట్టేడు పుట్టెడు అనే అర్థాన్ని నిరూపించారని, విద్యార్థులకు చిన్నతనంలోనే ఇతరులకు సహాయం చేయాలనే ఆలోచన రావడం వల్ల మానవతా విలువలను పెంపొందిస్తుందన్నారు. విద్యాసంస్థలు చైర్మన్ వృద్ధాశ్రమానికి రు.10 వెల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ నౌమన్, ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ము ధూళితో శేషగిరి నగర్ గ్రామపంచాయతీకి ఆనుకొని ఉన్న బైపాస్ రోడ్డు

## పట్టించుకునే నాథుడే లేడు



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని, శేషగిరి నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని, బైపాస్ రోడ్డు దుమ్ము ధూళితో ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. కనీసం ఏ అధికారి కూడా పట్టించుకునే నాధుడు లేడు, గతంలో ఈ గ్రామ ప్రజలు రోడ్డుపైన బేటాయించి,ధర్నా చేసిన ఫలితం లేదు. ఈ రోడ్డు వెంబడి భారీ వాహనాలు 30,,40,,50,టన్నుల లోడుతో నిత్యం బొగ్గు మరియు ఇసుక రవాణా జరుగుతుంది, కానీ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తున్నారు. ఈ రోడ్డు 100 ఫీట్ రోడ్డు శాంక్షన్ అయిందని గత రెండు సంవత్సరాలుగా కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఈ రోడ్డు వెంబడి చిన్న చిన్న వాహనదారులు ఆ గ్రామంలో నివసించే నిరుపేద కుటుంబాలు పనులకు వెళ్లే సమయంలో ఈ భారీ వాహనాలు అధిక స్పీడుతో వెళ్తూ ఉంటాయి . గతంలో కూడా ఎన్నో యాక్సిడెంట్ జరిగాయి, ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి,,ఈ రోడ్డుని త్వరగా పూర్తిచేసే బాధ్యత తీసుకొని ఈ రోడ్డు వేయించ గలరని ఆ ప్రాంత ప్రజల కోరుకుంటున్నారు. ఇకనన్న సింగరేణి యాజమాన్యం చొరవ తీసుకొని టెండర్లు పిలిచి పనులు చేపట్టాలని లేనియెడల మళ్లీ ఈ గ్రామ ప్రజలు రోడ్డు ఎక్కి వాహనాలు రాకుండా అడ్డుకుంటామని, ఈ ప్రాంత ప్రజలు హెచ్చరిస్తున్నారు, ఇకనన్న పాలకులు చొరవ తీసుకొని, ఈ రోడ్డు పూర్తి చేయగలరని కోరుకుంటున్నారు.



## బిజెపి నిజామాబాద్ జిల్లా అధ్యక్షునిగా దినేష్ పటేల్ కులచారి నామినేషన్ దాఖలు



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01 నామినేషన్ పత్రాలు జిల్లా ఎన్నికల అధికారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ కాసం వేంకటేశ్వర్లు కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి , బిజెపి సీనియర్ నాయకులు లోక భూపతి రెడ్డి . టక్కర్ హన్మంత్ రెడ్డి . బిజెపి జిల్లా పదాధికరలు, అసెంబ్లీ కన్వీనర్లు, మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## వలిగొండ మండలం జెసిబి యూనియన్ అధ్యక్షులుగా.బొడిగె మైసయ్య మూడోసారి ఎన్నిక.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 1: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలంజెసిబి యూనియన్ అధ్యక్షులుగా బొడిగె మైసయ్య,గ్రామ లింగరాజుపల్లి వారిని ఏకగ్రీవంగా మూడోసారి జెసిబి సభ్యులు ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా రేగు కొమురయ్య,సెక్రటరీగా కుందారపు నరేష్. కమిటీ సభ్యులుగా, ఓర్సు అంజయ్య, మల్గ బాలరాజు, మల్గ మహేష్,మల్లం వెంకన్న మరియుయూనియన్ స భ్యులు పాల్గొని అధ్యక్షునికి శాలువాతో ఘనంగా సన్మానం చేసే అభినందనలు తెలిపినారు.

## ఘనంగా శ్రీ శివ భక్త మార్కండేయ జయంతి వేడుకలు

గంగాధర మండలం తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1.గర్శకుర్తి గ్రామంలోశ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయం లో మాఘ శుద్ధ తదియ శనివారం మార్కండేయ జయంతి పురస్కరించుకొని. పద్మశాలి సేవాసంఘం ఆద్వర్యంలో. పద్మ బ్రాహ్మణ పురోహితులు.శ్రీపతి నరసయ్య.చంద్రశేఖర్.ఆలయ అర్చకులు మార్కండేశ్వర్ ఆద్వర్యం లోఉదయం 8.00నుండి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఉదయం గణపతి పూజా రుద్రాభిశేఖం. మార్కండేయ పంచామృత అభిషేకం. మృత్యుంజయ యజ్ఞం మార్కండేయ యజ్ఞం.ఆధ్వర్యలో నిర్వహింపడం జరిగినది ఇట్టి కార్యక్రమం లో.కులభాందవులు. అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమం తదుపరి అన్న ప్రసాదం లో గ్రామ ప్రజలు కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొనీ ఇట్టి కార్యక్రమాన్ని. విజయ వంతం చేయడం జరిగింది



## పిఆర్‌టియు రాయికోడ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం




రాయికోడ్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 01 రాయికోడ్ మండల కేంద్రమైన రాయికోడ్ లో పిఆర్ టి యు టిఎస్ రాయికోడ్ మండల శాఖ అధ్యక్షులు యాదవులు గారి అధ్యక్షతన ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ గారి ఆధ్వర్యంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొని పిఆర్‌టి యు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆకుల మాణయ్య మాట్లాడడం జరిగింది పి ఆర్ టి యు టి ఎస్ సంగారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు డా తులసిరామ్ రాథోడ్ రాయికోడ్ ఎం ఈ ఓ అంజయ్య గారు పాల్గొని ఉపాధ్యాయ సమస్యల గురించి ఉపాధ్యాయులకు రావలసిన విషయాల గురించి ఆత్మీయ సమ్మేళనం లో చర్చించడం జరిగింది ఎం ఈ ఓ ఆధ్వర్యంలో ఇటివలే నూతనంగా ఎంపికైె వివిధ పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు బి శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాల రాయికోడ్ గారి సౌజన్యం తో సర్వీస్ బుక్ లను అందించడం జరిగింది కార్యక్రమం లో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి శ్రీనివాస్ జిహెచ్ఎం నర్సింలు కె సురేందర్ డి విట్టల్ మంజ్యా నాయక్ అనిల్ కుమార్ పి ఆర్ టి యు టి ఎస్ పుల్కల్ అధ్యక్షులు లక్ష్మి నారాయణ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలయ్యేలా చూడాలి

**- కోనరావుపేట కేజీబీవీ, జూనియర్ కళాశాల, తహసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాల ఆకస్మిక తనిఖీ-వైద్య సేవలపై గర్భిణులతో ఫోన్లో మాట్లాడిన కలెక్టర్**





కోనరావుపేట, ఫిబ్రవరి 01,(తెలంగాణ పత్రిక):జిల్లాలోని గర్భిణులు ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసోవమయ్యేలా అవగాహన కల్పించాలని వైద్యాధికారులు, సిబ్బందిని కలెక్టర్ సందీప్ కుమార్ ఝూహా ఆదేశించారు. కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ఆసుపత్రి ఆవరణ, ఇన్ పేషెంట్ వార్డ్, ల్యాబ్, ఫార్మసీ పరిశీలించారు. ఈరోజు ఓపి, అలాగే రక్త పరీక్షలపై ఆరా తీశారు. అనంతరం పీహెచ్సీ పరిధిలో వైద్య సేవలు పొందుతున్న గర్భిణులతో కలెక్టర్ నేరుగా ఫోన్లో మాట్లాడారు. ఇక్కడ అందుతున్న సేవలు, మందులువారి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఫార్మసీ నీ పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.దాదాపు ముగ్గురు గర్భిణులకు ఫోన్ చేసి వివరాలు అడిగారు. అనంతరం వైద్యులు, ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడారు.హా మండలం లోని గర్భిణులకు ప్రభుత్వ దావకానాల్లో అందిస్తున్న సేవలు, మందులపై అవగాహన కల్పించాలని వారు ఈ సేవలను వినియోగించుకునేలా చూడాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని నిరంతరం వారి ఆరోగ్య వివరాలను సేకరించాలని వారికి కావాల్సిన మందులు అన్ని అందుబాటులో ఉంచాలని వైద్యులకు సూచించారు. 10 జీపీఏ వచ్చేలా తీర్చిదిద్దాలి రానున్న పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు 10 జీపీఏ అన్ని సబ్జెక్టుల్లో వచ్చేలా తీర్చిదిద్దాలని ఆయా సబ్జెక్టు టీచర్లకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. కొనరావుపేటలోనిహా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని(కేజీబీవీ) కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు తరగతి గదులు, స్టోర్ రూమ్ ఆహారం వన్డే గదిని పరిశీలించారు. కూరగాయలు, సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ సైన్సు పాఠ్యాంశాలు బోధించారు.



అనుమానాలను నివృత్తి చేశారు. అలాగే విద్యార్థులకు వైద్య సిబ్బం దితో పరీక్షలు చేయించాలని, వారికి కావాల్సిన మందులను అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. రానున్న పబ్లిక్ పరీక్షల దృష్ట్యా అన్ని సబ్జెక్టుల ఉపాధ్యాయులు విద్యార్థులు 10 జీపీఏ సాధించేలా ప్రణాళిక ప్రకారం చదివించాలని ప్రాక్టీస్ టెస్టులు రాయించాలని సూచించారు. ప్రతి విద్యార్థి పై ప్రత్యేక దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. అలాగే ఇంటర్ జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. తరగతి గదులు సైన్స్ ల్యాబ్ లు, టాయిలెట్స్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.కార్యాలయాలు తనిఖీఅనంతరం కలెక్టర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో, తహసిల్దార్ కార్యాలయాల్లో ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధికారులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. తహసీల్ కార్యాలయంలో పలు రికార్డులను తనిఖీ చేశారు. మండల స్థాయి అధికారులు విధుల్లో భాగంగా క్షేత్రస్థా యిలోకి వెళితే కార్యాలయంలో ఉన్న సిబ్బందికి సమాచారం ఇచ్చి వెళ్లాలని సూచించారు.సమాచారం లేకుండా విధులకు హాజరు కావద్దని స్పష్టం చేశారు.పి హెచ్‌సి డాక్టర్ వేణుమాధవ్, కేజీబీవీ ఎస్ఓ ఇందిరా, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కేదారీశ్వర్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ రాక్షసుల రాజ్యం నడుస్తుంది ముగించే టైం వస్తుంది

**ఇచ్చిన హామీలు ఏఒక్కటి నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం**

**పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**



తెలంగాణ పత్రిక:ఫిబ్రవరి. 1:ఆళ్లపల్లి మండలం:మండల పరిధిలోని తునికిబండల గ్రామానికి చెందిన గొగ్గల బక్కయ్య దశ దిశ కర్మలకు హాజరై వారి కుటుంబాన్ని పరామర్శించి మర్కోడు గ్రామానికి చెందిన తాళ్లపల్లి వెంకటనారాయణ గత రెండు నెలల క్రితం గుండెపోటుతో మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి సుద్దరేవు గ్రామానికి చెందిన కొమరం ముత్యంబాయి మరణించడంతో సుద్దరేవు గ్రామానికి వెళ్లి ప్రగాఢ సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు. ఆళ్లపల్లి ప్రెస్ మీట్ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేకాం తరావు మాట్లాడుతూ ఆళ్లపల్లి మండలంలోని బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు నిరుత్సాహ చెందవద్దని రానున్న రోజులు అంతా మన వేనని తెలియజేశారు గత పది సంవత్సరాల మన కెసిఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ప్రజలకు మంచి పనులు చేసి ప్రతి ఒక్కరి గుండెల్లో గూడు కట్టుకున్నామని తెలిపారు ఇప్పుడున్న సైకో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నిస్తే కేసులు పెట్టి హైడ్రా కమిషన్ హైదరాబాదులో నిరుపేదలు దాచుకున్న డబ్బులతో స్థలం కొని ఇండ్లను కట్టుకుంటే వారి ఇండ్లను కూల్చి రోడ్డున పడేశారని వారి శాపం సైకో రేవంత్ రెడ్డికి తలుగుతుందని విమర్శించారు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం సైకో రేవంత్ రెడ్డి ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి ఆశ పెట్టి మహాలక్ష్మి పథకం,రెండు లక్షల రుణమాఫీ,ఇందిరమ్మ ఇండ్లు,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,నిరుద్యోగులకు ఉద్యోగ భృతి,షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయల నగదు తులం బంగారం, వికలాంగులకు 6000,కొద్దిగా పెన్షన్ 4000, వితంతువులకు 4000,గ్యాస్ సబ్సిడీ,డిగ్రీ చదువుకున్న మహిళలకు స్కూటీ, కొత్త రేషన్ కార్డులు,పథకాలు ఇస్తామని రైతులను ప్రజలను మహిళలను తెలంగాణ మొత్తం ప్రజలని మోసం చేసి గెలిచారని ఘాటుగా విమర్శించారు మోసం చేసి ప్రజలను నిండా ముంచి పథకాలు అమలు చేయకుండా ప్రజలను అధికారుల చుట్టూ తిప్పిస్తున్నారని మీకు పోయేకాలం వచ్చి ఇలాంటి పనులు చేస్తున్నారని ప్రజలు తిరగబడితే మీరు ఎక్కడ ఉంటారు అని ఘాటుగా విమర్శించారు పినపాక నియోజకవర్గం లో ఇప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గత పది సంవత్సరంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో సిసి రోడ్లు పలు అభివృద్ధి పనులు సాంక్షన్ అయి చేసిన వాటికి ఫోజులు ఇచ్చి ఫోటోలు దిగుతున్నారని తెలిపారు ఇంతకంటే నిదర్శనం ఏమి కావాలని తెలియజేశారు ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆళ్లపల్లి మండలంలో మన పినపాక నియోజకవర్గంలో ఎక్కడైనా అభివృద్ధి చేసి ప్రజలకు ఇచ్చిన ఆరు పథకాలు అమలు చేసి ఉంటే దేనికైనా సిద్ధమేనని తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం వాళ్లు దోచుకొని దాచుకోవటమే వారి నైజం అని తెలంగాణ ప్రజల బాధలు వారికి పట్టవని విమర్శించారు మల్ల వచ్చేది మన బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అప్పుడు పరిపాలన ఎలా ఉంటుందో చూపిస్తామని తెలిపారు ఏ ఎలక్షన్లు వచ్చిన మన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానిక సంస్థల ఎన్నికల్లో యుద్ధానికి సిద్ధంగా ఉండి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించు కోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో.బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాయం నరసింహారావు,కార్యదర్శి ఎస్కె బాబా,మాజీ జెడ్పిటిసి కొమరం హనుమంతరావు,డిసిసిబి చైర్మన్ గొగ్గల రామయ్య,మాజీ ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి,నడిగూడెం మాజీ సర్పంచ్ కొమరం నరసింహారావు, కొమరం సతీష్, వేమూరి సత్యం,వేమూరి రాంబాబు,కంచర్ల రవి,యాసారపు బాబు,తెల్లగాని.శ్రీను,బాబు,కనకయ్య,నరేడ్ల ప్రవీణ్,బీఆర్ఎస్ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయపక్షాలతో ఎంపీడీవో సమావేశం.. ఎంపీటీసీల సంఖ్య పెంచాలని అఖిలపక్షం వినతి



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి ఫిబ్రవరి 1: ఎంపీటీసీల ముసాయిదాపై స్థానిక మండల పరిషత్ లో శనివారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో ఎంపీడీవో హరిప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పక్షాల అభిప్రాయాలను తెలుసుకున్నారు.పొలిటికల్ లీడర్స్ కొత్తగా ఏర్పడిన ఇనుగుర్తి మండలంలో ఎంపీటీసీల స్థానాలు పెంచాలని కోరుతూ ఎంపీడీవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో కేవలం 6 ఎంపీటీసీ స్థానాలు న్నాయని, జనాభాకనుగుణంగా మరిన్ని పెంచాలని కోరారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు కదిరి జగన్ గౌడ్,బైరు అశోక్ గౌడ్,బొబ్బిలి మహేందర్ రెడ్డ,పింగిలి శ్రీనివాస్,గండు నాగయ్య గౌడ్, కట్టయ్య,కొట్టం రాము,కూరెల్లి సతీష్,పంజాల దేవరాజుగౌడ్, బేతమల్ల చంద్రయ్య,ముదిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గుజ్జునూరి బాబురావు,మురళి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గయ్య కు ఘన సన్మానం



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక):ఆర్టీసీలో పనిచేసే పదవి విరమణ పొందిన మాల మహానాడు జిల్లా కార్యదర్శి నాగుల దుర్గయ్యను మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గజ్జలి లక్ష్మణ్ మాట్లాడుతూ.. సుదీర్ఘకాలం ఆర్టీసీలో తన సేవలందించిన దుర్గయ్య ఉద్యోగ విరమణ అనంతరం నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది,మాలమహానాడు మందమర్రి పట్టణ,రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 1:- సోన్ మండలంలోని సిద్దులకుంట ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న సందర్భంగా నేటి నుంచి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అల్పాహారము (స్నాక్స్) ఉల్లిపాయ పకోడీ పంపిణీ చేయడం జరిగింది. శనివారం నుంచి మార్చి 20వ తారీకు వరకు ఈ సదుపాయం కల్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బి. హరీష్ రెడ్డి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.







# ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను మధ్యాహ్న భోజన విధుల నుండి తప్పించాలి

**- టీఎస్ యుటిఎఫ్ కామారెడ్డి జిల్లా శాఖ**


తెలంగాణపత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 1:ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులను మధ్యాహ్న భోజన విధుల నుండి తప్పించాలనీ టీఎస్ యుటిఎఫ్ కామారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేస్తుందన్నారు.ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా శాఖ మెంబర్షిప్ క్యాంపెన్ లో భాగంగా అధ్యక్షులు ఆకుల బాబు మాట్లాడుతూ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు చదువు చెప్పకుండా మధ్యాహ్న భోజన బాధ్యతలు అప్పగించి విద్యార్థులకు చదువు చెప్పనీయకుండా ప్రభుత్వమే ఉద్దేశపూర్వకంగా విద్యార్థులకు చదువులు దూరం చేస్తున్నారు. ఉపాధ్యాయులు చదువు చెప్పడానికే నియమించారు కానీ మిగతావిధులకు ఎలా బాధ్యులవుతారన్నారు. ప్రభుత్వమే మధ్యాహ్న భోజన ఏజెన్సీలను నియమించి వారినే బాధ్యులను చేయవలసిందిగా కోరారు. ఉపాధ్యాయ, ప్రధానోపాధ్యాయులను మధ్యాహ్న భోజనంలో వస్తున్నటువంటి సమస్యలపై బాధ్యులను చేయడం వలన ఉపాధ్యాయులు మానసిక వేదనకు గురి అవుతున్నారు. కావున ఉపాధ్యాయుల ప్రధానోపాధ్యాయులను మధ్యాహ్న భోజన విధుల నుండి తప్పించి ప్రభుత్వమే ప్రత్యేక అధికారులను నియమించాలని కోరారు. మధ్యాహ్న భోజన సమస్యలపై సస్పెండ్ చేసిన



ఉపాధ్యాయులను వెంటనే తిరిగి వీధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం అన్నారు.ఉపాధ్యాయ సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నో పోరాటాల చేసి సమస్యల సాధనలో టీఎస్ యుటిఎఫ్ ముందు ఉందని, కావున ఈ జిల్లాలో టీఎస్ యుటిఎఫ్ మెంబర్షిప్ తీసుకొని సంఘాన్ని ఇంకా బలోపితం చేయాలని ఉపాధ్యాయులకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ ఎఫ్ డబ్ల్యూ ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ రాజవర్ధన్, జిల్లా బాద్యులు నర్సింహారావు, నారాయణ,సాయి గౌత ము,ఏసురత్నం, నాంపల్లి,బాలయ్య,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ రిసెప్షన్ వేడుకకి హాజరైన శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి

నర్సంపేట ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక): నెక్కొండ మండలం కునుసోత్ గ్రామ పంచాయితీకి చెందిన ఫాల్యా శంకర్ ఈరమ్మల కూతురు శిరీష రవీందర్ ల వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరిశ్ రెడ్డి కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపల్లి దేవేందర్ రావు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ నర్సంపేట కోర్టు ఎజిపి అడ్వకేట్ బండి శివకుమార్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుసుమ చెన్నకేశవులు ఈదునూరి సాయికృష్ణ చల్ల శ్రీపాల్ రెడ్డి చల్ల పాపి రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు మాధాటీ శ్రీనివాస్ మెర్గు విజయ్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు



## టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ఆధ్వర్యంలో నూతన అడ్ హక్ కమిటీ

తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ.తెలంగాణ పత్రిక: ఫిబ్రవరి 1. తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో శనివారం రోజున నూతన కమిటీ ఎన్నిక తుంగతుర్తి మేజర్ న్యూస్ మండల కేంద్రంలోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ లో శనివారం టిడబ్ల్యూ జె ఫ్ రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య ఆధ్వర్యంలో నూతన అడ్ హక్ కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా జ్యోతి విలేఖరి వంగాల వెంకన్న, కో కన్వీనర్ గా సూర్య విలేఖరి పల్లా సత్యనారాయణ, తెలంగాణ వార్త అబ్బ గాని వేణు, తెలంగాణ పత్రిక షేక్ జానీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది . తదనంతరం తహసిల్దార్ దయానందం , సిఐడి శ్రీను నాయక్, ఎస్సై క్రాంతి కుమార్ లతో జ్యోతి క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా వాయిస్ ఓరుగంటి సుభాష్, , టైమ్స్ ఆఫ్ వార్త పోతురాజు వెంకన్న, మహానది గుండ గాని జమున , బిగ్ టీవీ వెలుగు సైదులు, టి 9 న్యూస్



పెండెం శశి , , జనం న్యూస్ ఎనగందుల అశోక్ చార్మినార్ ఎక్స్ ప్రెస్ అక్కినపల్లి రాములు, తెలంగాణ వార్త అబ్బ గాని వేణు, గ్రేట్ తెలంగాణ దీటి యాకయ్య, ప్రభ న్యూస్ క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.



# పట్టణంలో గుప్పుమంటున్న గంజాయి !

## ఆంధ్ర నుంచి రహస్యంగా దిగుమతి చేస్తున్న స్మగ్లర్లు

- అర్ధరాత్రి ఒంటిగంట సమయాన చేతులు మారుతున్న వైనం- జనసంచారం కలిగిన ప్రదేశంలో విచ్చడివిడిగా అమ్మకాలు- దాబా హెూటల్ మాటున కేజీలు కేజీలుగా విక్రయాలు- పట్టణానికి చెందిన ఓ ప్రధాన వ్యక్తి సూత్రధారుడు- మత్తు మోజులో పడి బతుకును చిత్తు చేసుకుంటున్న యువత- నిద్రావ్యవస్థలో ఉన్నా నిఘా వర్గాలు

అశ్వరావుపేట పిబ్రవరి 1(తెలంగాణ పత్రిక): నియోజకవర్గానికి కేంద్ర బిందువైన అశ్వరావుపేట పట్టణంలో అన్ని వ్యాపారాలకు అణువుగా ఉందని చెప్పుకోవచ్చు ఇటువంటి వ్యాపారాలలో ప్రభుత్వం నిషేధించబడిన గంజాయి సైతం విక్రయాలలో ముందుందని చెప్పుకోవాలి పట్టడానికి చెందిన ఓ ప్రధాన సూత్రధారుడు కొంతమంది యువకులను ధనం ఆశ కల్పించి ఆంధ్ర సరిహద్దుల నుండి టూ వీలర్ సహాయంతో కేజీలు కొద్దీ గంజాయిను దిగుమతి చేసుకొని ప్రధాన దాబా హెూటల్లో మాటున పదుల సంఖ్య కేజీల్లో విక్రయాలు కొనసాగిస్తూ ప్రధానంగా యువకులను టార్గెట్ చేస్తూ మత్తులోకి దించే ప్రయత్నం కొనసాగిస్తున్నారు. నిఘా వ్యవస్థ సైతం పట్టుకోవటంలో పూర్తిగా విఫలమవుతుందని తెలుస్తుంది దీనికి ప్రధానంగా పట్టణానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి తమ కార్యక్రమాలకు అనువుగా ఉండేందుకు కొందరు యువకులకు ఇలాంటి నిషేధించబడిన గంజాయిను విక్రాయలు జరిపేందుకు అన్ని రకాలుగా సహకరిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం.

**పట్టణంలోని డాబా హెూటల్లు మాటున గంజాయి విక్రయాలు**

అశ్వరావుపేట పట్టణం లోని దాబా హెూటల్లకు కొదవేలేదు రింగ్ రోడ్డు సెంటర్ నుండి ఎటువైపు సుమారు కిలోమీటర్ ప్రయాణం చేసిన దాబా హెూటల్లో పుష్కలంగా దర్శనమిస్తున్నాయి ఇటువంటి దాబా హెూటల్లు రాత్రి సమయాన్ని ఎక్కువగా వినియోగిస్తుంటారు ఇటువంటి సందర్భంలో అనేక రకాలు కలిగిన వ్యక్తులు తమ ఆకలను తీర్చుకునేందుకు దాబా హెూటల్ వైపు మగ్గుచూపుతుంటారు ఇటువంటి సందర్భంలో దాబాలో పనిచేస్తున్న కొందరు ఆకతాయిలు సుధీర ప్రాంతాల నుంచి ఆకలి తీర్చుకునేందుకు వచ్చిన వ్యక్తుల వద్ద నుండి గంజాయిను విక్రయాలు జరుపుతున్నారని ఇటువంటి గంజాయి మూడు రకాలుగా నిర్ణయించి విక్రయాలు జరిపిస్తున్నట్లు విశ్వసనీయ గంజాయి క్వాలిటీ ని బట్టి వివిధ రకాలుగా విక్రయాలు జరిపిస్తున్నట్లు పట్టణంలోని ప్రజలు భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగిస్తున్నారు ముఖ్యంగా క్వాలిటీని బట్టి ధరలు నిర్ణయించే సందర్భం ఏర్పడుతుందని మొదటి స్థానం కలిగిన గంజాయి 50 గ్రాముల మత్తు గంజాయిని 600




రూపా యల నుండి వెయ్యి రూపాయల వరకు వసూలు చేస్తున్నట్లు గ్రామం లో ప్రజలు భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగిస్తున్నారు.

**ద్విచక్ర వాహనాల ద్వారా రవాణాలు జరిపిస్తున్న స్మగ్లర్లు**

పట్టణంలోని భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారి లోని బుధవారం నాడు జరిగే బహిర్గంగా సంతకు వేలకొద్దీ జనం సమొహం రావటం వివిధ రకాల వ్యాపారాలు కొనసాగించుకోవడం గత కొన్ని సంవత్సరాలుగా వస్తున్న ఆనవాయితీగా మారింది కొందరు స్మగ్లర్లు మంగళవారం రాత్రి ఒంటిగంట సమయం నందు పట్టణానికి చెందిన కొందరు యువకులకు కేజీల కొద్దీ గంజాయిను పట్టణానికి చెందిన 14 -15 కిలోమీటర్ల దూరంలో ఓ రహస్య ప్రదేశంలో అప్పజప్పటంతో ఆ యువకులు టు వీలర్ బండ్ల సహాయం ద్వారా పట్టణంలోని విక్రయాలు జరిపే ప్రదేశాల కొద్దిపాటి దూరంలో ఉంచి గ్రాములలో వాటిని విడదీసి వాటిని న్యూస్ పేపర్లో విక్రయాలు జరిపిస్తున్నట్లు పట్టణ ప్రజలు కోడై కోస్తున్నారు.

**నవ యువకులే వారి ఆదాయం**

అబ్బో శుభం తెలియని నవ యువకులను టార్గెట్ చేస్తూ స్మగ్లర్లు విక్రయాలు జరిపిస్తున్నట్లు తెలుస్తుంది నిజానికి పట్టణంలోని మద్యానికి బానిస అయ్యే వారిలో ఎక్కువగా యువకులే ముందుంటారు అటువంటి యువకులను స్మగ్లర్లు ముందుగా గుర్తించి వారికి గంజాయిని చిన్నచిన్నగా అలవాటు చేసి పూర్తిస్థాయిలో మత్తులోకి దింపేందుకు అన్ని రకాలుగా ప్రయత్నాలు కొనసాగిస్తారు కొన్ని కొన్ని సందర్భంలో వారికి ఉచితంగా గంజాయి అందించే మార్గాలు కూడా స్మగ్లర్లు ఎంచుకుంటున్నారని పట్టణం ప్రజలు ఆరోపిస్తున్నారు.

**నిద్రపోతున్న నిఘా వర్గాలు**

పట్టణం పరిధిలోని వందల కొద్ది సీసీ కెమెరాలు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటులు చేసినప్పటికీ వీటి పని తనం మాత్రం మందగిచ్చిందని చెప్పాలి గతంలో కొందరు వ్యాపారస్తుల సహకారాలతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయుట కొరకు పోలీస్ శాఖ వనరులను సమకూర్చుకోవటం తో పట్టణం వాసుల సహకారం కచ్చితంగా ఉండాలని నిబంధనలతో వందల సంఖ్య



సీసీ కెమెరాలను ఏర్పాట్లు చేయడం జరిగింది ఇటువంటి కెమెరాలు నెట్వర్క్ ప్రాబ్లం లేక ఇతర ప్రాబ్లం తెలియదు కానీ అశ్వరావుపేట పట్టణంలో కేవలం 5-6, సీసీ కెమెరాల తప్ప మరి ఏమి పని చేయవని సాక్షాత్తు ప్రజలే అనుకుంటున్నా మాట నిజానికి అశ్వరావుపేట పట్టణం ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ అభివృద్ధితో పాటు అరాచకాలు కూడా హద్దు అదుపు లేకుండా పోతుంది ఇటువంటి వాటిని గుర్తించేందుకు పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినప్పటికీ అవి పని చేయకపోవడం ప్రజలు చేసుకున్న పాపం లాగా మారింది ఇటువంటి నిఘా నేత్రాలను సంబంధిత శాఖ పనిచేసే విధంగా చర్యలు చేపడితే ప్రభుత్వం నిషేధించబడిన మత్తు పదార్థం అయిన గంజాయి సరఫరా పై నిఘా మరింత ప్రతిష్టాత్మకంగా ఉంటుందని పట్టణవాసులు కోరుకుంటున్నారు.

**పట్టణానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి సహకారాలు!**

అశ్వరావుపేట పట్టణంలోని ఓ ప్రజా ప్రతినిధి సహకారంతోనే ఆంధ్ర సరిహద్దు ప్రాంతం నుండి పట్టణంలోకి గంజాయి సరఫరా అవుతుందని



పట్టణంలో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతున్నాయి. ఇటువంటి నాయకులకు ప్రజల ఆధారాలను తప్పనిసరి కావడం వారిని ప్రోత్సహించేందుకు యువకులే పెట్టుబడులుగా చేసుకోవడం కొందరికి ఉచితంగా గంజాయిని సరఫరా చేయటం వారి ద్వారా పలు పార్టీ కార్యక్రమాలకు సహకరించినందుకు యువకులను వినియోగించుకోవడం సర్వసాధారణమైందని రాజకీయాలకు యువకులను పాముల వాడుకుంటున్నారే తప్ప ప్రయోజనం కొరకు వీరికి ఎలాంటి ఉపయోగకరమైన విధానం లేదని దీనికి తోడు గంజాయి మత్తులో యువతీ చిత్తవుతుందని పట్టణంలో ప్రజలు భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి పట్టణం పై నిగా పెట్టి సీసీ కెమెరాలు సైతం పనిచేసే విధంగా చర్యలు చేపట్టాలని అలాగే దాబా హెూటల్లో పై నిగా పెట్టాలని యువతి తప్పుదారి పడుతున్న సందర్భంలో కౌన్సిలింగ్ ఇచ్చే విధంగా ప్రభుత్వ శాఖ చర్యలు చేపట్టాలని పట్టణం వాసులు కోరుకుంటున్నారు

# ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలకై మహా ర్యాలీ విజయవంతం

### మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్






యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 01: తెలంగాణ రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆర్ టి ఎఫ్ ఫీజు బకాయిల గురించి 400 మంది మేనేజ్మెంట్ సభ్యులతో ధర్నా చౌక్ లో ధర్నా మరియు మహా ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

తదనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసినారు.గత 16 నెలలుగా ప్రభుత్వము ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించకపోవడం వలన కళాశా లలను నడపడం భారంగా మారింది. సిబ్బందికి జీతాలు చెల్లించ లేక,భ వనాలకు అద్దెలు చెల్లించలేక,తెచ్చిన అప్పులకు వడ్డీ కట్టలేక చాలా ఇబ్బందులు పడుతున్నాం.అంటూ చాలా సార్లు మా ఆవేదనను ప్రజా ప్రభుత్వము లోని నాయకులందరినీ కలిసి విన్నవించాము.చివరగా ఉపముఖ్యమంత్రి డిసెంబర్ నెలలో 20 వ తేదీ నాడు డిగ్రీ పిజి కళాశాలకు బకాయి ఫీజులను చెల్లిస్తామని మాకు పూర్తి హామీ ఇచ్చారు.కాని ఇంతవరకు ప్రభుత్వం 5% మొత్తాన్ని కూడా చెల్లించక పోవడం వలన మాలో ఆందోళన తీవ్రతరమైంది.సిబ్బంది నుండి భవన యజమానుల నుండి అప్పు ఇచ్చిన వారి నుండి తీవ్ర ఒత్తిడి పెరిగింది.కావున ఫీజు బకాయిలు వెంబడే చెల్లించాలి అని మా నిరసనను తెలియజేయడం జరిగింది.ఒకవేళ ప్రభుత్వం స్పందించి మాకు 10 రోజులలో న్యాయం చేయనట్లయితే మేము కఠినమైన నిర్ణయానికి వెళ్లాల్సి వస్తుందని అవసరమైతే కళాశాలలను నిరవధికంగా బంద్ చేసి పరీక్షలను కూడా నిర్వహించమని తెలిజేయనైనది.కావున ప్రభుత్వం వెంటనే బకాయి ఫీజులు చెల్లించి తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్యను అందించే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నలుమూలల నుండి మేనేజ్మెంట్ సభ్యులు మరియు అన్ని యూనివర్సిటీ అధ్యక్ష కార్యదర్శులు ఉపేందర్ రెడ్డి (కే యూ), సీతారాం రెడ్డి (ఓయూ), నాగేందర్ రెడ్డి (ఎం జి యూ ), వెంకటేశ్వర రావు (ఎస్ యూ),నారాయణ గౌడ్ (పియూ), సంజీవ రెడ్డి(టి యూ),మరియు జిల్లా నాయకులు రాష్ట్ర నాయకులు రామా రావు , భాస్కర్ రావు,రమేష్, నాగయ్య,నర్సింహ యాదవ్,మారయ్య,జైపాల్ రెడ్డి గాయత్రి శ్రీనివాస్,వేణుమాధవ్ సైదా రావు,స్పందన శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమములో తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ తరపున టి పి డి ఎం ఏ ప్రెసిడెంట్ డా"సూర్యనారాయణ రెడ్డి, కార్యదర్శి యాద.రామకృష్ణ ,కార్య నిర్వాహక అధ్యక్షులు శ్రీధర్ రావు పరమేశ్వర్కోశా ధికారి శంకర్ మరియు దరిపల్లి ప్రవీణ్ కుమార్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఫైనాన్స్ సెక్రటరీ తో పాటు టీమ్ సభ్యులతో పాటు యాదాద్రి భువనగిరి జిల్లా నుండి వచ్చిన ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యం,ప్రిన్సిపల్స్, అధ్యాపకులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మహత్మ గాంధీ యూనివర్సిటీ పరిధి ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డాగా శ్రీ లక్ష్మి ప్యాడి రైస్ మిల్!

## పిడిఎస్ రైస్ ఆంధ్ర రాష్టానికి తరలిస్తున్న గేటుగాళ్లు అరెస్ట్

### వివరాలు వెల్లడించిన డీఎస్పీ.కే రాజశేఖర్ రాజు

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 1:మిర్యాలగూడ మండల పరిధిలోని దిలావర్ పూర్ క్రాస్ రోడ్ వద్ద 31వ తేదీన రూరల్ ఎస్సై సిబ్బందితో కలిసి సమయంలో వాహన తనిఖీ చేస్తుండగా మినీ టాటా వాహనంలో అక్రమంగా 55 క్వింటాల రేషన్ బియ్యం తరలిస్తున్న ధనావత్ నరేందర్, సురేష్ లను పట్టుబడి చేసి రిమాండ్ తరలించారు.నేరస్తుల వివరాలు: ధనావత్ నరేందర్ (40) జంతు తండా, కేతావత్ సురేష్ (30) వెంకటాద్రిపాలెం.నిందితుడు ధనవత్ సురేష్ పై 2019 నుండి ఇప్పటివరకు 10 కేసులు నమోదయ్యాయి. రౌడీ షీటర్ కూడా ఓపెన్ చేయబడింది. నిందితులు చిల్లర వ్యాపారుల నుండి రేషన్ బియ్యాన్ని పది రూపాయలకు చొప్పున కొనుగోలు చేసిన చేసి శ్రీ లక్ష్మి మినీ ప్యాడ్ రైస్ మిల్ కు తరలించి అక్కడి నుండి లారీ ద్వారా ఆంధ్ర రాష్ట్రంలో అమ్ముటకు వెళ్తుండగా అటువంటి చేసి రిమాండ్ తరలించారు.ఇట్టి కేసులో చాకచక్యంగా వ్యవహరించిన టూ టౌన్ సిఐ పి.నాగార్జున, రూరల్ లోకేష్ సిబ్బంది సైదులు ప్రభాకర్ రెడ్డి వెంకటేష్ సైదా నాయక్ లను ఎస్పీ శరత్ చంద్ర ప్రవార్ ఆదేశాల మేరకు మిర్యాలగూడ డిఎస్పీ కె.రాజశేఖర్ రాజు అభినందించారు.



# రైతులకు స్ప్రింకర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

### రైతులకు 10 సంవత్సరాలుగా స్పింకర్లు ఇవ్వడంలో విఫలమైన బిఆర్ఎస్

తెలంగాణ పత్రిక చారకొండ:నాగర్ కర్నూల్ జిల్లా చారగొండ మండల కేంద్రంలో ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో రైతులకు స్పింక్లర్లు యూనిట్ లను శనివారం రోజున రైతు వేదిక లో ముఖ్య అతిథిగా అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల్గొని లబ్ది పొందిన రైతులకు స్పింక్లర్లు యూనిట్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చారకొండ మండలానికి 94 స్పింక్లర్లు మంజూరు చేయడం జరిగింది. అలాగే ఇంకా 98 దరఖాస్తులు రైతుల నుండి వచ్చాయి అవి కూడా తొందరలోనే మంజూరు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. గత పది సంవత్సరాలలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి రైతుల గురించి వ్యవసాయ పనిముట్ల గురించి కొంచెం కూడా దృష్టి పెట్టలేదని ఆయన అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న సమయంలో అప్పుడు కాంగ్రెస్ పార్టీ రైతుల పక్షాన నిలబడింది ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ హయాంలోనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి సహకారంతో రైతన్నలకు మేలు జరిగే కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. గత పాలకులు స్పింకర్ల గురించి ఏ రోజు ఆలోచించలేదు కాబట్టి రైతుల గురించి ప్రజల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీనే అని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. అలాగే రైతులందరూ ఉద్యాన పట్టు పరిశ్రమ ఆధ్వర్యంలో రైతులందరూ పామాయిల్ తోటలు సాగు చేస్తే అధిక లాభాలు ఉంటాయి అలాగే పామాయిల్ తోటలకు ప్రభుత్వ నుండి మొత్తం సబ్సిడీలు ఇవ్వడమే కాకుండా రైతుకు కూడా అత్యధిక లాభం చేకూర్చే పంటగా మిగిలిపోతుంది ఈ పంట 30 సంవత్సరాలు వరకు పంట నిలుస్తుంది. పామాయిల్ పంట పెట్టిన నాలుగు సంవత్సరాల



వరకు చేతికి పంట వస్తుంది,నాలుగు సంవత్సరాల కాలంలో పామాయిల్ తోటలో మరిన్ని పంటలు వేసుకోవడానికి ఆస్కారం కూడా ఉంటుంది. కాబట్టి రైతులకు ఎలాంటి నష్టం కలగదు.రైతులు పామాయిల్ పంటల గురించి తెలుసుకొని ఎక్కువ భూమి కలిగిన రైతులు ఒక్కసారి వేసి చూడాలని ఆయన అన్నారు. అలాగే తొందరలోనే రైతుబంధు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ప్రజలందరికీ అర్హులైన వారందరికీ ఇస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బలరాం గౌడ్, మాజీ జెడ్పిటిసి గుండె వెంకట్ గౌడ్,డిసిసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ గ్యార మహేందర్, డిసిసి యువజన ప్రధాన కార్యదర్శి నాయిని జైపాల్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎరకలి గణేష్ గౌడ్,నాయకులు నరసింహారెడ్డి, ఏఈఓ వంశీ,మండల నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా పై విస్తృత తనిఖీలు

## 20 లీటర్ల నాటు సార స్వాధీనం



నర్సంపేట ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):నర్సంపేట ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గల నల్లబెల్లి మండల కేంద్రంలో శుక్రవారం రాత్రి నర్సంపేట ఎక్సైజ్ సిబ్బంది వరంగల్ అర్బన్ టాస్క్ ఫోర్స్ సిబ్బందితో కలిసి నాటసార అమ్మకాలపై విస్తృత దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని సారా అమ్ముతూ పట్టుబడిన నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన ముగ్గురు వారి పేర్లు, విజయ, బోళ్ల సమ్మక్క, గొర్రె సాంబ లక్ష్మి అనే వ్యక్తులపై కేసు నమోదు చేసి శనివారం రోజు నల్లబెల్లి తాసిల్దార్ ఎదుట బైండోవర్ చేయడం జరిగింది. నాటు సారా తిరిగి అమ్మితే జైలు శిక్ష విధించబడుతుందని తాసిల్దార్ వారిని హెచ్చరించడం జరిగింది. ఈ దాడులలో నర్సంపేట ఎక్సైజ్ నరేష్ రెడ్డి వరంగల్ అర్బన్ టాస్క్ ఫోర్స్ ఎస్సై రమాదేవి సిబ్బంది పాల్గొన్నారు.



## మంత్రిపొన్నం ను కలిసిన వీరబోయిన రజిత,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 1 ( తెలంగాణ పత్రిక ) శనివారం ఉదయం తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడులు మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు వీరబోయిన రజిత

## మంత్రి సీతక్కకు కృతజ్ఞతలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి.



తొగుట, ఫిబ్రవరి 01(తెలంగాణ పత్రిక) : దుబ్బాక నియోజకవర్గంలోని దుబ్బాక, తొగుట, అక్బర్ పేట-భూంపల్లి మండలాల్లోని పలు గ్రామాలలో రోడ్ల మరమత్తులకు రూ.10 కోట్ల 51 లక్షల 25 వేల నిధులు మంజూరు చేసిన రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు నియోజకవర్గ ప్రజల తరుపున దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ దుబ్బాక మండలం రామక్కపేట వయా ధర్మాజీపేట బిటి రోడ్డుకు రూ. 2కోట్ల 24లక్షల 50 వేలు, అక్బర్ పేట-భూంపల్లి మండలం చిట్టాపూర్, మిరుదొడ్డి వయా మోతే కాసులాబాద్ లకు రూ. 3 కోట్ల 43 లక్షల 75వేలు, వీరారెడ్డిపల్లి దౌల్తాబాద్ వయా జంగపల్లి, రూ. 1కోటి 50 వేలు, తొగుట మండలం మగ్రికుంట, గుడికందుల వయా వరదరాజుపల్లికి రూ. 2కోట్ల16 లక్షలు, తొగుట మండలం తుక్కాపూర్ లింగంపేట్ వయా కాన్గల్ కు రూ. 1కోటి66 లక్షల 50 వేలు మంజూరైనట్టు తెలిపారు.

## ఓపెన్ డ్రైన్ నాలాను పరిశీలించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 1 ( తెలంగాణ పత్రిక): శనివారం డివిజన్ అభివృద్ధి పనులలో భాగంగా శ్రీనివాసపురం, వివేక్ నగర్, లో ఓపెన్ డ్రైవ్ నాలాను అధికారులతో కలిసి పాల్గొన్న రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ఎక్కడ నాణ్యత లోపం లేకుండా పనులు జరగాలని కాంట్రాక్టర్లకు సూచించడం జరిగింది, త్వరితగతిన పనులను పూర్తి చేయాలని జరుగుతున్న పనులను పరిశీలించారు, కార్యక్రమంలో డి ఈ నాగమణి, ఏఈ శ్వేత, పాల్గొన్నారు

## వేయి గొంతులు లక్ష డబ్బులు పోస్టర్ ఆవిష్కరణ



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బర్కుటం తిరుపతి ఆధ్వర్యంలో వేయి గొంతులు లక్ష డప్పులు మహా ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో మండల నాయకులూ జోగు జగన్ పర్శరాములు మహేష్ గొల్లపెల్లి తిరుపతి సందీప్ సురేష్ కిరణ్ స్వామి ప్రవీణ్ సుధాకర్ చింటూ మహేష్ శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు

## గోరంటాలలో ఉచిత పశువైద్య పరీక్షలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1 శనివారం రోజున పశువు గ్రామ అభివృద్ధి సంస్థ కరీంనగర్ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య గర్భకోశ వ్యాధి పరీక్షల శిబిరం ఏర్పాటు చేశారు ఈ శిబిరంలో దూడలకు నట్టల నివారణకు మందులు వేశారు ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ రాములు తోపాటు ఎర్రం తిరుపతి రెడ్డి చిన్నాజీ శ్రీకాంత్ పాల్గొన్నారుఎక్కువగా గేదెపాలు తీసుకువచ్చే బుద్ధి పడగ అంజిరెడ్డి కోటగిరి బాబులను గుర్తించి ప్రభుత్వ ప్రోత్సాహంగా పశువు గ్రామ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వీరికి శాలువాతో సన్మానం చేసి ప్రోత్సాహక పాలక్యానులను అందించారు



## గంజాయి, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

### -చదువు, సంస్కారం, క్రమశిక్షణ, పెద్దలను, గురువులను గౌరవించడం మనిషి మనుగడకు ఎంతో ముఖ్యం -గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 01, (తెలంగాణ పత్రిక): గంజాయి ఇతర మత్తు పదార్థాలకు ఎవరు బానిసలు కావద్దని, విద్యార్థి దిశ చాలా కీలకమని, విలువైన సమయాన్ని వృధా చేయవద్దని, తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినీ విద్యార్థులు గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలని, చదువు, సంస్కారము, క్రమశిక్షణ, పెద్దలను, గురువులను గౌరవించడం మనిషి మనుగడకు ఎంతో ముఖ్యమని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా పేర్కొన్నారు. జిల్లా పరిషత్ హై స్కూల్ బూర్గుపల్లి విద్యార్థిని, విద్యార్థులకు, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి, అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందంటున్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యతాని, చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. విద్యార్థి దిశ చాలా కీలకమని, ఈ సమయం పోతే మళ్ళీ తిరిగి రాదని, సమయం యొక్క విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సమయం వృధా



చేయవద్దని, డ్రగ్స్ కిట్స్ గురించి తెలియజేశారు. ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే వారి యొక్క రక్తంలో, యూరిన్లో ఐదు నుంచి ఏడు రోజులు దాని ప్రభావం ఉంటుందని, ఈ డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షించి నిర్ధారణ చేసిన తర్వాత కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర చెడు అలవాట్లకు బానిస కాకుండా జీవితంలో ఒక గోల్ ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు సేవించమని, సేవించే వారి సమాచారం పోలీసులకు తెలియజేద్దామని ప్రతిజ్ఞ చేయించారు. మహిళలను పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన, అవహేళన చేసిన, కళాశాల ఆవరణంలో షీటీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక చీటీని అందులో రాసి వేయాలని విద్యార్థినిలకు సూచించారు. గజ్వేల్ షీ టీమ్ బృందం వారు వచ్చి అట్టి వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారంలో ఉన్నన్ని రోజులు హామీలను అమలు చేయని బీ ఆర్ ఎస్

నంగునూరు, ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక):పది సంవత్సరాల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని విమర్శించడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నాయకులు ఎం డి ఇమ్రాన్, బోజు రాములు బదుగు సదానందం, బడే అశోక్, బొజ్జ గోపి అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ అధికారం కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న బీ ఆర్ ఎస్ నాయకులు తమ ఉనికిని కాపాడుకోవడానికే విమర్శలు చేస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. అర్హులైన అందరికి సంక్షేమ కార్యక్రమాలు అందించేందుకు నిరంతరం కృషి తెలియజేశారు. గత ప్రభుత్వం ప్రజలకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలు అందించడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందని అన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి అభివృద్ధితో పాటు అనేక సంక్షేమ



కార్యక్రమాలు అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని తెలియజేశారు. వైస్సార్ గారిని ఆదర్శంగా తీసుకొని పేద ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందజేయడానికి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని చెప్పారు. మాయమాటలతో 10 సంవత్సరాలు అధికారం అనుభవించి ఇచ్చిన హామీలు అమలు చేయాలనే ఆలోచన చేయని, 420 రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా చెయ్యాలని డిమాండ్ చెయ్యడం విడ్డూరంగా ఉందని అన్నారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం..

### -టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి



నంగునూరు, ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక): సీఎం సహాయ నిధి పేదలకు గొప్ప వరం అని టీపీసీసీ కార్యదర్శి దేవులపల్లి యాదగిరి అన్నారు. గట్లమల్యాలలో కర్ణాకంటి గోవిందాచారికి సీఎం సహాయ నిధి నుండి వచ్చిన రూ.37,500ల చెక్కును శనివారం అందించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తప్పెట శంకర్, మాజీ సర్పంచ్ తిప్పని రమేశ్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు గాండ్ల రమేశ్ తో కలిసి భాధితునికి అందించారు. అనంతరం వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు నిరుపేదలకు పెద్ద భరోసా కల్పిస్తుందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజల ఆరోగ్యం పట్ల పూర్తి బాధ్యతగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య సహాయానికి రూ.10 లక్షలకు పెంచారని తెలిపారు. ఎనగందుల యాదగిరి, బాగు శ్రీకాంత్ యాదవ్, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, గోనెపల్లి శివ, అనరాజు నాగరాజు, కుసుంబ రాజేశం, మాటూరి మల్లేశం, మంగళారపు వెంకటేష్, శామంతుల అశోక్, పుల్లూరి రవి, ఎర్ర రమేష్, భాస్వరాజు రాములు, బడే సాంబయ్య, దేవులపల్లి చింటూ, చింతల నవీన్, ఎండీ చంద్ పాష, రాజు, కృష్ణ, మల్లయ్య పాల్గొన్నారు.

## వడ్లకొండ కృష్ణ (బంటి) కుల దురహంకార హంత్య ను తీవ్రంగా ఖండించిన

### జాతీయ (యన్. యన్. హెచ్. ఆర్.ఎఫ్ ) మానవ హక్కుల సంఘం కమిటీ సభ్యులు

రేపటి జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 01: సూర్యాపేట మున్సిపాలిటీ పట్టణ కేంద్రం మామిళ్లగడ్డ వారి నివాసంలో నేషనల్ నింబిల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ మరియు చార్లెట్ హెూం ఆనాధ ఆశ్రమం వ్యవస్థాపకులు అధ్యక్షులు బ్రదర్ జాటోత్ డేవిడ్ రాజు ఆధ్వర్యంలో నేషనల్ నింబిల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ కమిటీ సభ్యులు డా. దుర్గం ప్రభాకర్,నేషనల్ నింబిల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి డా. ముల్లంగి జాకబ్ రాజు లు కుటుంబాన్ని దర్శించి తన భార్య భార్గవి నీ ఓదార్చారు.డా. దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ నేటి సమాజంలో మానవత్వపు విలువలు దిగజారి పోయి విపరీత ధోరణులు అలంకరించుకోవడం వలన ఇలాంటి దురాగతాలు సంభవిస్తున్నాయి అన్నారు. ఇటీవల గత నెల జనవరి 26న అత్యంత కిరాతకంగా హత్య గావింపబడిన వడ్లకొండ కృష్ణ అలియాస్ మాలబంటినీ కుల దురహంకారం తో హత్య చేయడం దుర్మార్గం అనీ హత్య కు పాల్పడిన హంతకులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు.వడ్లకొండ కృష్ణ సతీమణి భార్గవి తో మాట్లాడగా వారు గత మూడేళ్లుగా ప్రేమించుకున్నారని వడ్లకొండ కృష్ణ అలియాస్ బంటి కోట్ల భార్గవి 2024 ఆగస్టు 7న నరేకల్ దేవస్థానంలో వివాహం చేసుకున్నామని దీనిని జీర్ణించుకోలేని మా నాయనమ్మ బిక్షమమ్మ సోదరులు నవీన్ వంశీలు గతంలో నా భర్త కృష్ణను హత్య చేయడానికి పలుమార్లు ప్రయత్నించారని, మానవ మృగల్లా కుల దురహంకారం తో అతి కిరాతంగా హత్య చేశారాని, వారిని నేను ఎప్పటికి క్షమించను, చట్టం మీద నాకు నమ్మకం ఉ



ందని వారికీ కఠిన శిక్ష వేయాలని ఆవేదన వ్యక్తం చేసింది.జిల్లా అధ్యక్షులు జాటోత్ డేవిడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు.ఈ సంఘటపై వెంటనే దర్యాప్తు జరిపించి హత్య చేసిన వారిని అరెస్ట్ చేసిన సూర్యాపేట జిల్లా యస్. పి. మరియు డి. యస్. పి జి. రవి మరియు పోలీస్ శాఖ వారి సేవలు అభినందనీయం అనీ, పోలీస్ ప్రోటక్షన్ ఏర్పటు చేయడం పట్ల హార్షం వ్యక్తం చేశారు అన్నారు.ఈ సందర్భంగా భార్గవి మాట్లాడుతూ నాకు ప్రాణ భయం ఉందని, రక్షణ కల్పించి నన్ను ఆదుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో పంది మార్క్, ఏర్పుల క్రిస్టోఫర్, దారావత్ నాగు నాయాక్, మయ్యా నరేష్, మయ్యా శ్వేత, పెరమళ్ళ లింగయ్య తదితరులు పాల్గొన్నారు

## ఎస్సీ ఎస్టీ నూతన డైరీ ఆవిష్కరణకు హైదరాబాద్ తరలి వెళ్లిన విద్యుత్ ఉద్యోగులు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 1.కామారెడ్డి జిల్లాలోని బీబీపేట్ మండల కేంద్రం నుంచి ఎస్సీ ఎస్టీ (2025) నూతన డైరీ ఆవిష్కరణకు, బిబిపేట్ విద్యుత్ ఉద్యోగులు హైదరాబాద్ కు,అధిక సంఖ్యలో తరలి వెళ్లినట్లు కామారెడ్డి డివిజన్ ఉప కార్యదర్శి నాంపల్లి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నూతన డైరీ ఆవిష్కరణ ప్రగతి భవన్ లో జరగనుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క ఇతర మంత్రులు, సిఎండీలు హాజరుకానున్నారని, బయలుదేరిన వారిలో, పి. నరసింహులు. ఎస్. రాజమల్లయ్య. నాంపల్లి. బాల్ నర్స్. బాలేశం. రాజేందర్ ప్రవీణ్. తదితరులు తరలి వెళ్లారు.

## జలమండలి ఎండి అశోక్ రెడ్డిని కలిసిన కార్పొరేటర్ కక్కిరేని చేతన హరీష్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 1 ( తెలంగాణ పత్రిక )శనివారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్, జిహెచ్ఎంసి జలమండలి ఎండి అశోక్ రెడ్డి ని వారి కార్యాలయంలో కలిసి డివిజన్ లోని పలు సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది రామ్ రెడ్డి నగర్, సాయి చిత్ర నగర్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పనులు త్వరగా పూర్తి చేయాలని డివిజన్లో మంచినీటిలో మురుగునీటి కలుషిత జలాల కలవకుండా తగు చర్యలు తీసుకోవాలని వారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఎండి సానుకూలంగా స్పందిస్తూ సమస్యల్ని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

## తాజా,మాజీ మున్సిపల్ చైర్మన్‌కు ఘన సన్మానం...



హుజురాబాద్ ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట మున్సిపల్ తాజా, మాజీ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు ఐదు సంవత్సరాల పదవీకాలం ఇటీవల ముగిసినందున అతనిని బిఆర్ఎస్ పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ టంగుటూరి రాజకుమార్ ఆధ్వర్యంలోహూ బిఆర్ఎస్ పార్టీ 30 వార్డుల అధ్యక్షులు అతని స్వగృహంలో శనివారం రోజున పూలదండలతో, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ టంగుటూరి రాజ్ కుమార్ తో పాటు వార్డు అధ్యక్షులు ఎల్కపెల్లి రాజేష్, కాటిపల్లి మధుసూదన్ రెడ్డి, బిట్ల శ్రీనివాస్, ఎండి ఖదీర్ ,మాణిక్యం, సాయి, బుర్ర సంపత్, రామస్వామి, జమీర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, అయిబు ఫస్యుద్దీన్, ముద్రగడ నవీన్ కుమార్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, నాగపురి శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్, తిరుపతి, పంజాల వీరస్వామి, దీటి భీమన్న తదితరులు పాల్గొన్నారు.హూ

## ఉప్పల్ మినీ శిల్పారామం లో కూచిపూడి నృత్య ప్రదర్శన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 1 ( తెలంగాణ పత్రిక ) ఉప్పల్ మినీ శిల్పారామం లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సులోచన కళాక్షేత్రం గురువు వేముల రాధికా శిష్య బృందంకూచిపూడి నృత్య ప్రదర్శన ఇచ్చారు.పూర్వ రంగం, అంబపరకు, తాండవ నృత్యకారి, వినాయక కౌతం, మూషిక వాహన, స్వరజతి, చక్కని తల్లికి, తరంగం, దశావతారం, శివ పంచాక్షరీ, అన్ని మంత్రాలూ, అష్టపది, ప్రభుమ్ ప్రాణానాదం, , దశావతర మంగళం, జావళి, బ్రహ్మాంజలి, లలిత హారతి, తిల్లాన, నర్తన గణపతి మొదలైన అంశాలను రాధికా, విష్ణు, ఆధ్య, వంశిక, అనన్య, తారని, ఆరుషి, చార్విక, అక్షర, అవంతిక, అక్షిత, ప్రణవి, నివి మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.



## రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ పోటీల్లో

### కామారెడ్డి జిల్లా విద్యార్థుల ప్రతిభ



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 1. హైదరాబాద్ లోని అనురాగ్ యూనివర్సిటీలో ఈఎల్ టి ఏ ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్, ఉపన్యాస పోటీలలో కామారెడ్డి జిల్లా విద్యార్థులు పలు విభాగాలలో ప్రథమ, ద్వితీయ బహుమతులు గెలుపొందారని ఈ ఎల్ టి ఏ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ తెలిపారు. ఆంగ్ల ఉపన్యాస పోటీలలో ప్రభుత్వ, జిల్లా పరిషత్ పాఠశాలల విభాగంలో కామారెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని సనా బేగం రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం లో నిలిచింది. మోడల్ స్కూల్, కేజీబీవీ, రెసిడెన్షియల్ పాఠశాలల విభాగంలో టీజీఎంఎస్ సదాశివ నగర్ విద్యార్థినిలు ఆకుల సంజన, ఉపన్యాస పోటీలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం, ఇంగ్లీష్ ఒలింపియాడ్ పోటీల్లో సంజన రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలిచారు. తెలంగాణ రాష్ట్ర స్కర్ట్ డైరెక్టర్ రమేశ్ విజేత లకు నగదు బహుమతితో సత్కరించినట్లు (ఈ ఎల్ టి ఏ) ఇంగ్లీష్ లాంగ్వేజ్ అసోసియేషన్ కామారెడ్డి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి అనిల్ కుమార్, జే శ్రీనివాస్ యాదవ్ లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పద్మశాలీల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తా

## బండారు లక్ష్మారెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 1 ( తెలంగాణ పత్రిక )ఉప్ప ల్, చిల్కానగర్, బీరప్ప గడ్డ ప్రాంతాల పద్మశాలి కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం ఉప్పల్ లోని కొమ్మిడి కృష్ణారెడ్డి గార్డెన్స్ లో శనివారం ఘనంగా నిర్వహించారు. భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకొని ఘనంగా పూజా కార్యక్రమం నిర్వహించారు. సమ్మేళనంలో చేనేత మొగ్గాన్ని ప్రదర్శించడంతో అందరూ ఆసక్తిగా చూశారు. ఉప్పల్ ప్రాంతంలో మొట్ట మొదటిసారిగా 2500 మంది పద్మశాలి కుటుంబ సభ్యులతో నిర్వహించబడినటువంటి ఈ సమ్మేళనం కనీ విని ఎరుగని రీతిలో ఉప్పెనలా, జనసంద్రంలా పద్మశాలి సమాజం హాజరయ్యారు. ఈ మహా సమ్మేళనానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థానిక శాసనసభ్యులు బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా ఉప్పల్ ప్రాంతంలో 2000 మంది తో పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం గొప్ప విషయమని అందుకు నిర్వాహకులను అభినందించారు. రాబోయే ఎన్నికల్లో నిర్ణయాత్మక శక్తిగా పద్మశాలి సమాజ ఉంటుందని అభివర్ణించారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతంలో పద్మశాలి కుటుంబాలకు ప్రత్యేకంగా వైకుంఠధామం కోసం స్థలం కేటాయింపు చేయవలసిందిగా చేసిన అభ్యర్థన మేరకు తాను ముందుండి కృషి చేస్తానని స్థల సేకరణకు తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ అందచేశారు. ఈ కార్యక్రమానికి హాజర్కైన ఉప్పల్ నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రబాకర్ మాట్లాడుతూ పద్మశాలీలందరూ అన్ని రంగాలలో ముందుండాలని తెలుపారు, రామంతాపూర్ వంటి ప్రాంతాలలో పద్మశాలీలందరూ ముందుండి ప్రత్యేక స్మశాన వాటిక, సామాజిక భవనాలను నిర్మించుకున్నారు, ఉప్పల్ ప్రాంతంలో కూడా పద్మశాలి సమాజం ముందుండి ప్రత్యేక వైకుంఠ ధామం, సామాజిక భవనాలను నిర్మించుకోవాలని తెలిపారు. అందుకు స్థల సేకరణ కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన జాతీయ అవార్డు గ్రహీత, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ తాను నిరుపేద నేత కార్మికుల కుటుంబం నుంచి వచ్చినట్లు తెలియజేశారు.




ద్రౌపదికి వస్త్రాలు అందించింది శ్రీకృష్ణుడు భగవానుడైతే, సమాజం మొత్తానికి వస్త్రాన్ని అందించిన నేతన్నలు కూడా భగవంతుని స్వరూపులని తెలియజేశారు. చట్టసభల్లో కూడా చేనేత సమాజం ప్రజా ప్రతినిధులుగా రాణించాలని తెలియజేశారు. పోరాటాల్లో కూడా పద్మశాలి సమాజం ముందుండాలని తెలియజేశారు. ఉప్పల్ ప్రాంతంలో ఇంత మంది పద్మశాలి కుల బంధువులను చూడడం మొట్టమొదటిసారి అని ఈ సందర్భంగా నిర్వాహకులను మనస్ఫూర్తిగా అభినందించారు. రాబోయే ఎన్నికల్లో మన ఐక్యతను ప్రదర్శించి ఎన్నికల్లో మన అభ్యర్థులను గెలిపించుకోవాలని తద్వారా మాత్రమే రాజ్యాధికారం సిద్ధిస్తుందని తెలియజేశారు. ఇంత పెద్ద కార్యక్రమానికి రూపకల్పన చేసి విజయవంతం చేసిన నిర్వాహకులు ఉప్పల్ పద్మశాలి సంఘం,బీరప్ప గడ్డ పద్మశాలి సంఘం, చిల్కానగర్ పద్మశాలి సంఘ నాయకులకు అభినందనలు తెలిపారు. గతనెల రోజులుగా ఈ కార్యక్రమ విజయవంతం కోసం కృషిచేసిన సమన్వయకర్తలు సామల నాగరాజు, పెండెం నాగార్జున, సామల కృష్ణ, సకినాల ప్రసాద్, ఎన్నం రాజేందర్, బెజగం శ్రీనివాస్ ,దేవసాని బాలచందర్, రాచకొండ శివ కుమార్ తదితరులను అభినందించారు. ఈ సందర్భంగా హాజరైన అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షులు కందగట్ల స్వామి మాట్లాడుతూ పద్మశాలి సమాజం ఐక్యంగా ముందుకెళ్లాలని రాబోయే ఎన్నికల్లో మన పద్మశాలి కార్యకర్తల ను గెలిపించుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా హాజరైన తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పద్మశాలి కులస్తులను కనీసం 500 మందికి తగ్గకుండా ఎన్నికల్లో నిలబెట్టి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు, ఈ ఐక్యత రేపు మన అభివృద్ధికి నాంది అని తెలియజేశారు. ఈ సమావేశానికి చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాల ప్రవీణ్ ముదిరాజు,నాచారంకార్పొరేటర్ సాయి జన్ శేఖర్ హాజరై సందేశమిచ్చారు. చిలుకానగర్, బీరప్ప గడ్డ పద్మశాలీ సంఘాల అద్యక్షులు సకినాల ప్రసాద్, సామల కృష్ణ ల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాన్ని సామల నాగరాజు, పెండెం నాగార్జున, రాచకొండ శివ కుమార్, పాము రాజేష్ లు సమన్వయ కర్తలుగా నిర్వహించారు. రాబోయే కాలంలో ఇదే ఐక్యతను ప్రదర్శించి అనుకున్నటువంటి లక్ష్యాలు చేరుకోవాలని కోరారు. మొదట సమావేశ ప్రారంభంలో ఈ సమావేశ రూపకల్పనకు, పద్మశాలి ఐక్యత ప్రదర్శించుటకు, ఉప్పల్ ప్రాంతంలో పద్మశాలీల ప్రత్యేక వైకుంఠధామం, సామాజిక భవనాల నిర్మాణం వంటి తక్షణ అవసరాలు సాధించుట వంటి అంశాలపై సమన్వయకర్తలు సామల నాగరాజు, పెండెం నాగార్జున లు మాట్లాడారు.

## మెనీ హైమాస్క్ లైట్లు ప్రారంభించిన కార్పొరేటర్ బన్నాల

## కాంతివంతమైన డివిజన్ గా ఏర్పాటు చేస్తాం, కార్పొరేటర్ బన్నాల

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 1 ( తెలంగాణ పత్రిక )చిల్కానగర్ డివిజన్లో కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ వివిధ కాలనీలలో బస్తీలలో కలిపి 13 మినీ హైమాస్క్ లైట్లు ప్రారంభించడం జరిగింది, అనంతరం ఆ కాలనీలలో కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి మినీ హైమాస్క్ లైట్లు ప్రారంభించడం జరిగింది. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ డివిజన్లో ముఖ్యమైన చౌరస్తాలలో చీకటిగా ఉన్న ప్రాంతాలలో ఈ మినీ హైమాస్క్ లైట్లు ఏర్పాటు చేశామని బస్తీలలో కాలనీలలో ముఖ్యంగా మహిళలకు ఆడపిల్లలకు రాత్రిపూట ఆకతాయిలతో ఇబ్బంది పడకుండా ఉండాలన్న ఉద్దేశంతో ఈ లైటులను ఏర్పాటు చేశామని కొనియాడారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు వి బి నరసింహ, ఎద్దుల కొండలరెడ్డి, బాణాల నారాయణరెడ్డి, కొండ జగన్ , బింగి శ్రీనివాస్, మహమూద్, ముద్దం



శ్రీనివాస్ యాదవ్, మగ్గం , బాబా, రఫీ,బొల్లం లక్ష్మణ్, దేవేందర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వికాస్, కౌశిక్, అశోక్ చారి, మల్లారెడ్డి , కమలాకర్, నరసింహ చారి, వివిధ కాలనీల అధ్యక్ష కార్యదర్శులు వారి కాలనీ అసోసియేషన్ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మృతురాలు బేబీ హన్విక కుటుంబానికి చేయూత



పెద్ద గూడూరు/కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, వెంగంపేట గ్రామ పంచాయితీ కారోబార్ మూడు నవీన్ కూతురు, బేబీ హన్విక (1సం,,)అనారోగ్య సమస్యవళ్ళ గత రెండు రోజుల క్రితం మృతిచెందగా, ఈరోజు వెంగంపేట గ్రామానికి చెందిన పలువురు గ్రామపెద్దలు, మాజీ ప్రజా ప్రతినిధులు యువకులు, వారి గృహానికి చేరుకొని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎల్లప్పుడూ మేమంతా మీకు, మీ కుటుంబానికి అందదండగా ఉంటామని తెలియజేస్తూ, తమవంతు తక్షణ సహాయంగా 15000/- పదిహేనువేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు కుందూరు శోభన్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు కుందూరు అమరేందర్ రెడ్డి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ కట్ల భవాని విష్ణు, ఉపసర్పంచ్ బొమ్మగాని దుర్గయ్య, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు సూర్యనారాయణ, చిన్నఎల్లా పురం ఉమ్మడి మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జరుపుల ఈర్య నాయక్, గ్రామ మాజీ కో ఆప్షన్ సభ్యులు ఘౌటిరెడ్డి రాఘవ రెడ్డి, రిటైర్డ్ ఆర్మీ జవాన్ పిట్టల సాంబయ్య, సురేందర్, రైల్వే టి సి గుగులోత్ మంగీలాల్, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగల్ల స్వామి, ఎర్రబోతుల యాదగిరి, నానబాల సాయిలు, పిట్టల శ్రీనివాస్, బొడ్డు సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్ బానోత్ రవి, గంద్రకోట రాజ్ కుమార్, గుగులోత్ రమేష్, నానబాల అశోక్, గుగులోత్ సూర్యరాజు, కట్ల వంశీ, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఏబిసిడి వర్గీకరణను అమలు చేయాలి



గజ్వేల్ టౌన్, ఫిబ్రవరి 01, (తెలంగాణ పత్రిక):మాదిగలు, మాదిగ ఉపకలాల వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈనెల 7వ తేదీన హైదరాబాద్ లో జరిగే ఎస్సీ వర్గీకరణ కోసం లక్ష డప్పులు వేయి గొంతుకలు కార్యక్రమానికి సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మల్లన్న సాగర్ ముంపు గ్రామం ఆర్అండ్ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గజ్వేల్ మండల ఉప కార్యదర్శి, గూడూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ లక్ష డప్పులు వెయ్యి గుంతకల్లు కార్యక్రమానికి ఎస్సీ కాలనీ ప్రజలు వివిధ సంఘాల నాయకులు ప్రతి ఇంటి నుంచి కదిలి అలాగే ఇంటికొక డప్పు తీసుకునిరావాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్ వద్ద మాదిగ కులస్తులు అందరూ డప్పులు కొడుతూ ఎస్సీ వర్గీకరణ అమలు అయ్యేంత వరకు ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు గూడూరి బాబు, కార్యదర్శి ఎం రాజు, కోశాధికారి గూడూరి ప్రవీణ్ కుమార్, ఎస్సీ కాలనీ ప్రజలు, వివిధ సంఘాల పార్టీ నాయకులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## హలో బిసి – చలో వరంగల్

ఎద్ద గూడూరు కొత్తగూడ గంగారం ఫిబ్రవరి 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలో బిసి రాజకీయ యుద్ధభేరికి, మద్దతు తెలిపిన గూడూరు కురుమ సంఘం నాయకులు.

హలో బిసి –చలో వరంగల్, బిసి రాజకీయ యుద్ధభేరికి, గూడూరు మండలం కురుమ సంఘం పూర్తిగా మద్దతు తెలుపుతుందని దొడ్డి కొమురయ్య విగ్రహ కమిటీ, గూడూరు మండల అధ్యక్షులు కుండే కిషన్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో, కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు కోరే అనిల్ ఆధ్వర్యంలో, నాయకులతో కలిసి కరపత్రాలను ఆవిష్కరించినారు. ఈ సందర్భంగా కుండే కిషన్ మాట్లాడుతూ.. బీసీల లో యుద్ధం మొదలైందని, తెలంగాణలో మెజారిటీగా ఉన్న బీసీ కులాలు, 75 సంవత్సరాల స్వతంత్రం తర్వాత కూడా బానిసలుగా బతుకుతున్నారని,

ఉద్యమంలో పెద్ద ఎత్తున పాల్గొన్న బీసీ కులాలను అధికారానికి అభివృద్ధికి దూరంగా ఉంచిందని, తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో జరిగే బీసీల పౌరుషాన్ని, వరంగల్ బిసి యుద్ధభేరి సభ ద్వారా నిరూపించాలని, ఫిబ్రవరి 2న ఆదివారం జయశంకర్ ప్రాంగణం ఆర్ట్స్ కాలేజీ వరంగల్ మైదానంలో జరిగే, బీసీ రాజకీయ యుద్ధభేరికి

గూడూరు మండలం నుండి అధిక సంఖ్యలో తరలి రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మల్లేష్, కోరే దేవేందర్ పోతరాజు రవి, కోరే అనిల్, మండల శ్రీనివాస్, ముదిరి రాజాలు, ఐలయ్య , ముఖ్యులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వంలోనే

# దళితులకు న్యాయం..ప్రణవ్

**- మాట ఇచ్చాం,నెరవేర్చుకున్నం.- దళిత బంధు నిధులు రాకుండా ఆపింది కౌశిక్ రెడ్డి. - నిధుల విడుదలకు కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు.- త్వరలోనే జర్నలిస్టుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా..- ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నాడు.**

హుజురాబాద్ ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ ప్రభుత్వంలోనే బలహీనవర్గాలకు న్యాయం జరుగుతుందని,దళిత బంధు నిధుల విడుదల ద్వారా మరోసారి అది రుజువైందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు.శనివారం రోజున ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండేళ్లు ఎమ్మెల్సీగా,ప్రభుత్వ విప్ గా ఉన్న కౌశిక్ రెడ్డి దళిత బంధు నిధులు విడుదల చేయడానికి ఎందుకు ప్రయత్నించలేదని ప్రశ్నించారు. దళితుల భావోద్వేగాలను రెచ్చగొట్టి దళితులతో దళిత బంధు రాజకీయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగినట్టు దళిత బంధు నిధులఅవకతవకలు జరగకుండా లబ్ధిదారులకే నిధులు వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.కేసీఆర్,కేటీఆర్ కు దగ్గర అని చెప్పుకొని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలను పరిష్కరించడంలో లేదని,ప్రభుత్వ పథకాలపై కౌశిక్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.మార్చ్ 31 వరకు అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ పథకాలు అందిస్తామని తెలియజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల పట్ల కౌశిక్ రెడ్డి ఓర్వలేకపోతున్నాడని ,తెలంగాణ భవన్లో ప్రెస్ మీట్ లు




పెట్టడం కాదని ప్రజల వద్దకు వెళ్తే వారే కౌశిక్ రెడ్డికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా ఉండే జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ తెలిపారు.తమ సమస్యల పరిష్కారానికి పలువురు జర్నలిస్టులు ప్రణవ్ నివాసంలో కలవగా వారు తెలిపిన ప్రతి సమస్యను తెలుసుకున్న ప్రణవ్ వారి సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు.

## బ్రహ్మోత్సవాలలో నూతన శిఖర ప్రతిష్ట, పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్, ఫిబ్రవరి 1 ( తెలంగాణ పత్రిక ) మీర్పేట్ హెచ్.బీ కాలనీ డివిజన్ పరిధిలోని మంగాపురం కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారిచే స్వామి వారి సన్నిధిలో భక్తులకు తీర్థ గోష్టి నూతన శిఖర ప్రతిష్ట (సుదర్శన చక్రం) కుంభాభిషేకం పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవీందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ కి మణుగూరు మండల అధికారులను ఆహ్వానించిన పినపాక ప్రెస్ క్లబ్ సభ్యులు

పినపాక నియోజకవర్గ ప్రతినిధి,, పిబ్రవరి 01,,తెలంగాణ పత్రిక భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు డి.ఎస్.పి రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో రాఘవరెడ్డి, సిఐసతీష్కుమార్, ఎస్సైప్రసాద్ ,రంజిత్ లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఫిబ్రవరి 3 తారీకున పినపాక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి జర్నలిస్ట్ కప్ 2024 –25 క్రికెట్ టోర్నమెంట్ కు ఆహ్వానం తెలిపిన పినపాక ప్రెస్ క్లబ్ సభ్యులు. సీనియర్ పాత్రికేయులు బిల్లా నాగేంద్రబాబు, సనప భరత్, కొంపెల్లి సంతోష్, సాయి, జగదీష్ ,సంతోష్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## సోమవారం ప్రజావాణి రద్దు

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



వరంగల్– ఖమ్మం– నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ఫిబ్రవరి 3 న నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలందరు ఇట్టి విషయాన్ని గమనించి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు సమర్పించే నిమిత్తం సూర్యాపేట జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తయిన తర్వాత యధావిధిగా ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

## ఆటో యూనియన్ నూతన కార్యవర్గం ఎన్నిక..



హైదరాబాద్ ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక)జమ్మికుంట లోకల్ ఆటో యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మారపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా జక్కే సుమన్ (సాయి), శనిగరపు దేవేందర్, సెక్రటరీగా దండ వేన మధు, జాయింట్ సెక్రటరీగా జీడి కుమార్, లను ఎన్నుకున్నట్టు జమ్మికుంట లోకల్ ఆటో యూనియన్ అధ్యక్షుడు మారేపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## లక్షల డప్పులు వెలగొంతుల మహాసభను విజయవంతం చేయాలి





తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి: షేక్. జానీ.తెలంగాణ పత్రిక : ఫిబ్రవరి 1:తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలొ లక్షల డప్పులు వెలగొంతుల కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మాదిగ ఉద్యోగస్తుల అధ్వర్యంలో తుంగతుర్తి మండలకేంద్రంలో సాంస్కృతిక ర్యాలీ ని నిర్వహించారు. అలాగే పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగగారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సభాధ్యకులు ఏంఎఫ్ మండలాధ్యక్షులు అంబేద్కర్, రాష్ట్రకోశాధికారి జాన్ విల్సన్, డివిజన్ అధ్యక్షుడు వీరమల్లు సార్,జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ, అధికార ప్రతినిధి రవీందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిబాబు, డీఎన్ మార్కెట్ కమిటీ వాయిస్ ఛైర్మన్ జెలెందర్,కత్తుల నరేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆలయానికి హుండీ వితరణ.



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి ఫిబ్రవరి 1: మండలంలోని కోమటిపల్లి ముదిరాజుల ఇలవేల్పు పెద్దమ్మ తల్లి ఆలయానికి ఫారెస్ట్ డిపార్ట్మెంట్ కు చెందిన పుక్కల్ల శ్రీనివాస్, శ్వేత రూ. 6 వేల విలువగల హుండీని శనివారం అందజేశారు. యాకయ్య,అజయ్ అనిల్,నవీన్,అల్లి వెంకన్న,మల్లం యాకయ్య,వెంకన్న, లక్ష్మీనారాయణ,ఉప్పన్న, శ్రవణ్, ముత్తయ్య,ఉప్పలయ్య,లక్ష్మిపతి,రవి,శ్రీను,శ్రీకాంత్,ఓర లక్ష్మీనారాయణ,పవన్ పాల్గొన్నారు.

## ఏటీఎం చోరీకి విఫలయత్నం- దర్యాప్తు చేపడుతున్న పోలీసులు

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 1:– నిర్మల్ పట్టణంలోని గాజుల్ పేట్ లోని ఎస్.బి.ఐ ఏటీఎం లో గుర్తు తెలియని ఓ వ్యక్తి ఏటీఎం ను పగులగొట్టి డబ్బు అపహరించుకుపోయే ప్రయత్నం చేసిన సీసీ కెమెరా లో రికార్డ్ అయ్యింది. దొంగతనం చేసేందుకు ప్రయత్నం చేసినప్పటికీ ఎంతవరకు ఆ ఏటీఎం తెరుచుకోకపోవడంతో ఆ వ్యక్తి అక్కడినుండి వెళ్ళిపోయాడు. ఈ విషయాన్ని శనివారం ఉదయం గమనించిన బ్యాంక్ సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఆ వ్యక్తి కోసం గాలిస్తున్నట్లు పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు.

# కలర్స్ థీమ్ పార్క్ ప్రారంభించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి,ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 1 ( తెలంగాణ పత్రిక ):మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ సమీపన రూపాయలు 3 కోట్లతో ఏర్పాటు చేసినటువంటి కలర్స్ థీమ్ పార్క్ ను జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి , డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి లతో కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కలర్స్ థీమ్ పార్క్ ఆహ్లాదకరంగా బాగుందని అన్నారు. చిన్నారులు పెద్దలు కలిసి ఉదయం సాయంత్రం వేళలో పార్కులో సేద తీర్చువచ్చని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో కూడా అవసరమైన చోట పార్కులను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. బండారు లక్ష్మారెడ్డి లాంటి ఎమ్మెల్యే మీకు దొరకడం ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు అదృష్టమని అన్నారు. ముందుండి పనులను ఎమ్మెల్యే చేపిస్తారని ఆమె ఎమ్మెల్యేని అభినందించారు . అనంతరం ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రజలు పార్కులను వినియోగించుకోవాలని సూచించారు. ఇంకా నియోజకవర్గ పరిధిలోని అవసరమైన చోట పార్కులను రోడ్లను మౌలిక వసతులను ఏర్పాటు చేస్తామని అన్నారు. అనంతరం కార్పొరేటర్ థీమ్ పార్క్ లో ఓపెన్ జిమ్, లైటింగ్ షో, వంటివి ఏర్పాటు చేయాలని మేయర్ ని పన్నాల దేవేందర్ రెడ్డి కోరారు. దీనికి మేయర్ స్పందిస్తూ అధికారులను ఆ పనులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... గతంలో ప్రస్తుతం ఉన్న పార్కులో రెండు నియోజకవర్గాలకు సంబంధించిన చెత్తను డంపింగ్ చేస్తూ ఉండేది. సూర్య నగర్ ఎస్సీ బస్తి, సుభాష్ నగర్,ఎన్ఎఫ్సీ నగర్ ఇతర కాలనీ వాసులతో పెద్దలతో కలిసి పోరాట అనంతరం ఇక్కడ పార్కును ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. థీమ్ పార్క్ నిర్వహణ కోసం కమిటీని వేసుకొని నడిపిస్తే బాగుంటుందన్నారు.మేయర్ ,డిప్యూటీ మేయర్ ఎమ్మెల్యే పార్కును ప్రారంభించినందుకు కృతజ్ఞతలు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ డివిజన్ కార్పొరేటర్ ప్రభుదాస్, జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్, డీసీ జగన్, ఇంజనీరింగ్ అధికారులు మల్లాపూర్ డివిజన్ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

# పెయింటర్స్ వర్కర్స్ కు టూ వీలర్ సౌకర్యం కల్పించాలి

## నెమ్మాది వేంకటేశ్వర్లు సీఐటీయూ జిల్లా కార్యదర్శి



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక ఫిబ్రవర 01ఎంతో ఎత్తైన భవనాలకు రంగులు దిద్దే కార్మికులకు కేంద్ర ప్రభుత్వం వారి సంక్షేమానికి నిధులు కేటాయించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వేంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నాడు సీఐటీయూ కార్యాలయం లో జరిగిన సీఐటీయూ అనుభంద పెయింటర్ కార్మికుల నూతన కమిటి సభ్యుల అభినందన కార్యక్రమం జరిగిందీ ఈ సంధర్భంగా నెమ్మాది మాట్లాడుతూ భవన నిర్మాణ రంగం లో పని చేస్తున్న పెయింటర్స్ కార్మికులకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో దాదాపు వేలాదిమంది కార్మికులు రోజువారీగా రంగులు దిద్దే పనికి అన్నీ ప్రాంతాలకు వెళుతున్నారనీ పెరిగిన ధరలు వల్ల రోజువారీ కూలీ వారీ కుటుంబానికి ఏ మాత్రం కూడా సరిపోవడం లేదనీ అన్నారు. వారికి వయస్సుతో నిమిత్తం లేకుండా ఫించన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రమాదం లో చనిపోయిన కుటుంబాలకు చెందవలసిన ఎక్స్ గ్రేషియా సవంత్సరాలు దాటిన బాధిత కుటుంబాలకు అందడం లేదన్నారుప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పెయింటర్ కార్మికులకు అందజేయాలని కోరారు యింటి స్థాలలు,ఇందిరమ్మ, ఇళ్లు, ప్రభుత్వ రుణ సౌకర్యం కల్పించాలని నెమ్మాది కోరారు. అనంతరం నూతన కమిటి నీ ఎన్నుకున్నారు. అధ్యక్షులు గా కనుకు మార్క్, ప్రథాన కార్యదర్శిగా మొండి కత్తి లింగయ్య, ఉపాధ్యక్షులు గా శివ రాత్రి వెంకన్న, కోశాధి కార్యదర్శిగా శివ కృష్ణ, గండమల్ల శ్రీనివాస్, దానల్ వీరాస్వామి, లల్లి,సుధాకర్, నాగేష్,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మరోసారి గుండు సున్నా బడ్జెట్లో రాష్ట్ర ప్రస్తావన లేకపోవడం తీవ్ర అన్యాయం..

### - కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



కరీంనగర్ ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక) : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2025–26 బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి గుండు సున్ననే దక్కిందని, కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ను తన రాజకీయ అవసరాలకే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు విమర్శించారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదని పేర్కొన్నారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నికలు ఉన్న బీహార్ రాష్ట్రానికి బడ్జెట్లో అత్యధిక ప్రాధాన్య మిచ్చిందని పేర్కొన్నారు. ఇలాంటి వైఖరితో వికసిత్ భారత్ సాధ్యమవుతుందా..? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన అంశాలకు కూడా బడ్జెట్లో మొండి చేయి చూపారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం విన్నవించిన ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోకపోవడం కేంద్ర ప్రభుత్వా ధమన నీతి బయటపడుతుందన్నారు. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరం అన్నారు. బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు లేదా? ఈ ప్రాంత ప్రయోజనాలకు విలువ లేదా? అని నిలదీశారు. తెలంగాణ నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు, బిజెపి ఎంపీలు ఉండి రాష్ట్రానికి ఏం సాధించారని ప్రశ్నించారు. వారంతా పూర్తిగా వైఫల్యం చెందారని, తెలంగాణకు ఒక్కటంటే ఒక్క పెద్ద ప్రాజెక్టును కూడా సాధించలేకపోవడం వారి అసమర్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ రాష్ట్రానికి ఏం సాధించలేకపోయారని ఆరోపించారు. రాష్ట్రానికి ఇండియన్ ఐఐఎం, ట్రిపుల్ ఐటీ, నవోదయ, సైనిక్ స్కూల్స్ ఇవ్వాలని ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నా బడ్జెట్లో వాటి ప్రస్తావనే లేదన్నారు. కరీంనగర్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్ కరీంనగర్ నియోజకవర్గానికి సంబంధించి ఏ ఒక్క ప్రాజెక్టు సాధించలేకపోయారని విమర్శించారు.. ప్రసాద్ స్కీమ్ లో వేములవాడ పుణ్యక్షేత్రానికి చోటు దక్కకపోవడం బాధాకరమన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన అనేక హామీలప కూడా ఏ ఒక్క దానికి చోటు దక్కకపోవడం దారుణమన్నారు. అని ఆరోపిం చారు. త్వరలో ఎన్నికలు జరిగే బిహార్ రాష్ట్రానికి వరాలు ప్రకటించారని, ఎన్నిక లుంటేనే రాష్ట్రాలను పట్టించుకుంటామన్న వైఖరి సరికాదన్నారు. పదేళ్లుగా మోదీ పేద, మధ్యతరగతి ప్రజలను నిర్లక్ష్యం చేశారని రాజేందర్ రావు విమర్శించారు. ప్రజలంతా కేంద్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తున్నారని పేర్కొన్నారు.

# కోనాయిపల్లి శ్రీ వెంకటేశ్వర ఆలయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పూజలు

నంగునూరు, ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కొనాయిపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రామదేవి ప్రత్యేక పూజలు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో భాగంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రామదేవి స్వామి వారికి కానుకలను సమర్పించుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సాయి రామదేవికి తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కోర్టు సిబ్బంది కరుణశ్రీ, శ్రీనివాస్, ఎల్లయ్య, కిరణ్, రాజగోపాల్ పేట ఎస్సై ఎండీ. ఆసిఫ్, బీ ఆర్ ఎస్ నాయకుడు దువ్వల మల్లయ్యలు ఉన్నారు.



## భద్రత,గంజాయి పై పోలీస్ అవగాహన..



(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి ఫిబ్రవరి 1: రహదారి భద్రత,సైబర్ నేరాలు,గంజాయి, మారకద్రవ్యాలపై ఎస్సై మురళీధర్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రజలకు శనివారం మండల కేంద్రంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై సూచనలిస్తూ హెల్మెట్,సీట్ బెల్ట్ సురక్షితమని,మద్యం సేవించి డ్రైవ్ చేయొద్దని, మైనర్లకు వాహనాలివ్వొద్దన్నారు. అపరిచితుల ఫోన్ కాల్స్ ఎత్తి సైబర్ నేరాల ఉచ్చులో పడొద్దని సూచించారు. మోసాలకు గురైతే వెంటనే 1930 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. గంజాయి వంటి మారక ద్రవ్యాల వ్యసనాలకు లోను కాకుండా తమ పిల్లలపై కన్నేసి ఉంచాలన్నారు. అక్రమ రవాణాకు పాల్పడకుండా చూడాలచెప్పారు.

## వీణవంక మండలం యూత్ కాంగ్రెస్ నూతనంగా ఎన్నిక.



హుజురాబాద్ ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ నియోజకవర్గం లోని వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామంలో కొమ్మిడి రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నిక కాబడిన వీణవంక మండల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, ఉపాధ్యక్షులను, కార్యదర్శులను, మెంబర్స్ ను కూడా సన్మానించడం జరిగింది వీణవంక మండలంలోని 26 గ్రామాల యూతును కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీపతి రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి, కుమార్, సమ్మిరెడ్డి, సత్యనారాయణ, కొండల్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి, సంపత్ రెడ్డి, కాంతల కొండల్ రెడ్డి, గట్టయ్య, రాజమల్లు, అజయ్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్, ఎంపీడీవో ను సన్మానించిన బక్కి వెంకటయ్య.



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి 01(తెలంగాణ పత్రిక):అక్బరుపేట–భూంపల్లి మండలం నూతన తహసిల్దార్, ఎంపీడీవో లుగా బాధ్యతలు చేపట్టిన మల్లికార్జున్ రెడ్డి, జైపాల్ రెడ్డి లను శనివారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేశారు. ఈ కార్యక్రమంలో అక్బర్ పేట మాజి సర్పంచ్ స్వరూప–బుచ్చయ్య, అక్బరుపేట భూంపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రవి, దుబ్బాక పిఎసిఎస్ చైర్మన్ కైలాసం, జన్నారెడ్డి, భూంపల్లి మాజీ ఉపసర్పంచ్ వడ్ల ప్రభాకర్, వడ్ల బాలచారి, చిట్టాపూర్ మాజీ సర్పంచ్ పోతనక రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక): ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా వివిధ పార్టీలకు చెందిన ప్రతి ఒక్కరు పాటించాలని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కార్యలయాల సముదాయం లోని కాన్ఫరెన్స్ హల్ కరీంనగర్–అదిలాబాద్–నిజామాబాద్–మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ, ఉపాధ్యాయ నియోజకవర్గ మరియు వరంగల్–ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎలక్షన్ సంబంధిత ప్రక్రియలో భాగంగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమిద్ సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా కరీంనగర్–అదిలాబాద్–నిజామాబాద్–మెదక్ పట్టభద్రుల నియోజకవర్గ, ఉపాధ్యాయ నియోజకవర్గ మరియు వరంగల్–ఖమ్మం–నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎలక్షన్ నిర్వహణకు షెడ్యూల్ విడుదల చేసిందని తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున వివిద రాజకీయ పార్టీలు ఈసిఐ సూచించిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎలక్షన్ లాగానే ఈ ఎమ్మెల్సీ ఎలక్షన్లు ఉంటాయనే అభిప్రాయాన్ని తుడిచిపెట్టి ఎమ్మెల్సీ ఎలక్షన్ ప్రక్రియ భిన్నమైన పద్ధతిలో ఉంటుంది కావున మార్గదర్శకాలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చెయ్యడం, వివిధ ఫంక్షన్ల పేరుతో పార్టీల మీటింగ్ పెట్టడం, ఓటర్లను దూరాభారం కోరకు పోలింగ్ స్టేషన్ వరకు తీసుకురావడం మరియు పట్టభద్రుల, ఉపాధ్యాయుల కోసం పాఠశాలల్లో ప్రచారం చేయడం వంటివి జరగకుండా చూసుకోవాలని రాజకీయ పార్టీ ప్రతినిధులకు సూచించారు.



# పుల్లూరు జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే హరీశ్ రావు



సిద్దిపేట, ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో జరుగుతున్న జాతర చివరి రోజు అయిన శనివారం ఉత్సవాల్లో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన సుదర్శన నరసింహా మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుల్లూరు బండ జాతరఘనంగా జరిగిందని, పుల్లూరు నరసింహా స్వామి గొప్ప మహిమాన్వితుడని, పుల్లూరు బండ వేలాది భక్తులు దర్శనంతో పునీతులయ్యారని అన్నారు. పుల్లూరు నరసింహా క్షేత్రాన్ని సుమారు రూ.4కోట్లతో పలు అభివృద్ధి చేశామన్నారు. పుల్లూరు బండ స్వయంభూ లక్ష్మీ నరసింహా స్వామి క్షేత్రం చాలా గొప్పదని.. ఇక్కడ నరసింహా స్వామి స్వయంగా వెలిశాడని చెప్పారు. బండపైకి వాహనాలు వెళ్లడం కోసం రూ.35 లక్షలతో సీ సీ రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. రూ.35 లక్షల టీటీడీ నిధులతో దేవాలయాన్ని పునరుద్దరించినట్లు తెలిపారు. రూ.10 లక్షలతో దేవాలయం చుట్టూ షెడ్ నిర్మించామన్నారు. బండపై మంచినీటి సమస్యను శాశ్వతంగా దూరం చేయడం కోసం రూ.80 లక్షలతో మిషన్ భగీరథ పథకంలో 1.20 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన మంచినీటి ట్యాంకును నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. రూ.50 లక్షలతో బండపై కళ్యాణ మండపం, సుమారు రూ.20 లక్షలతో సుడా పార్క్, రూ.8 లక్షల రూపాయలతో మినీ ట్యాంకు లు, పైప్ లైన్లు, భక్తుల కోసం నల్లాలు ఏర్పాటు చేశామని చెప్పారు. బండపైకి సీసీ రోడ్డు పక్కన రూ.10 లక్షలతో విద్యుత్ స్థంబాలు, పుల్లూరు గ్రామ స్టేజీ వద్ద రూ.15 లక్షలతో దేవాలయ స్వాగత తోరణం కమాన్ నిర్మించినట్లు తెలిపారు. మరో రూ.50 లక్షలు మంజూరు అయ్యాయని.., ఈ నిధులతో దేవాలయానికి వచ్చే భక్తుల సౌకర్యం కోసం ధర్మ శాలలు నిర్మిస్తామన్నారు. మరికొన్ని ధర్మ సత్రాల మానం కోసం టీటీడీకి ప్రతిపాదనలు పంపామని చెప్పారు. భవిష్యత్ లో మరిన్ని నిధులు కేటాయించి దేవాలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తామన్నారు. పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటకంగా ఆధ్యాత్మికంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో దాదాపు రూ.70కోట్లతో ఆలయాల అభివృద్ధి చేసినట్లు చెప్పారు. శతాబ్దాల కాలం నాటి ఆలయాలకు దశాబ్ద కాలం లోనే పూర్వ వైభవాన్ని తెచ్చామని అన్నారు. గత ప్రభుత్వంలో సిద్దిపేట నియోజకవర్గంలో 15 దేవాలయాల కు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, ప్రస్తుత ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదని,



మంజూరు అయిన వాటి పనులు ప్రారంభించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క దేవాలయానికి కూడా నిధులు మంజూరు చేయలేదన్నారు. పుల్లూరు జాతరకు వచ్చే భక్తులకు ఎంత తిప్పలు ఉండేది... ఒక బండి పోతే ఇంకో బండి పోవచ్చే పరిస్థితి లేకుంటే... తాను ఎన్నో సార్లు ట్రాఫిక్ లో ఇరుక్కు పోయిన... రోడ్డును రెండు వరుసలుగా విస్తరణ చేసామన్నారు. పుల్లూరు గ్రామం నుండి.. బండ కింద నుండే రింగ్ రోడ్డు పోతుందని చెప్పారు. కాళేశ్వరం జాలాలతో స్వామి పాదాలు కడుగుతా అని చెప్పాను. స్వామి దయతో కాళేశ్వరం ప్రాజెక్టుతో పుల్లూరు బండ కింద నుండే స్వామి పాదాల చెంత నుండే రంగనాయక సాగర్ ద్వారా గోదావరి జలాలు పరవళ్లు తొక్కుతున్నాయి అని పేర్కొన్నారు. కాలంతో పని లేదు.. ఎల్ల కాలం నీళ్లు వస్తూనే ఉంటాయన్నారు. ప్రభుత్వం ఉన్నప్పుడు అయినా ప్రభుత్వం లేనప్పుడు అయినా ఈ ఆలయాన్ని అభివృద్ధి చేసింది... చేసేది తామేనని చెప్పారు.

## శ్రీ చైతన్య స్కూల్ పైన చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

సిద్ధిపేట, ఫిబ్రవరి01(తెలంగాణ పత్రిక):సిద్ధిపేట జిల్లా కేంద్రంలో ముందస్తు అడ్మిషన్ లు చేస్తున్న శ్రీ చైతన్య, నారాయణ, ఇతర స్కూళ్ల పైన చర్యలు తీసుకోవాలని శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొండం సంజీవ్ కుమార్ అన్నారు.ఈ సందర్భం గా సంజీవ్ కుమార్ మాట్లాడు తూ విద్యా సంవత్సరం ముగియక ముందే ముందస్తు అడ్మిషన్ చేస్తు పేద విద్యార్థుల కుటుంబాల దగ్గరికి వెళ్లి వసంత పంచమి పేరిటా అడ్మిషన్ చేస్తే అడ్మిషన్ 50% మాఫీ అవుతుందని చెప్పి విద్యార్థుల, తల్లిదండ్రులను మభ్య పెడుతున్నారన్నారు. గతంలో ఎంఈఓ దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి చర్యలు లేవనీ నవంబర్ నెలలో నారాయణ స్కూల్ అడ్మిషన్ మొదలుపెట్టిందని చెప్పిన చర్యలు తీసుకోకుండా ఎంఈఓ కార్యాలయంకు పరిమితమవుతున్నారన్నారు.ముందస్తు అడ్మిషన్లు ఆపకుంటే పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షున్ని కలిసిన యువజన జిల్లా ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్



నంగునూరు, ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివను సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సాదుల పవన్ కుమార్‌మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో ఆయన నివాసంలో శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. నంగునూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాల్లోకి వెళ్లి వివరించడం జరుగుతుందని అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ. అసెంబ్లీ ప్రెసిడెంట్ వాహబ్, సాదుల సాయిప్రతాప్, బబ్బు, అజ్మత్ , రషీద్, సందీప్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పత్రిక సమాజానికి అవసరం వన్ టౌన్ ఎస్ఐ.సైదిరెడ్డి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 01:తెలంగాణ పత్రిక సమాజానికి అవసరమని మిర్యాలగూడ వన్ టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి అన్నారు. స్టేషన్లో 2025 తెలంగాణ పత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రిక అభివృద్ధిని కోరుకోవడం అంటే మన అభివృద్ధిని, సామాజిక అభివృద్ధిని కోరుకోవడమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పత్రిక రిపోర్టర్ భరత్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కలిసిన విజేత డిగ్రీ కళాశాల అధ్యాపకులు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 1:నల్గొండ జిల్లా మిర్యాలగూడ విజేత డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ తెడ్ల ధనుంజయ ఆదేశాలనుసారం డిగ్రీ కళాశాల అధ్యాపకులు శనివారం హైదరాబాద్ లో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను కలిసి బొకే అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్ షిప్ లు కోట్లాది రూపాయలు బకాయిలు ప్రభుత్వం ఉందని, ప్రశ్నార్థం మారిన డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యాలను దృష్టిలో ఉంచుకొని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాలని అధ్యాపకులు కోదండరాం దృష్టికి తీసుకెళ్లారు. కలిసిన వారిలో మిర్యాలగూడ విజేత డిగ్రీ కళాశాల అధ్యాపకులు నాగయ్య, దుర్గయ్య, హరి, బాలాజీ, తదితరులున్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సైబర్ క్రైమ్ షీటీం పై అవగాహన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డబ్ల్యూ సి తో పాటు ఐసీసీ కోఆర్డినేటర్ వి. వాణి ఆధ్వర్యంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం ప్రభాకర్ అధ్యక్షతన స్థానిక పోలీస్ డిపార్ట్మెంట్ కి చెందిన యు సాయి కిరణ్ మరియు బి శిరీష సైబర్ క్రైమ్ షీటీం ల గురించి వివరించారు సాయి కిరణ్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో భారతీయ యువత ఏరకంగా సైబర్ క్రైమ్ కి గురవుతున్నారో దాని బారి నుండి ఎలా తప్పించుకోవాలో చాలా క్షుణ్ణంగా వివరించారు. ఎవరైనా సైబర్ ప్రాడు కి గురైనట్లయితే 1930కి కాల్ చేసినట్టు ఐతే కేవలం గంటలోపే నష్టం జరగకుండా తిరిగి రికవర్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు విద్యార్థులంతా ఆన్లైన్ బెట్టింగులు, ఆన్లైన్ గేమ్ లకు పాల్పడి మోసపోవద్దని సందేశాన్ని ఇచ్చారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శిరీష మాట్లాడుతూ మహిళలకు సోషల్ మీడియాలో తమ కుటుంబ సభ్యులకు సంబంధించిన ఫోటోలు షేర్ చేయకూడదని, అపరిచిత వ్యక్తుల నుండి ఫోన్ కాల్ వస్తే వారితో మాట్లాడకూడదని ఎవరితో ఏమైనా సమస్యలు ఉంటే తమకు తెలియజేస్తే వారి పేరును గోప్యంగా ఉంచి వారి సమస్యను పరిష్కరిస్తామని అత్యవసర సమస్య ఉంటే షీటీం నంబర్ 8712656425 నెంబర్ కాల్ చేయమని తెలియజేశారు వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్ వారి ఇచ్చినటువంటి సందేశాన్ని సైబర్ క్రైమ్ బారిన పడకుండా చూసుకోవాలని వివరించారు. మహిళలకు ఏమైనా సమస్య వస్తే పైన ఉన్న నెంబర్ కి కాల్ చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో %చీూా% ఎన్ ఎస్ ఎస్ పిఓ పాక ధర్మపురి ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఆంజనేయులు, టాస్క్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రవణ్, డాక్టర్ ఆదివిష్ణు, డాక్టర్ బిక్షమయ్య, మనోహర్, శ్రీనివాస్, సుచరణ్, జగన్నాథం, మహేష్, శైలజా దీపికా, భార్గవి తదితర అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## ఢిల్లీ, బీహార్ రాష్ట్రాలకోసమే 2025-26 కేంద్ర బడ్జేట్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, ఫిబ్రవరి 01, (తెలంగాణ పత్రిక):దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్ దేశమంటే ఎన్నికలు.. ఎన్నికలున్న రాష్ట్రాలు.. అన్నట్టు రాజకీయ ప్రయోజనాల మేరకు బడ్జెట్ ప్రవేశపెట్టడం బాధాకరమని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి పేర్కొన్నారు. శనివారం ఆయన గజ్వేల్ లో విలేకరులకు మాట్లాడుతూ 2024 బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ కి ఇప్పుడు ఎన్నికలున్న రాష్ట్రాలు ఢిల్లీ, బీహార్ రాష్ట్రాలకు ఎక్కువ ప్రదాన్యత ఇచ్చి ఎదావిదిగా తెలంగాణకు ప్రదాన్యత ఇవ్వకపోవడం దారుణం మన్నారు. బీజేపీ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులుండి కేంద్ర బడ్జెట్ ద్వారా నిదులు రాబట్టుకోవడంలో దారుణంగా విఫలమయ్యారని ఆరోపించారు.పలికిన జనతాదళ్ (యూ) బీహార్లో గతేడాది 26,000 కోట్ల సాయం, 2,400 మెగావాట్ల పవర్ ప్లాంట్, గయాలో పారిశ్రామిక కారిడార్, నూతన విమానాశ్రయాలు, మెడికల్ కాలేజీలు పొందారన్నారు. ఇప్పటి బడ్జెట్లో మఖాన బోర్డు, మిథిలాంచల్ వెస్టర్న్ కోసి కెనాల్, ఐఐటి పాట్నా విస్తరణ, బీహార్ గ్రిన్ ఫిల్డ్ ఎయిర్ పోర్టు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారన్నారు. కాని నమ్మి ఒట్లు వేసి గెలిపించిన తెలంగాణను మోసం చేశారని విమర్శించారు.

## మూడవ జిల్లా మహాసభ కరపత్రం ఆవిష్కరణ



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 01 రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గ్రామంలో శనివారం సుతారి కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక సంఘం మూడవ జిల్లా మహాసభ కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు మాట్లాడుతూ..కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాలలో కార్మికుల 44 చట్టాలను ఎత్తివేసి, 4 కోడ్ లుగా విభజించి కనీస వేతనాలు అమలు చేయకుండా జీఎస్టీ పేరుతో కార్మికులు అన్ని రకాలుగా వేధిస్తున్నారని,1996లో కొట్లాడితెచ్చుకుని లేబర్ కార్డుల చట్టం తంబు సిస్టం తీసుకువచ్చి కార్మికులను అన్ని రకాలగా ఇబ్బందులకు గురి చేస్తున్నారని కార్మిక సంక్షేమ నిధిలో ఉన్న డబ్బులను ఇతరాలకు వాడకుండా కార్మికులకే చెందే విధంగా చూడాలని 55 సంవత్సరాలు నిండిన భవననిర్మాణ కార్మికులకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని పెండ్లికి 1లక్ష, డెలివరీ 50 వేలు, సహజ మరణానికి 5 లక్షలు, ఆక్సిడెంట్ కి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని తంబు సిస్టం రద్దు చేయాలని పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేసి తమ న్యాయమైన కోరికలను నెరవేర్చాలని డిమాండ్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సుతారి సంఘం నాయకులు వెంకటేశం, బాలయ్య, రవి తదితర కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మహిళా శక్తి క్యాంటీన్ సందర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం





గంగాధర ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక) :గంగాధర మండల కేంద్రంలోని ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శనివారం సందర్శించిక్యాంటీన్లో అందజేస్తున్న సేవలను గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.కలిసి క్యాంటీన్లో భోజనం చేశారు.మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలని మహిళలకు సూచించారు. స్వశక్తిపై ఎదగాలనుకునే మహిళలకు ప్రభుత్వం చేయూతనందిస్తోందని తెలిపారు. స్వశక్తి క్యాంటీన్ ను ప్రారంభించి ఆదర్శంగా నిలిచిన క్యాంటీన్ నిర్వాహకులను అభినందించారు.

## 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి ఉచితంగా మధుమేహ (షుగర్) పరీక్షలు



తెలంగాణ పత్రిక పానుగల్ మండలం ప్రతినిధి పాన్ గల్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని అన్ని సబ్ సెంటర్స్ పరిధిలో 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి మధుమేహ (షుగర్) పరీక్షలు నిర్వహించాలని మండల వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్ తెలియజేశారు. పాన్ గల్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎం లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆరోగ్యంపై మధుమేహ ప్రభావం గురించి అవగాహన పెంచడానికి మధుమేహం నివారణ, రోగ నిర్ధారణ చికిత్సను బలోపేతం చేసే అవకాశాలను తెలుసుకోవడానికి ఇది ఒక చక్కని అవకాశం అన్నారు. మధుమేహ వ్యాధి లక్షణాలు: తరచుగా మూత్ర విసర్జన, అధిక దాహము, విపరీతమైన ఆకలి, వివరించలేని బరువు తగ్గడం,అలసట, అస్పష్టమైన దృష్టి, తరచుగా వచ్చే అంటూ వ్యాధులు, జలదరింపు లేదా తిమ్మిరి, ఊబకాయము, అనారోగ్య ఆహారము, వయస్సు, వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించు కోవాలన్నారు.

## అట్టహాసంగా మార్కండేయ జయంతి వేడుకలు..

హుజురాబాద్ ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక) హుజురాబాద్ మండలం కందుగుల గ్రామ మార్కండేయ దేవాలయంలో భక్త మార్కండేయ జయంతి వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. శనివారం వేకువ జామునే వేద బ్రాహ్మణులచే అభిషేక కార్యక్రమాలు దేవాలయంలో మొదలయ్యాయి. అనంతరం నవగ్రహ పూజ, పంచోపచార పూజ, హోమ కార్యక్రమాలు చేపట్టారు.మధ్యాహ్న సమయములో అన్నదాన కార్యక్రమం నిర్వహించగా, భక్తులతో పాటు గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై అన్నప్రసాదం స్వీకరించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు భక్తులు, గ్రామప్రజలు అధికసంఖ్యలో పాల్గొని.. విజయవంతం చేశారు. శనివారం సాయంత్రం మార్కండేయ శోభ యాత్ర గ్రామమంతా వైభవోపేతంగా జరిగింది. గ్రామ ప్రజలందరూ, మహిళలు, చిన్నారులు మంగళ హారతులతో కొబ్బరికాయలతో స్వామివారికి ఘన స్వాగతం పలికారు.ఈ పండుగ కార్యక్రమంను ఆలయ చైర్మన్ అక్కేపల్లి జనార్దన్, ఇప్పలపల్లి రాజమౌళి, తలకొక్కుల వెంకటస్వామి, ఇప్పలపల్లి శ్రీనివాస్, కుస్మా రవి, అక్కేపల్లి దుర్గయ్య, యువకులు ప్రదీప్, శ్రీకాంత్, అరవింద్, అనిల్, శివ, రామకృష్ణ, వెంకటేశ్ తదితరులు చేపట్టారు.



# సంవత్సరాలు గడుస్తున్న కాలువ తవ్వకం పూర్తికాలేదు

## -సిద్ధన్నపేట కాలువ త్వరితగతన పూర్తిచేసి సాగునీరు అందించాలని కోరుతూ రైతుల రాస్తారోకో.....



నంగునూరు, ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక):గత ప్రభుత్వ హయాంలో మంజూరైన రంగనాయకసాగర్ కుడి కాలువ నుండి సిద్ధన్నపేట పిల్ల కాలువ తవ్వకాలు అధికార నిర్లక్ష్యంతో మధ్యలోనే నిలిచిపోయాయని దీనితో తమ గ్రామానికి సాగునీరు రావడం లేదని కాల్వ పనులు పూర్తిచేసి సాగు నీటిని విడుదల చేయాలని కోరుతూ సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం సిద్ధన్నపేట స్టేజి వద్ద నంగునూరు-సిద్దిపేట రహదారిపై సిద్ధన్నపేట రైతులు శనివారం బైఠాయించి, రాస్తారోకో చేపట్టారు. ఎండలు మొదలై నీళ్లు చాలక వేసిన వరి పంటలు చేతికందే సమయంలో ఎండిపోయే ప్రమాదం ఉందని, తక్షణమే రంగనాయక సాగర్ కుడి కాలువ ద్వారా సిద్ధన్నపేట గ్రామానికి వచ్చే పిల్ల కాలువ పనులు త్వరితగతిన పూర్తి చేసి నీటిని విడుదల చేయాలని రైతులు డిమాండ్ చేశారు. రైతులు కొలుపుల ఆంజనేయులు, బంక మహిపాల్, బొల్లు తిరుపతి, గౌరబోయిన సిద్దయ్య, వస్తాదుల బాబురావు, బెదురు కైలాష్, బండి ప్రశాంత్, బెదురు మల్లేశం, దేవులపల్లి రమేష్, బొల్లు భోపాల్, అనరాజుల బాలయ్యలు మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సిద్దన్నపేటలోని ఇప్పల చెరువులోకి రంగనాయక సాగర్ ద్వారా సాగు నీరు అందించేందుకు కాలువ తవ్వకం చేపట్టారని, కాలువ తవ్వకం పూర్తి కాకపోవడంతో గ్రామానికి సాగు నీరు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం కూడా ఇదే సమయంలో ధర్నా చేశామని, సంవత్సర కాలం నుండి ఇరిగేషన్ అధికారులు కాలువ తవ్వకం పూర్తి చేస్తామని చెబుతున్నారే తప్ప పూర్తి చేయలేక పోతున్నారని మండిపడ్డారు. కాలువ మధ్యలో బండరాయి వచ్చిందని దానిని తీసేందుకు పోలీసులు అనుమతి ఇవ్వడం లేదని ఇరిగేషన్ అధికారులు నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామంలోని పిల్ల కాలువలు పూర్తి చేసి రంగనాయక సాగర్ జలాలను తక్షణమే విడుదల చేసి పంటలను కాపాడాలని రైతులు డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న రాజగోపాలపేట పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరిగేషన్ డిఈఈ చంద్రశేఖర్ కు ఫోన్ చేసి రైతులతో మాట్లాడించారు. కాలువలో బండరాయి ఉందని, పది రోజుల్లో పనులు పూర్తి చేసి నీటిని విడుదల చేస్తామని నీటిపారుదల శాఖ డీఈఈ చంద్రశేఖర్ రైతులకు ఫోన్ ద్వారా హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకోను విరమించారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## ప్రైవేటు స్కూల్ బస్సు తలపై ఎక్కి వ్యక్తి మృతి



తెలంగాణ పత్రిక ఖమ్మం/ వైరా ఫిబ్రవరి 1వైరా మున్సిపాలిటీలోని స్థానిక పోలీస్ స్టేషన్ వెనుక రోడ్డు ప్రక్కన నిద్రిస్తున్న వ్యక్తి తలపై ఓ ప్రైవేటు బస్సు ఎక్కడుందో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన వైరాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి . ఖమ్మం జిల్లా వైరా మండలం దాచాపురం గ్రామానికి చెందిన మోదుగు రవి (40) తన గ్రామం నుండి ఉదయాన్నే వైరా చేరుకొని వైరాలోని తన పనులను ముగించుకొని వెళుతున్న క్రమంలో నిద్ర వచ్చింది. ఈ క్రమంలో పోలీస్ స్టేషన్ వెనుక భాగంలో ఓ ప్రైవేటు బస్సు అక్కడ నిలిపారు. బస్సు కింద నీడ ఉందని నిద్రించుచున్నాడు. ప్రైవేటు బస్సు డ్రైవర్ రవి నిద్రిస్తున్నది గమనించకుండా బస్సు ని డ్రైవింగ్ చేశాడు. ఈ క్రమంలో వెనక నిద్రిస్తున్న రవి పై తల నుండి బస్సు వెళ్ళటంతో తల నుజ్జు నుజ్జు కావడంతో రవి మృతి చెందాడు. సంఘటన స్థలానికి సీఐ సాగర్ చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.మృతునికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. రవి మృతి చెందడంతో ఆ గ్రామంలో విషాదఛాయలో అలుముకున్నాయి.

## ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం



నేరేడుచర్ల (సూర్యాపేట జిల్లా) తెలంగాణ పత్రిక ప్రతినిధి:–ఫిబ్రవరి 1 పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం అదనపు తరగతుల సమయంలో అల్పాహారం అందించడానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో నేటి నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల పదవ తరగతి విద్యార్థులకు ఉదయం సాయంత్రం అదనపు తరగతుల సమయంలో అల్పాహారం అందించి కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మరియు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అల్పాహారం పంపిణీ కార్యక్రమం ప్రభావవంతమైన కార్యక్రమం అని, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పేద వర్గాలకు చెందిన విద్యార్థులు అదనపు తరగతులకు ఉదయం ఇంటివద్ద తినకుండానే హాజరగు పరిస్థితి ఉందని గతంలో దాతలసహకారంతో ఇట్టి అల్పహార పంపిణీ కార్యక్రమాలు నిర్వహించిన చోట విద్యార్థుల హాజరు శాతం కూడా పెరిగి మంచి ఫలితా లు వచ్చాయని ఏకాగ్రత కుదిరి విద్యార్థులు ఇట్టి కార్యక్రమం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించే అవకాశం ఉందని, విద్యార్థులు ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని చక్కగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిబ్బంది పాల్గొన్నారు.

## మిర్యాలగూడ 1వ,పట్టణ బిజెపి అధ్యక్షుడిగా బంటు గిరి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 1: నల్లగొండ జిల్లా మిర్యాలగూడ బిజెపి ఒకటవ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన బంటుగిరి సందర్భంగా ముదిరాజు బంధువులు , బిసి సంఘం నాయకులు మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్ లో ఘనంగా వారికి కాలువాలతో సన్మానించి పూలదండలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కోల సైదులు ముదిరాజ్ మాట్లాడుతూ బీసీలు ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ బీసీలంతా రాజ్యాధికార దిశగా పయనించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.అలాగే మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కోల సైదులు,బంటు లక్ష్మీనారాయణ,లింగంపల్లి చిరంజీవి,బంటు సైదులు,కోల వెంకన్న,బంటు వెంకన్న,దాసరాజ్ జయరాజ్,నక్క బిక్షం,బంటు చిన్న కట్ల లక్షణ్ బాబు,నక్క వెంకన్న,నక్క శంకర్,బంటు పృధ్వి,నక్క వెంకన్నతో పాటుగా పాల్గొన్నారు.

## ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 1రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రం లో శ్రీ భక్త మార్కండేయ దేవాలయం లో శనివారం రోజున శ్రీ మార్కండేయ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి పద్మశాలి కుల భాంధవులు ఉదయం అభిషేకం, అర్చన, పుష్పాలంకరణ సేవలు నిర్వహించారు. ఈ వేడుకలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పద్మశాలి సంఘం నాయకులు యెల్లె బాలకృష్ణ, యెల్లె దేవేందర్, శ్రీగాధ గణేష్, యెల్లె దేవేందర్, ఇప్పకాయల దేవయ్య, దేవసాని రమేష్, తుమ్మ రామచంద్రం, అన్నం నరేష్, గంగుల సత్యనారాయణ, యెల్లె గోపి, యెల్లె బంటి, ఇప్పకాయల దేవేందర్ తో పాటు కుల బాంధవుల తో ఇతరులు పాల్గొన్నారు.



# ఆధార్ నంబర్ ఉందా.. అయితే డబ్బులు విత్‌డ్రా చాలా ఈజీ!



ప్రస్తుతం వినియోగదారులు నగదు కంటే డిజిటల్ లావాదేవీలను ఎక్కువగా ఇష్టపడుతున్నారు. అయితే మనకు నగదు అవసరమయ్యే సందర్భాలు చాలా ఉన్నాయి. సాధారణంగాతక్షణమే నగదు విత్‌డ్రా చేయడానికి ఉపయోగిస్తారు. కానీ డబ్బును విత్‌డ్రా చేసుకోవడానికి చాలా సులభమైన మార్గం కూడా ఉంది. మీరు మీ ఆధార్ కార్డు ద్వారా ఈ నగదు విత్‌డ్రా చేయవచ్చు. అంటే నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వినియోగదారులకు(ఆధార్ ఎనేబుల్డ్ పేమెంట్ సిస్టమ్)ని అందిస్తోంది. ఈ సేవ వినియోగదారులు ఆధార్ కార్డ్ నంబర్, బయోమెట్రిక్‌తో బ్యాంకింగ్ సంబంధిత పనిని చేయడానికి అనుమతిస్తుంది. మైక్రో–ఎటిఎమ్‌లో క్యాష్ విత్‌డ్రా, బ్యాలెన్స్ విచారణ, నిధుల బదిలీ కోసం దీనిని ఉపయోగించవచ్చు. ఆధార్ కార్డ్ నుండి నగదు విత్‌డ్రా చేయడానికి మీ ఆధార్ నంబర్‌ను బ్యాంక్ ఖాతాకు లింక్ చేయడం చాలా ముఖ్యం. మీ ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా లింక్ చేసుంటే ఈ స్టెప్స్ పాటించండి. అనుసరించండి:– 1 ఆధార్‌కి మద్దతిచ్చే బ్యాంకింగ్ ఏజెంట్ లేదా మైక్రో–ని సందర్శించండి. ఇవి సాధారణంగా గ్రామీణ ప్రాంతాలు, బ్యాంకింగ్ అవుట్‌లెట్‌లు లేదా మొబైల్ బ్యాంకింగ్ సేవలలో కనిపిస్తాయి. 2 మైక్రోమీ 12 అంకెల ఆధార్ నంబర్‌ను నమోదు చేయండి. 3 ఫింగర్ ప్రింట్ స్కానర్ సహాయంతో బయోమెట్రిక్ ధృవీకరణ ప్రక్రియను పూర్తి చేయండి. అథెంటిఫికేషన్ విజయవంతం కావాలంటే మీ డేటా తప్పనిసరిగా ఆధార్ కార్డ్‌తో సరిపోలాలి. 4 అథెంటిఫికేషన్తర్వాత, సిస్టమ్ మీకు అనేక ఎంపికలను చూపుతుంది. దీని నుండి 'నగదు విత్‌డ్రా' ఎంచుకోండి. 5 మీరు విత్‌డ్రా చేయాలనుకుంటున్న నగదు మొత్తాన్ని నమోదు చేయండి. ఇలా చేసిన తర్వాత, మీ లింక్ చేయబడిన బ్యాంక్ ఖాతా నుండి డబ్బు డెబిట్ అవుతుంది. మీరు డిపాజిట్ చేస్తున్న మొత్తం విత్‌డ్రా పరిమితిలోపు ఉండాలని గుర్తుంచుకోండి. 6 లావాదేవీ పూర్తయిన తర్వాత బ్యాంకింగ్ ఏజెంట్ మీకు నగదు ఇస్తారు. అంతేకాకుండా మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు లావాదేవీ పూర్తయిన మెసేజ్ కూడా అందుతుంది. 1 అధీకృత బ్యాంకింగ్ సేవలకు మాత్రమే మీ ఆధార్ నంబర్‌ను అందించండి. 2 లావాదేవీ హెచ్చరికల కోసం మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను అప్‌డేట్‌గా ఉంచండి. 3 ప్రక్రియలో ఉపయోగించిన వేలిముద్ర స్కానర్ సురక్షితంగా ఉందో లేదో చెక్ చేయండి.

# భారీగా పతనమైన బంగారం ధర.!



బంగారం ధరలు స్వల్పంగా తగ్గుముఖం పట్టాయి. నిన్నటితో పోల్చి చూస్తే బంగారం ధర 300 రూపాయలు తగ్గింది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ.77,833 పలికింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.71,363 పలికింది. గత వారం రోజులుగా బంగారం ధరలు తీవ్రంగా హెచ్చుతగ్గులకు గురవుతున్నాయి. ఈ నేపథ్యంలో పసిడి ప్రియులు బంగారం కొనుగోలు చేసేందుకు ఆందోళన చెందుతున్నారు. ఇదిలా ఉంటే గడచిన 3 నెలల్లో చూసినట్లయితే బంగారం ధర దాదాపు జూలై చివరి వారంలో బంగారం ధర 67 వేల రూపాయలు మాత్రమే ఉంది. బడ్జెట్ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం దిగుమతి సుంకం తగ్గించడంతో బంగారం ధరలు ఒక్కసారిగా పతనం అయ్యాయి. కానీ అక్కడ నుంచి వేగంగా బంగారం ధర పుంజుకొని నేడు ఏకంగా 78 వేల రూపాయల ఎగువన రికార్డు ధరను నమోదు చేశాయి. ప్రస్తుతం రికార్డు ధర సమీపంలో బంగారం ధర ట్రేడ్ అవుతోంది. బంగారం ధరలు భవిష్యత్తులో తగ్గుతాయా లేక పెరుగుతాయా అనే సందేహం చాలా మందిలో కలుగుతోంది. ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితులు చూస్తే బంగారం ధరలు ఇప్పట్లో తగ్గే అవకాశం కనిపించడం లేదు అమెరికా వంటి దేశాల్లో ఆర్థిక సంక్షోభం పొంచి ఉంది. ఇజ్రాయిల్ ఇరాన్ మధ్య యుద్ధం ఈ ఆందోళనలను మరింత ఉధృతం చేసింది. దీంతో బంగారం ధరలు భారీగా పెరిగే అవకాశం కనిపిస్తోంది. పసిడి ధరలు భారీగా పెరిగినట్లు అయితే బంగారు ఆభరణాలు కొనుగోలు చేసే వారికి ఇబ్బందులు తలెత్తుతాయి. అయితే పసిడి ధరలు భవిష్యత్తులో కొంచెం కరెక్షన్?కు లోనయ్యే ఉందని స్వల్పంగా హెచ్చుతగ్గులకు గురవుతుందని సూచిస్తున్నారు. అయితే ఇది స్వల్పకాలికమే గాని దీర్ఘకాలికంగా కాదని చెప్తున్నారు. ఇక బంగారంలో పెట్టుబడి పెట్టి లాభాలను పొందాలి అనుకునేవారు కేంద్ర ప్రభుత్వం జారీ చేసే సావరిన్ గోల్డ్ బాండ్లలో ఇన్వెస్ట్ చేస్తే చాలా మంచిదని సూచిస్తున్నారు.

# కళ్లు చెదిరే లాభాలు.. పేపర్ బ్యాగ్ తయారీతో భారీగా ఆదాయాలు



రోజులు మారుతున్నాయి, మారిన కాలానికి అనుగుణంగా వ్యాపార ఆలోచనల్లోనూ మార్పులు వస్తున్నాయి. మార్కెట్ అవసరాలతో పాటు, మార్కెట్లో ట్రెండీ బిజినెస్‌ను స్టార్ట్ చేయడం వల్ల భారీగా లాభాలు ఆర్జించవచ్చు. ప్రస్తుతం ప్రభుత్వాలు ప్లాస్టిక్స్ వినియోగాన్ని భారీగా తగ్గిస్తున్నాయి. ఇందులో భాగంగానే ప్లాస్టిక్ కవర్స్‌పై నిషేధం విధించారు. ఈ క్రమంలోనే పేపర్ బ్యాగ్‌లకు డిమాండ్ పెరుగుతోంది. చిన్న చిన్న దుకాణాలు మొదలు, పెద్ద పెద్ద షాపుల వరకు పేపర్ బ్యాగులను ఉపయోగిస్తున్నారు. ఈ పేపర్ బ్యాగుల తయారీ వ్యాపారాన్ని ప్రారంభిస్తే మంచి లాభాలు ఆర్జించవచ్చు. ఇంతకీ పేపర్ బ్యాగ్‌ల తయారీకి ఎంత ఖర్చు అవుతుంది.? లాభాలు ఎలా ఉంటాయన్న వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. సాధారణంగా పేపర్ బ్యాగ్ తయారీ పరిశ్రమను ప్రారంభించాలంటే ముఖ్యంగా మూడు మిషన్స్ కావాలి. వీటిలో ఒకటి.. పేపేర్ బ్యాగ్ మేకింగ్ మిషన్. ఇందులో విత్ ప్రింట్ కూడా ఉంటుంది. కస్టమర్స్ అవసరాలకు అనుగుణంగా ప్రింట్ చేయొచ్చు. ఈ మిషిన్స్ ప్రారంభ ధర రూ. 3 లక్షల నుంచి మొదలవుతుంది. క్రేజింగ్ మిషన్, హైలెట్ పంచ్ మిషన్ అవసరపడుతుంది. ఇక పేపర్ బ్యాగ్‌ల తయారీకి కొంతమేర స్థలం కావాల్సి ఉంటుంది. 3 ఫేజ్ విద్యుత్ లైన్‌ను తీసుకోవాల్సి ఉంటుంది. బ్యాగులను తయారు చేసిన తర్వాత మీరే సొంతంగా బ్రాండింగ్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్‌లో కూడా విక్రయించవచ్చు.

ఇక లాభాల విషయానికొస్తే.. ఒక కేజీ పేపర్ బ్యాగుల తయారీకి రూ. 30 నుంచి రూ. 35 వరకు ఖర్చవుతుంది. వీటిని రూ. 60 వరకు అమ్ముకోవచ్చు. అంటే కిలో పేపర్ బ్యాగులను విక్రయిస్తే కనీసం రూ. 30 లాభం ఆర్జించవచ్చు. ఈ మిషిన్స్ సహాయంతో రోజుకు 700 కిలోల పేపర్ బ్యాగులను తయారు చేయవచ్చు. అంటే రోజుకు రూ. 18,000 వరకు ఆదాయం పొందొచ్చు.

# సామాన్యుడి జీవనం అస్తవ్యస్థం..!



న్యూఢిల్లీ : విజృంభిస్తున్న ద్రవ్యోల్బణంతో సామాన్యుడి జీవనం అస్తవ్యస్థమైపోతున్నది. గత నెల అటు రిటైల్, ఇటు టోకు ద్రవ్యోల్బణం రెండూ పెరిగాయి మరి. సెప్టెంబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత చిల్లర ద్రవ్యోల్బణం 9 నెలల గరిష్ఠాన్ని తాకుతూ 5.49 శాతంగా నమోదైంది. గత ఏడాది డిసెంబర్ (5.69 శాతం) తర్వాత ఇదే అత్యధికం కావడం గమనార్హం. ఇక అంతకుముందు నెల ఆగస్టులో ఇది 3.65 శాతంగానే ఉన్నది. కానీ నెల రోజుల్లో దాదాపు 2 శాతం ఎగిసింది. నిరుడు సెప్టెంబర్‌లో 5.02 శాతంగా ఉన్నది. ఈ మేరకు సోమవారం కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. హోల్‌సేల్ ద్రవ్యోల్బణం (డబ్ల్యూపీఐ) కూడా పైపైకే వెళ్తున్నది. గత నెల 1.84 శాతంగా నమోదైంది. ఆహారోత్పత్తులు ప్రధానంగా కూరగాయల ప్రభావం దీనిపైనా కనిపించింది. ఆగస్టులో ఇది 1.31 శాతంగానే ఉన్నా.. నిరుడు సెప్టెంబర్‌లోనైతే మైనస్ 0.07 శాతంగా ఉండటం గమనార్హం. కాగా, దేశంలో నెలకొన్న వాతావరణ పరిస్థితులు కూడా ద్రవ్యోల్బణం పెరుగుదలకు కారణమవుతున్నాయని ఎన్‌ఎస్‌వో చెప్తున్నది. అలాగే నిరుడు సెప్టెంబర్‌లో తక్కువగా ఉండటం వల్ల కూడా ఈసారి ఎక్కువైందనుకోవాల్సి వస్తున్నదని అంటున్నది. వచ్చే ద్రవ్యసమీక్షల్లో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) వడ్డీరేట్లను తగ్గిస్తుందనుకుంటే ఈ ద్రవ్యోల్బణం గణాంకాలు ఆ అంచనాలకు గండి కొట్టాయనిపిస్తున్నది. సుదీర్ఘకాలం తర్వాత ఇటీవలి ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ తమ పాలసీ వైఖరిని మార్చుకున్న విషయం తెలిసిందే. ఇన్నాళ్లూ హాకిష్ పాలసీ (అధిక వడ్డీరేట్ల విధానం)ని అవలంభించిన సెంట్రల్ బ్యాంక్.. ఇకపై తటస్థ వైఖరి (న్యూట్రల్ పాలసీ)కి మారింది. దీంతో రెపోరేటు తగ్గుతుందన్న సంకేతాలు వచ్చాయి. అయితే ఇప్పుడు రిటైల్‌తోపాటు హోల్‌సేల్ ద్రవ్యోల్బణాలు ఎగిసిపడటం ఈ ఆశలపై నీళ్లు చల్లినైట్టెంది. నిరుడు ఏప్రిల్ నుంచి రెపోరేటును 6.5 శాతం వద్దే ఆర్బీఐ కొనసాగిస్తున్నది. దీంతో వ్యక్తిగత, గృహ, వాహన తదితర రుణాలపై వడ్డీరేట్లు ఎక్కువగానే ఉంటున్నాయి. ఇది ఆయా రంగాల అమ్మకాలనూ ప్రభావితం చేస్తుండగా, దేశ ఆర్థిక వృద్ధినీ దెబ్బతీస్తున్నది. దీంతో వడ్డీరేట్లను తగ్గించాలన్న డిమాండ్లు వ్యాపార, పారిశ్రామిక వర్గాల నుంచి ఎక్కువైపోయాయి. మరి డిసెంబర్ ద్రవ్యసమీక్షలో ఆర్బీఐ నిర్ణయం ఎలా? ఉంటుందో చూడాలి. రిటైల్ ద్రవ్యోల్బణం ఇంతలా పెరిగిపోవడానికి కారణం ఎంతకీ దిగిరాని ఆహారోత్పత్తుల ధరలే. ముఖ్యంగా కూరగాయల రేట్లు తారా స్థాయిలోనే కదలాడుతుండటం ఆందోళన కలిగిస్తున్నది. జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్‌ఎస్‌వో) వివరాల ప్రకారం ఆహార ద్రవ్యోల్బణం ఈ సెప్టెంబర్‌లో 9.24 శాతానికి ఎగిసింది.



# మళ్లీ విజన్ దిశగా అడుగులు

అమరావతి, : ఏపీ సీఎం చంద్రబాబు రహదారులు, ప్రాజెక్టుల అభివృద్ధికి శ్రీకారం చుట్టనున్నారు. గత ప్రభుత్వం హయాంలో రహదారులు, ప్రాజెక్టులు నిర్లక్షానికి గుర్యాయని. వాటిని పునరుద్ధరించి జాతీయ స్థాయిలో రహదారులు, ప్రాజెక్టులను పునరుద్ధరించాలని నిర్నయానికివ వచ్చినట్లు తెలుస్తోంది. మళ్లీ విజన్ దిశగా అడుగులు వేయడం ప్రారంభించారు. నిన్న మొన్నటి వరకు అంటే సెప్టెంబరు మాసం అంతా కూడా రెండు కీలక విషయాలతోనే పాలన సరిపోయిం ది. దీంతో ప్రభుత్వం పరంగా పెద్దగా ఏమీ చేయలేకపోయారు. ఎలాంటి నిర్ణయాలు కూడా తీసుకోలేక పోయారు. సెప్టెంబరు 1 నుంచి 15 వరకు రాష్ట్రంలో వరదలు, తుఫానులతోనే కాలం గడిచిపోయింది. వీటి నుంచి ప్రజలను రక్షించడం.. సమీక్షలు.. సాయం అంటూ కాలం కరిగిపోయింది. దీనికితోడు కృష్ణానదిలో 4 ఐరన్ పడవల వ్యవహారం కూడా సర్కారుకు తలనొప్పిగా మారింది. ఈ విషయాల నుంచి కొంత బయటకు వచ్చే సమయంలో ఆ తర్వాత.. 15 రోజులు కూడా తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారం తెరమీదికి వచ్చింది. ఈ పరిణామాలతో సెప్టెంబరు మాసం అంతా కూడా గడిచి పోయింది. ఇక, ఇప్పుడు అక్టోబరు ప్రారంభం నుంచి చంద్ర బాబు రూటు మార్చేశారు. ముందుగానే నిర్దేశించుకున్న మేరకు నూతన మద్యం విధానాన్ని తీసుకువచ్చారు. అదేవిధంగా ఇప్పుడు కీలకమైన రెండు నిర్ణయాలను అమలు చేసే దిశగా అడుగులు ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా రహదారులు, ప్రాజెక్టుల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా పీ–4 పథకానికి ఆయన పచ్చ జెండా ఊపారు. దీని ప్రకారం.. పబ్లిక్–ప్రైవేట్–ప్రభుత్వం–పార్టనర్ షిప్(పీ–4) కింద రహదా రులను అభివృద్ధి చేయనున్నారు. ముఖ్యంగా స్టేట్ హైవేస్‌ను ఈ పథకం కిందే డెవలప్ చేసేందుకు మార్గనిర్దేశం చేశారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే ఆరు మాసాల్లో రోడ్లు అద్దాల్లా మెరిసేలా నిర్ణయం తీసుకున్నారు. ఇక, మరో కీలక నిర్ణయం గ్రోత్ రేట్‌ను 15 శాతానికి చేర్చడం. ప్రస్తుతం రాష్ట్ర గ్రోత్ రేట్ 7.8 శాతంగా ఉంది. అయితే.. మౌలిక వసతుల కల్పన,ఉ పాధి, విద్యారంగాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా.. ప్రజల ఆదాయ వృద్ధి రేటు తదనుగుణంగా రాష్ట్ర వృద్ధిని కూడా 15 శాతానికి పెంచేందుకు అవసరమైన నిర్ణయాలు తీసుకుంటారు. వచ్చేరెండున్నరేళ్లలో రాష్ట్ర స్థూల ఉత్పత్తులు కూడా పెంచనున్నారు. దీంతో రాష్ట్ర వృద్ధిని 15 శాతానికి పెంచాలని నిర్ణయించారు. ఈ పరిణామాలతో చంద్రబాబు తిరిగి విజన్ దిశగా అడుగులు ప్రారంభించినట్టు అయింది.

# కుటుంబానికి 'డిజిటల్' సర్వే!

కుమ్రం భీం ఆసిఫాబాద్: గుర్తింపు కోసం ఆధార్ కార్డు ఉన్నట్లే ప్రతి కుటుంబానికి ఒక డిజిటల్ కార్డు అందించేందుకు సర్కారు కసరత్తు మొదలు పెట్టింది.. ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు, కెరమెరి మండలంలోని ధనోరా గ్రామం, కాగజ్‌నగర్ మున్సిపాలిటీలోని 14వవార్డు, సిర్పూర్–టీ మండలంలోని వెంకట్రావ్‌పేట్‌లో సర్వే మొదలైంది. ఒక్కోచోట మూడు బృందాలను నియమించగా, ప్రతి రోజూ ఒక్కో బృందం 30 కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంటుంది. ఈనెల 7వ తేదీ వరకు సర్వే పూర్తి చేయాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అధికారులను ఆదేశించారు. సుమారు 15 కుటుంబాలను సర్వే చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. వ్యక్తిగత నంబరులో పూర్తి వివరాలు పొందుపరుస్తారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఇప్పటికే వివిధ రకాల గుర్తింపు కార్డులున్నా యి. ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డు ఇలా అన్ని వివరాలను కలిపి ఒక్కటే డిజిటల్ కార్డును ప్రభుత్వం జారీ చేయనున్న ది. రేషన్ కార్డు, పింఛన్‌లు, స్వయం సహాయక సంఘాల రుణాలు, రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, ఆరోగ్య శ్రీ, కంటి వెలుగు తదితర వివరాల డేటా ఇప్పటికే ప్రభుత్వం వద్ద ఉన్నందున వాటిని నిర్ధారించుకుంటారు. కుటుంబంలో ఎవరైనా మరణించి ఉంటే వారి పేరును తొలగిస్తారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు, ఇతర సేవలు డిజిటల్ కార్డు ఆధారంగానే అమలు కానునన్నాయి. ఆసిఫాబాద్ మున్సిపాలిటీలోని 3వ వార్డులో సర్వే కోసం 3 టీంలు, కెరమెరి మండవలం ధనోరాలో 2 టీంలు, కాగజ్‌నగర్ మున్సిపాటీలోని 14 వార్డులో 3 బృందాలు, సిర్పూర్(టీ) మండలం వెంకట్రావ్‌పేట్ గ్రామంలో మూడు బృందాలు సర్వే చేపట్టనున్నాయి. ఈ సర్వేలో కుటుంబ సభ్యులందరికీ కలిపి ఒక డిజిటల్ నంబరు ఇవ్వనున్నారు. అలాగే కుటుంబంలోని సభ్యులందరికీ ఒక్కొక్కరికీ ఒక్కో డిజిటల్ నంబరు కేటాయిస్తారు. వ్యక్తిగత నంబరులో పూర్తి వివరాలు పొందుపరుస్తారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారులకు ఇప్పటికే వివిధ రకాల గుర్తింపు కార్డులున్నా యి. ఆరోగ్యశ్రీ, రేషన్ కార్డు ఇలా అన్ని వివరాలను కలిపి ఒక్కటే డిజిటల్ కార్డును ప్రభు త్వం జారీ చేయనున్నది. రేషన్ కార్డు, పింఛన్‌లు, స్వయం సహాయక సంఘాల రుణాలు, రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, ఆరోగ్య శ్రీ, కంటి వెలుగు తదితర వివరాల డేటా ఇప్పటికే ప్రభుత్వం వద్ద ఉన్నందున వాటిని నిర్ధారించుకుంటారు. కుటుంబంలో ఎవరైనా మరణించి ఉంటే వారి పేరును తొలగిస్తారు. కుటుంబాలు వేరుపడినా వారి ఇళ్లలో పుట్టిన పిల్లల వివరాలను నమోదు చేసుకుంటారు. సర్వేకు వచ్చే బృందాలకు ఆధార్ కార్డుతో సహా కుటుంబ సభ్యులు వివరాలను తెలియజేయాల్సి ఉంటుంది. ఆధార్ కార్డు లేకుంటా ఇతర ఏదైనా గుర్తింపు కార్డు ఇస్తే సరిపోతుంది. ఒక వ్యక్తి రెండు కుటుంబాల్లో సభ్యులుగా ఉండకూడదని అధికారులు చెబుతున్నారు. చనిపోయిన వారి తొలగించటం, ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన వారి వివరాలు మార్పులు.. చేయడం.. కొత్తవారివి నమోదు చేయడంతో పాటు ప్రజలు అందించే కొత్త సమాచారాన్ని అప్‌డేట్ చేస్తారు.



# రాచకొండ ఐటి సెల్,ఎస్ఓటీ ఎల్ బి నగర్,ఉప్పల్ పోలీస్ స్టేషన్ కార్యాలయాలను సందర్శించిన కమిషనర్



**రంగారెడ్డి ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):**–రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు విభాగాల అధికారులు,సిబ్బంది పనితీరు,సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ ఎల్.బి నగర్ లోని రాచకొండ ఐటి సెల్,ఎస్ఓటీ కార్యాలయాలను,ఉప్పల్ పోలీస్ స్టేషన్ సందర్శించారు.ఈ సందర్భంగా ఐటి సెల్ కార్యాలయ సిబ్బందితో మాట్లాడి,రాచకొండ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పలు కేసుల దర్యాప్తులో సాంకేతిక ఆధారాలను అందించడంతో పాటు,పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్,100 డయల్ వంటి అత్యవసర సేవల అమలులో ఐటి సెల్ పోషిస్తున్న పాత్రను అభినందించారు.ఐటి సెల్ కార్యాలయంలోని సోషల్ మీడియా,ఇతర విభాగాల స్టాఫ్ పనితీరు సమీక్షించారు.సీసీటీవీల అవసరాన్ని ప్రజల్లో మరింతగా ప్రచారం చేయాలని,వాటి నిర్వహణను మరింత పటిష్టం చేయాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో బాధితుల వద్దకు పోలీసులు మరింత త్వరగా చేరుకునేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని,నూతన విధానాలను రూపొందించాలని సూచించారు.అనంతరం ఎస్ఓటీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు.రాచకొండ పరిధిలో డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలను,అంతర్రాష్ట్ర సైబర్ క్రైమ్ ముఠాలను ఉక్కుపాదంతో అణచివేయాలని సూచించారు.ఇతర దేశాల నుండి వచ్చిన శరణార్థులు,ఇతర రాష్ట్రాల నుంచి పని కోసం భారీగా హైదరాబాద్ నగరానికి వస్తున్న వివిధ కార్మికులు ఎటువంటి నేరాలకు పాల్పడకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఉప్పల్ పోలీస్ స్టేషన్ సందర్శించిన సీపీ స్టేషన్ లోని రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్,పెట్రోలింగ్ స్టాప్ వంటి పలు విభాగాల పనితీరు,సీసీటీవీల



నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు.సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ఓటీ అదనపు డీసీపీ షాకీర్ హుస్సేన్,ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్,ఇన్స్పెక్టర్ ఎలక్షన్ రెడ్డి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జలానందంతో హరీశ్ రావు

**- సెల్ఫీ విత్ కాళేశ్వరం కాలువ...**



**సిద్దిపేట, ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):** సిద్దిపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో నిర్మించిన రంగనాయక సాగర్ ఎడమ కాలువలో పరవళ్లు తొక్కుతున్న గోదావరి జలాలను చూసి మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు పరవశించి పోయారు. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరులో రంగనాయక సాగర్ ఎడమ కాలువలో పారుతున్న గోదావరి జలాలను చూసి శనివారం ఆగారు. పరవళ్లు తొక్కుతున్న గోదావరి జలాలను చూసిన హరీశ్ రావు ఆనందం వ్యక్తం చేస్తూ పార్టీ శ్రేణులతో కలిసి సెల్ఫీ దిగారు.

# వసంత పంచమి వేడుకలలో స్వచ్ఛతకి ప్రాధాన్యత ఇస్తున్న ఇరు పార్టీల నేతలు

**- మరోవైపు అధికారులు సైతం ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ ఆదేశాలు**







**నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 1:–** వసంత పంచమి వేడుకలకు బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయాన్ని అన్ని రకాలుగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం తరఫున చర్యలు చేపట్టాలని కోరుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క సూచనలు ఒకవైపు, మరోవైపు బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తామని చెప్పుకొచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎంత మాత్రం పట్టించుకోవడం లేదంటూ నిర్మల్ జిల్లా ముధోల్ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే రామారావు పాటిల్ బిజెపి పార్టీ నుండి ఎన్నికైన నేపథ్యంలో తన వంతుగా అమ్మవారి ఆలయ పరిసరాలు వేడుకలు దగ్గర పడుతున్న నేపథ్యంలో అసలు ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవు అంటూ అసహనం వ్యక్తం చేయడమే కాకుండా శుక్రవారం పరిశీలించిన ఆయన శనివారం బిజెపి కార్యకర్తలను బాసర పరిశుభ్రత కొరకు స్వచ్ఛందంగా అందరూ ముందుకు రావాలని పిలుపునివ్వడంతో శనివారం బిజెపి పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే రామారావు పాటిల్, కాంగ్రెస్ పార్టీ తరపున బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పాటిల్ లు బాసర ఆలయ పరిసరాలతో పాటు గోదావరి నది ఒడ్డున ఉన్న స్నాన ఘట్టాల వద్ద పరిశీలన చేశారు. ఎమ్మెల్యే రామారావు పాటిల్ ఆధ్వర్యంలో పెద్ద మొత్తంలో స్వచ్ఛందంగా బిజెపి కార్యకర్తలు వచ్చి పుష్కర ఘాట్ ల వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని ప్రోక్లింగ్ ల సహాయంతో తీసివేసే ప్రయత్నం చేశారు అలా దాదాపు రెండవ పుష్కర ఘాట్ అందంగా ముస్తాబయింది. మరోవైపు జిల్లా అధికార యంత్రాంగం సైతం అధికారులను ఎప్పటికప్పుడు సౌకర్యాలు కల్పన దిశగా అడుగులు వేయాలని సూచించడంతో ఎతకేలకి బాసర అమ్మవారి ఆలయ ప్రాంగణం తో పాటు గోదావరి నది వద్ద స్నానాలు ఆచరించే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరిశుభ్రంగా ఉంచే ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడ ఎవరు ఏం చేశారు అన్న విషయం పక్కన పెడితే బాసర గ్రామస్తులు మాత్రం అంతా కలిసి బాసర ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తున్న నాయకులకు అధికారులకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నారు.







# అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య



**దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):**అప్పుల బాధ భరించలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన భూంపల్లి మండలంలోని చౌదరిపల్లి గ్రామ శివారులో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. దుబ్బాక మండలం ధర్మాజీపేట గ్రామానికి చెందిన పూరి లక్ష్మణ్ (49) అప్పులు తీర్చే పరిస్థితులు లేనందున తరచు బాధపడుతుండేవాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి పొలం దగ్గరికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి ఇంటికి రాకపోవడంతో శనివారం ఉదయం వెళ్లి చూడగా వ్యవసాయ పొలం దగ్గర చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తమకున్న అప్పులు తీర్చే స్తోమత లేకపోవడం, పెళ్లికి ఎదిగిన కూతురు వివాహం చేసే పరిస్థితులు లేనందున తీవ్ర మనస్థాపానికి లోనై ఆత్మహత్యకు పాల్పడ్డారని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు బొంపల్లి ఎస్సై హరీష్ తెలిపారు

# టిప్పర్ అజాగ్రత్త వల్ల నిండు ప్రాణం బలి



కొత్తపెల్లి తెలంగాణ దినపత్రిక ఫిబ్రవరి 1. బావుపేట నుండి కరీంనగర్ వెళ్లే హైవే రోడ్డుపైన గర్శకుర్తికి చెందిన అలిచెట్టి పెంటయ్య కూతురు అనురాధ ఇద్దరు పిల్లలు భర్త ఇటీవలే మరణించాడు సిరిసిల్ల వద్ద బీడీలు చుడుతూ జీవనోపాధి చేసుకుంటూ పిల్లల్ని చదువుపించుకుంటూ బ్రతుకు సాగదీసుకుంటుంది దురదృష్టకరం టిప్పర్ అజాగ్రత్త వల్ల నిండు ప్రాణం బలైంది

# అసెంబ్లీలో నిలదీస్తాం.. అన్ని పథకాలను అమలు చేపిస్తా

**- ఏడాదిలోనే.. కాంగ్రెస్ ప్రభుత్వంపై విసుక్కుంటున్న ప్రజలు**

**- మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):** ఏడాది కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విసుగొచ్చిందని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. పుల్లూరు జాతర పర్యటనలో భాగంగా బండచర్లపల్లి వద్ద గ్రామస్తులు, రైతులతో హరీశ్ రావు ముచ్చటించారు. ప్రభుత్వ పనితీరుపై ప్రజల అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతు భరోసాను రిపబ్లిక్ డే నుంచి ఇస్తామని ప్రభుత్వం గొప్పలు చెప్పింది. టిక్ టిక్ అన్నారు.. టిక్ టిక్ లేదు.. టంగ్ టంగ్ లేదు.. అని వాపోయారు. రూ. 2 లక్షల రుణమాఫీ కాలేదు. లక్ష రుణమాఫీ కూడా సరిగ్గా కాలేదని చెప్పారు. వానాకాలం రైతు బంధు ఎగ్గొట్టారని, ఈ యాసంగి కూడా ఇవ్వడం అనుమానంగానే ఉందన్నారు. రెండు గుంటల భూమి ఉన్న రైతులకే ఇంకా రాలేదని వాపోయారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మంచిగా పద్ధతి ప్రకారం అందరికీ వచ్చిందని.., ఇప్పుడు ఎవ్వరికీ రావడం లేదని తెలిపారు. కొత్తగా ఆత్మీయ భరోసా అంటున్నారనిరెండు గుంటలు ఉన్న రైతులకే రైతు భరోసా ఇవ్వలేని వారు.. ఆత్మీయ భరోసా ఇస్తారని ఎలా నమ్మాలని ప్రశ్నించారు. కేసీఆర్ సార్ రావాలి... ఆయననే అన్ని చేస్తాడు అని హరీశ్ రావుకు రైతులు చెప్పారు. ఈ సందర్భంగా హరీశ్ రావు రైతులతో మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలలో ప్రభుత్వాన్ని నిలదీస్తామని, అన్ని పథకాలు అమలు చేసేలా చేస్తామని అని రైతులకు భరోసా ఇచ్చారు.



# పెబ్బేరు మండలానికి కోటి 20 లక్షల నిధులు మంజూరు

**-ఎమ్మెల్యే మెగా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు**

**పెబ్బేరువనపర్తి జిల్లా, ఫిబ్రవరి01 ( తెలంగాణ పత్రిక)**పెబ్బేరు మండలానికి కోటి 20 లక్షల నిధులు మంజూరు కావడం హర్షించదగ్గ విషయమని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు శనివారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.స్థానిక ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తన నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుండి పెబ్బేరు మండల పరిధిలోని పలు గ్రామాలకు నిధులు మంజూరు చేశారని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పెబ్బేరు మండల పరిధిలోని గ్రామాలకు ఎస్సీ,ఎస్టీ లోకేషన్ లో సిసి రోడ్స్ అండ్ చైన్ రైట్స్ ద్వారా కోటి 20 లక్షల దాకా నిధులు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేఘారెడ్డికి మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.రాంచంద్రారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్,సురేందర్ గౌడ్,గంధం రంజిత్ కుమార్,యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# సీసీ ని విధుల నుంచి తొలగించిన కలెక్టర్ అభిలాష అభినవ్

**-ప్రభుత్వ అధికారులు బాధ్యతగా, క్రమశిక్షణగా ఉండాలని హెచ్చరించారు**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 1:–** జిల్లా కేంద్రంలో ఇటీవలి చోటు చేసుకున్న పరిణామాల దృష్ట్యా జిల్లా కలెక్టర్ సీసీ గా విధులు నిర్వహిస్తున్న రాకేష్ ని విధుల నుంచి తప్పిస్తున్నట్లు తెలిపారు. కలెక్టర్ కార్యాలయానికి ఆమడ దూరంలో ఉన్నటువంటి ఓ ఇంట్లో ఓ మహిళతో కలిసి ఉన్న అంశంలో భాగంగా పోలీసులు ఇతని అదుపులోకి తీసుకుని మహిళను భరోసా సెంటర్ కి తరలించారు. అదే సమయంలో పోలీసులను చూసి అక్కడనుండి పరారైన సిసి గా విధులు నిర్వహిస్తున్న రాకేష్ గతంలోనూ తన క్రింది స్థాయి ఉద్యోగులతో ఇబ్బందికర వ్యాఖ్యలు చేయడమే కాకుండా అసభ్యంగా ప్రవర్తించారనే వాదనలు వినిపిస్తున్న నేపథ్యంలో వార్తాపత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియాలో వస్తున్న కథనాలను పరిశీలించిన అనంతరం కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతమైతే సంబంధిత ఉద్యోగులపై కఠిన చర్యలు ఉంటాయని, విధులకు చెడ్డ పేరు తీసుకువచ్చేలా ప్రవర్తిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఉద్యోగి, బాధ్యతగా, క్రమశిక్షణగా నడుచుకోవాలని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.



# గట్టుబుత్కూర్ లో న్యాయ విజ్ఞాన సదస్సు

**గంగాధర ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక)** :రైతుల హక్కుల గురించి గ్రామీణ ప్రాంతాలలో చట్టాలపై అవగాహన కల్పించేందుకు న్యాయ విజ్ఞాన సదస్సును %×జఖీూ×% లా స్కూల్ ఆధ్వర్యంలో శనివారం గంగాధర మండలం గట్టుభూత్కూర్ గ్రామంలో నిర్వహించారు . ముందుగా పిల్లలు దేశ భక్తి పాట్లతో నృత్యాలు చేస్తూ లా విద్యార్థులు రైతులు పడుతున్న కష్టాలపై నాటకం రూపంలో చూపించారు. ఈ కార్యక్రమానికి వివిధ న్యాయశాఖ లకు సంబంధించిన న్యాయమూర్తులు హాజరై వారి వారికి సంబంధించిన వాటి గురించి వివరించారు ముఖ్యంగా యువత గంజాయి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పట్టుబడుతున్నా రని వారి పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. రైతులు గేట్ల వద్ద పడుతున్న గొడవలపై మాట్లాడి వారికి సంబంధిత సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ ఇతర శాఖలకు సంబంధించిన న్యాయమూర్తులు, గంగాధర మండల ఎంపీడీవో, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.





# విద్యార్థులకు, యువతకు అధ్యాత్మిక చింతన అవసరం

**సిద్దిపేట, ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):** ఇహ పరలోక సాఫల్యం కొరకు విద్యార్థులకు, యువత కు అధ్యత్మిక చింతన అవసరమని సిద్దిపేట జామియా నిజమియా మదర్స ముఫ్టీ కరీమోద్దిన పటేల్, జామియా నిజమియా హైదరాబాద్ ప్రముఖులు సూచించారు. శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రం లోని ఆర్ ఎస్ మెట్రో గార్డెన్ లో మదర్స విద్యార్థులకు ఇస్లాం బోధనలపై పరీక్ష లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 40 మంది విద్యార్థులు పల్లగొన్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ యువత పెడ దారిన పట్టకుండా, చెడు అలవాట్లకు దూరంగా ఉండేందుకు ఆధ్యాత్మిక చింతన అవసరం అన్నారు. కార్యక్రమంలో యతిల్ హాఫీజ్ ముదస్సర్ ఆలం, సయ్యద్ అఫ్సర్ బద్రుద్దీన్, అల్–



మస్జిద్ అసోసియేషన్ సిడి పీట్ ఉపాధ్యక్షుడు, ఖవాజా అబ్దుల్ గఫార్ పటేల్ వసీం పటేల్ ఘియాస్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ చేసిన పనులకు గుర్తింపే పద్మశ్రీ అవార్డు

**- జిల్లా అధ్యక్షుడు కోల బాలరాజు గౌడ్**

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 1.**వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ చేసిన సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును ఇచ్చిందని కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు కోల బాలరాజు గౌడ్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ చేసినటువంటి సేవలకు గుర్తింపుగా ప్రభుత్వం గుర్తించి అందరి గురించి ఆలోచించే వ్యక్తిగా చేసిన సేవలను గుర్తించి ప్రభుత్వం అవార్డు నివ్వడం మా అందరికీ గర్వకారణంగా ఉందన్నారు. వికలాంగుల మందిరం కలిసి అతనికి అభినందన ప్రోగ్రాం చేస్తున్నాం అని, ఆయన చేస్తున్నటువంటి లక్ష డప్పుల వెయ్యి గొంతుల మహా సంగ్రామానికి వికలాంగుల హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా నుండి వికలాంగుల మందిరం పూర్తి మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు లక్ష్మి, ముఖ్య నాయకులు లక్ష్మీ నరసవ్వ, రాజవ్వ, రాజనర్సు, నర్సింలు, రమేషు, సింగరేపల్లి బాలరాజువ్వ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నిజామాబాద్ ప్రజలు ఈ దిగువ నిబంధనలు తూ.చ తప్పకుండా పాటించాలి:ఇంచార్జీ పోలీస్ కమీషనర్ వెల్లడి

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01**ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా విగ్రహాలను ప్రతిష్టించరాదు, ముఖ్యంగా జనరద్దీగా ఉండే ప్రాంతాలు, పార్కులు, ఐలాండ్, ప్రభుత్వ భవనాలు లాంటి చోట్ల ఎటువంటి విగ్రహాలను ఏర్పాటు చేపట్టరాదు. విగ్రహాల ఏర్పాటుకు జిల్లా కలెక్టర్ ఆద్వర్యంలోని కమిటీ యొక్క అనుమతులు తప్పనిసరిగా పొందవలసి ఉంటుంది.ఎక్కువ శబ్దంతో డి.జే లను ఏర్పాటు చేయరాదని, ఇలా చేయడం వల్ల దీర్ఘకాలికంగా అనారోగ్యం తో బాధపడే వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు ఇబ్బంది పడే అవకాశాలు ఉన్నందున ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. రెసిడెన్షియల్ స్థలంలో కమర్షియల్ స్థలాల్లో రాత్రి సమయంలో 55 డెసిబెల్స్ సౌండ్ వాడాలని రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు డి.జేల సౌండ్ సిస్టం పూర్తిగా నిషేదం గలదు. పోలీసుల అనుమతి తప్పనిసరి తీసుకోవాలి.ఊరేగింపులు, బహిరంగ సభల్లో పరిమితులకు మించిన ధ్వని శబ్దం ఉత్పత్తి చేసే డి.జేలు, సౌండ్ సిస్టమ్లు నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో నిషేదం గలదు. ఎవరైనా సభలు, సమావేశాలు జన సంచార ప్రదేశాల్లో లౌడ్ స్పీకర్లు పెట్టాలని భావిస్తే సంబంధిత అధికారుల నుండి ముందస్తుగా అనుమతి తీసుకోవాలి. 500 మందితో కూడిన సమావేశాలు లేదా సభలు నిర్వహిం-చాలని భావిస్తే సంబంధిత అసిస్టెంటు పోలీస్ కమీషనర్ అనుమతి తప్పనిసరి. 500 మంది కంటే ఎక్కువ జనాలతో కూడిన కార్యక్రమానికి 72 గంటల ముందుగా పోలీస్ కమీషనర్ అనుమతి తీసుకోవాలి.మాల్స్, సినిమా థియేటర్స్, హోటల్స్ ఎగ్జిబిషన్, బిజనెస్ ప్రదేశాల వద్ద ప్రజలకోసం సెక్యూ-రిటి నిబంధనలు తప్పనిసరి పాటించాలి. ప్రతీ ఒక్కరు క్యూ పద్ధతిని తప్పనిసరి పాటించాలి.డ్రోన్ల వాడకం వలన ఎక్కువ ప్రమాదాలు పొంచి ఉన్న నేపద్యంలో నియంత్రణ చర్యలు తీసుకో-వడం జరుగుతుందని, ఈ డ్రోన్ల ఉపయోగం వలన జనజీవనానికి విఘాతం కలగడమే కాకుండా శాంతి భద్రతలకి విఘాతం వాటిల్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, ఎవరయినా ప్రజా ప్రయో జనాల దృష్ట్యా ప్రారంభించదలచినచో ముందస్తుగా సంబంధిత ప్రభుత్వ సంస్థలు, పోలీసు మరియు ఏవియేషన్ అధికారుల నుండి క్లియరెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి.జిల్లాలో నకిలీ గల్ఫ్ ఏజెంట్లకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పాస్పోర్టు, వీసా, రవాణా, టూరిస్ట్ తదితర సేవలు కల్పిస్తామని మాయమాటలు చెప్పి చాలా మంది గల్ఫ్ ఏజెంట్లు అనాధికారికంగా వ్యాపారాలు నిర్వహిస్తూ అమాయక ప్రజలను మోసం చేస్తున్నారు. కావున జిల్లా ప్రజలు గల్ఫ్ ఏజెంట్లకు తమ ఇల్లు అద్దెకు ఇచ్చేముందు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. అటువంటి వారు అద్దెకు వస్తే ముందస్తుగా వారి సమాచారాన్ని సంబంధిత పోలీసు స్టేషన్ వారికి తెలియజేయండి. ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.నిజామాబాద్ జిల్లాలో " ఎ" (పెద్దలు) సర్టిఫికేట్ పొందిన సినిమాలను మైనర్లు చూడటానికి థియేటర్లను అనుమతించరాదు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వ్యక్తులు నిజామాబాద్ వీదుల్లో చట్టాన్ని గౌరవించే పౌరుల పట్ల ముఖ్యంగా మహిళలు మరియు పిల్లల పట్ల అసభ్యకరమైన, వికృత మరియు అసభ్యకరమైన ప్రవర్తనను ప్రదర్శిస్తున్నట్లు నివేధికలు సూచిస్తున్నాయి. సాధారణంగా రోడ్డు వినయోగదారులకు మరియు




ముఖ్యంగా మహిళలు మరియు పిల్లలకు చికాకు మరియు ఆటంకము కలిగించి ప్రజా ప్రశాంతతకు దారితీస్తుంది. కావున బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడాన్ని నిషేధిస్తూ ఆదేశా లు జారీచేయడం జరిగింది. నిబంధనలను ఎవ్వరయిన అతిక్రమించిన యెడల వారిపై సంబంధిత చట్టాల ప్రకారం తగు చర్యలు తీసుకోవడానికి,నిజామాబాద్ పోలీస్ కమీషనరేటు పరిధిలోని నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ లోని పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓలకు /ఎస్.ఐ,లకు నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ శ్రీఎల్ సి. హెచ్. సింధూశర్మ, ఐ.పి.యస్., అధికార ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది. ఇట్టి ఉత్తర్వులు తేది: 01-02-2025 నుండి 15-02-2025 వరకు అమలులో ఉంటుంది. కావున ప్రజలందరూ సంబంధిత పోలీస్ అధికారులకు సహకరించగలరని నిజామాబాద్ఇంచార్జీ కమీషనర్ ఆఫ్ పోలీస్ తెలిపారు.

# "రైతు బాధలను తెలిసిన నాయకుడు మాత్రమే నిజమైన పాలకుడు

## -మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో అంజయ్య యాదవ్, రైతుల కష్టాలను అర్థం చేసుకుని, వారి సంక్షేమం కోసం నిరంతరంగా కృషి చేస్తారు. ఆయన రైతుల కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి, కాబట్టి రైతుల అవసరాలను, బాధలను మెరుగ్గా అర్థం చేసుకోగలడు. ఆయన అనుభవంతోనే రైతులకు మంచి,పాలన, అందించడం, సాధ్యమవుతుంది.పొలాన్ని దాటిన నాయకుడే ప్రజల కష్టాలను అర్థం చేసుకోగలడు."గ్రామీణ ప్రాంతంలో జీవించి, వ్యవసాయ కష్టాలను ఎదుర్కొన్న వ్యక్తి మాత్రమే ప్రజల కష్టాలను సరిగ్గా అర్థం చేసుకుని, వారితో సంబంధం పెట్టుకుని పాలన చేయగలడు. అంజయ్య యాదవ్, స్వగ్రామంలో వ్యవసాయం చేసి, వారి కష్టాలు, అవసరాలు తెలుసుకొని వారి సంక్షేమం కోసం పనిచేస్తారు."రైతు జీవితం తెలిసిన నాయకుడు, ప్రజల ఆకలి తీర్చే పాలన చేస్తాడు."రైతు జీవితం తెలియకపోతే, ప్రజల ఆకలి, వారి జీవనోపాధి సమస్యలను అర్థం చేసుకోవడం కష్టమే. అంజయ్య యాదవ్, తన అనుభవంతో రైతుల కోసం కృషి చేస్తూ, ఆహార భద్రత మరియు ఆర్థికాభివృద్ధి విషయంలో ప్రజలకు మంచి పాలన అందిస్తారు.రైతు సంక్షేమం కోసం అవసరమైన చర్యలు..వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం: రైతులకు సబ్సిడీలు, ఆధునిక పద్ధతులు అందించడం.రైతులకు న్యాయమైన మద్దతు ధరలు %-% రైతుల,ద్రవ్యప్రవాహం ,పునరుద్ధరించేందుకు .వ్యవసాయ విధానాల మెరుగుదల %-% వ్యవసాయం రంగంలో ఆధునిక విధానాల అవగాహన పెంచడం.ఈ విధంగా, రైతుల సంక్షేమం దేశ అభివృద్ధికి పునాది. రైతుల కోసం సరిగ్గా పనిచేసే నాయకులే ప్రజలకు ఉత్తమ పాలన అందిస్తారు.

# ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## -రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 01(తెలంగాణ పత్రిక):**-మార్చి 5వ తేదీ నుండి ప్రారంభమయ్యే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశం మందిరంలో ఇంటర్ పరీక్షలపై జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5వ తేదీ నుండి ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలకు చేపట్టవలసిన పనులను సమన్వయంతో ఏర్పాటు చేయాలని ఆదేశించారు.పదవ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షలకు నిర్వహణకు సరైన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలని,డివిజన్ స్థాయిలో సంబంధిత అధికారులతో వాట్సప్ గ్రూప్ చేయాలన్నారు.ఆర్డీఓ కార్యాలయాలలో ఎగ్జామ్ సెల్ ను ఏర్పాటు చేయాలన్నారు.పరీక్ష విధులు నిర్వహించే ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు.పరీక్ష కేంద్రాలలో ఎటువంటి తప్పిదాలు జరగకుండా నిర్వహించాలన్నారు.జిల్లాలో 185 పరీక్షా కేంద్రాల ద్వారా 77,863 మంది మొదటి సంవత్సరం విద్యార్థులు,69,348 మంది రెండవ సంవత్సరం విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని,31 ప్రశ్న పత్రాల స్టోరేజ్ పాయింట్లు ఉంటాయని తెలిపారు.పోలీస్ శాఖ వారు పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లు నిర్వహించాలని,పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించాలని,పరీక్షా సమయంలో జిరాక్స్ సెంటర్లు మూసివేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు హాజరయ్యేలా ఆర్టీసీ అధికారులు బస్సులను నడపాలని,పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్స్,ఓఆర్ఎస్ ప్యాకెట్లు,మందులతో మెడికల్ పాయింట్ ఏర్పాటు చేసి సిబ్బంది కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు.విద్యుత్ శాఖ అధికారులు పరీక్షా కేంద్రాలలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు



చేపట్టాలని ఆదేశించారు.పోస్టల్ శాఖ వారు జవాబు పత్రాలను సరిగా రిసీవ్ చేసుకోవాలని సూచించారు.పరీక్షా కేంద్రాలలో అవసరమైన మంచినీరు,ఫాన్స్,టాయిలెట్స్ ఏర్పాట్లు సరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ యొక్క కార్యక్రమంలో కందుకూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి,ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంత్ రెడ్డి,చేవెళ్ళ ఆర్డీఓ చంద్రకళ,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంక్యా నాయక్,విద్యాశాఖ అధికారి సుసిందర్ రావు,రాచకొండ,సైబరాబాద్ పోలీస్ అధికారులు,పోస్టల్ శాఖ అధికారులు,ఆర్టీసీ అధికారులు,విద్యుత్ శాఖ అధికారులు,మెడికల్ అధికారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ఆర్థిక శుభాకాంక్షలు వెలువ

## దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ ఎలగపల్లి వెంకటేష్



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 1:**నల్లగొండ జిల్లా వేములపల్లి మండల పరిధిలో ఈ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ మాజీ చైర్మన్ ఎలగపల్లి వెంకటేష్ శనివారం డిసిఎస్ భవన్ లో తెలంగాణ స్టేట్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ను మర్యాదపూర్వంగా శాలువాతో సన్మాని సన్మానించి ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ దేవాలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ రానున్న స్థానిక ఎలక్షన్ లో బీసీల అంతా ఐక్యమత్యంతో కలిసి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేసుకొని గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.వారి వెంట తెలంగాణ స్టేట్ ఓబీసీ డిపార్ట్మెంట్ కోఆర్డినేటర్ దేశ బోయిన రవి ఉన్నారు.

# ఐఐటీ,హైదరాబాద్ రీసెర్చ్ స్కాలర్ ద్వారా గణిత శాస్త్రంలో మెలుకువల ప్రదర్శన

## - విద్యార్థులందరికీ పోషక ఆహారము అందిస్తూ సరైన నిద్ర ఉండేలా చూడాలన్న ప్రిన్సిపాల్...

**చిగురుమామిడి,ఫిబ్రవరి 01(తెలంగాణ పత్రిక):**కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ములకనూరు మోడల్ స్కూల్లో ఐఐటీ,హైదరాబాద్ రీసెర్చ్ స్కాలర్ బి విక్రమ్ విద్యార్థులకు గణిత, సామాన్య శాస్త్రాలను నిత్యజీవితంలో ఏ విధంగా ఉపయోగించుకోవాలో వినూత్నమైన బోధన సామాగ్రి నీ ఉపయోగించి వివరించారు.గణిత శాస్త్రాన్ని పజిల్స్ వినూత్నమైన అభ్యసన కృత్యాల ద్వారా నేర్చుకోవడం వలన విద్యార్థులు తమ మేధో సంపత్తిని పెంపొదించుకోవచ్చని అనేక రకమైన కృత్యాలను చేసి చూపించారు.జూమ్ మీటింగ్ ద్వారా ఐఐటీ చెన్నై ప్రొఫెసర్ శ్రీనివాస చక్రవర్తి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.నిత్యజీవితంలో సామాన్య శాస్త్రాన్ని వినియోగించడం వలన కలిగే లాభాలను,పర్యావరణాన్ని కాపాడుటకు తీసుకోవలసిన జాగ్రత్తలను భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఏర్పడే నూతన కోర్సులను గురించి వివరించారు.పదవ తరగతి విద్యార్థుల




తల్లిదండ్రులకు పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరిగిందన్నారు.తల్లిదండ్రులను ఉద్దేశించి ప్రిన్సిపల్ హర్షిత్ కౌర్ మాట్లాడుతూ విద్యార్థులందరికీ పోషక ఆహారము అందిస్తూ సరైన నిద్ర ఉండే విధంగా చూసుకోవాలని ఎలాంటి స్ట్రెస్ కు గురికాకుండ చూసుకోవాలని తెలిపారు.విద్యార్థులు పరీక్షలలో మంచి మార్కులు సాధించే విధంగా ప్రయత్నం చేద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ హర్షిత్ కౌర్ గణిత ఉపాధ్యాయులు శైలజ, శ్రీకాంత్, సామాన్య శాస్త్ర ఉపాధ్యాయులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్ - XX వివరములు వెల్లడించిన ఇంచార్జ్ పోలీస్ కమీషనర్

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక)** జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో జనవరి 01, 2025 నుండి జనవరి 31 వరకు ఆపరేషన్ స్మైల్ - %శ×% కొనసాగిందని నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమీషనర్ సి.హెచ్. సింధు శర్మ, ఐ.పి.యస్., తెలియజేశారు.ఈ ఆపరేషన్ స్మైల్ -%శ్రీ% ముఖ్య ఉద్దేశ్యం 18 సంవత్సరాలోపు తప్పిపోయిన, వదిలివేయబడిన కార్మీకులుగా ఉన్న బాలబాలికలు ఉన్నట్లయితే అలాంటి వారి సమాచారం సేకరించి, వారితో పని చేయించిన యాజమానిపై కేసు నమోదు చేయడం కాని లేదా వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చేసి అప్పగించడం కాని, తల్లి దండ్రులు లేని వారిని చైల్డ్ వెల్ఫేర్ కమిటి (సి.డబ్ల్యూ.సి) వారికి అప్పజెప్పడం జరుగుతుంది.ఈ ఆపరేషన్ స్మైల్ - %శ×% లో భాగంగా నిజామాబాద్ కమీషనరేటు పరిధిలో నిజామాబాద్, ఆర్మూర్ , బోధన్ డివిజన్ లో మొత్తం 60 మంది పిల్లల్ని పట్టుకోవడం జరిగింది. ఇందులో నిజామాబాద్ డివిజన్ నందు రెండవ పోలీస్ స్టేషన్ నందు ఒక్క యజమాని పై, మరియు ఆర్మూర్ డివిజన్ నందు నందిపేట్ పోలీస్ స్టేషన్ నందు ఒక్క యజమానిపై ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం జరిగింది. మిగిత పిల్లల్ని సి.డబ్ల్యూ.సి వారి ఆదేశాల మేరకు వారి వారి తల్లిదండ్రులకు అప్పజెప్పడం జరిగింది.అలాగే తప్పిపోయిన పిల్లల వివరాలను "దర్పన్ యాప్" నమోదు చేసి వారి అడ్రస్ లను గుర్తించడానికి ప్రయత్నించడం జరిగింది. ఈ ఆపరేషన్ స్మైల్ -%శ్రీ% లో పట్టుకున్న పిల్లల వివరాలు ఈ క్రింది విధంగా




ఉన్నాయి.నిజామాబాద్ సబ్ డివిజన్ వారిగా గుర్తించిన బాలల వివరాల సంఖ్య =21ఆర్మూర్ సబ్ డివిజన్ వారీగా గుర్తించిన బాలల వివరాల సంఖ్య =16బోధన్ సబ్ డివిజన్ వారిగా గుర్తించిన బాలల వివరాల సంఖ్య =23మూడు సబ్ డివిజన్ ల వారీగా గుర్తించిన బాలల మొత్తం వివరాల సంఖ్య =60నిజామాబాద్ సబ్ డివిజన్ లో కౌన్సిలింగ్ చేసి వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన వివరాలు సంఖ్య= 21ఆర్మూర్ సబ్ డివిజన్ లో కౌన్సిలింగ్ చేసి వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన వివరాల సంఖ్య =16బోధన్ సబ్ డివిజన్ లో కౌన్సిలింగ్ చేసి వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన వివరాల సంఖ్య= 23మొత్తం మూడు సబ్ డివిజన్ లో కౌన్సిలింగ్ చేసి వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన వివరాల సంఖ్య= 60 నిజామాబాద్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.

# శ్రీలక్ష్మి కన్స్ట్రక్షన్స్ యజమాని విజయలక్ష్మి అరెస్ట్

## -శంషాబాద్ ఎయిర్పోర్టులో అదుపులోకి తీసుకున్న పోలీసులు

## -విల్లాల పేరుతో భారీ మోసానికి తెరతీసిన నిందితురాలు

**రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 01, తెలంగాణ పత్రిక**..రూ. 300 కోట్ల మోసానికి పాల్పడి దేశం విడిచి పారిపోయేందుకు ప్రయత్నించిన శ్రీలక్ష్మి కన్స్ట్రక్షన్స్ యజమాని గుర్రం విజయలక్ష్మి (48)ని శంషాబాద్లో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిజాంపేటకు చెందిన విజయలక్ష్మి శ్రీలక్ష్మి కన్స్ట్రక్షన్స్, శ్రీలక్ష్మి మాగ్స్ కన్స్ట్రక్షన్స్ అండ్ భావన జీఎల్సీ క్రిబ్స్ పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించింది. 2018లో మల్లంపేటలో 325 విల్లాల నిర్మాణం ప్రారంభించింది. వాటిలో 65 విల్లాలకు మాత్రమే అనుమతులున్నాయి. మిగిలిన వాటికి పంచాయతీ అనుమతులు చూపించి మొత్తం 260 విల్లాలు విక్రయించింది. అయితే, ఈ విల్లాలు అక్రమమని ఫిర్యాదు రావడంతో విచారణ అనంతరం 2021లో 201 విల్లాలను అధికారులు సీజ్ చేశారు. అయినప్పటికీ ఆమె తన పలుకుబడిని ఉపయోగించి మళ్లీ రిజిస్ట్రేషన్ చేయించింది. 26 విల్లాలు ఎఫ్టీఎల్, బఫర్జోన్ పరిధిలో



ఉన్నట్టు గుర్తించిన హైడ్రా సెప్టెంబర్లో 15 విల్లాలను కూల్చేసింది.కాగా, విజయలక్ష్మిపై దుండిగల్ పోలీస్ స్టేషన్లో 7 కేసులు నమోదయ్యాయి. ఈ క్రమంలో ఆమె విదేశాలకు వెళ్లిపోయేందుకు బుధవారం రాత్రి శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంది. పాస్పోర్టు, వీసా తనిఖీల సమయంలో ఆమెపై లుక్ అవుట్ నోటీసులు ఉన్నట్టు గుర్తించి ఇమిగ్రేషన్ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకుని దుండిగల్ పోలీసులకు సమాచారం ఇచ్చారు. వారొచ్చి ఆమెను అదుపులోకి తీసుకుని రిమాండ్కు పంపారు.

# మాంగ్ కులస్థులకు తహశీల్దార్ ద్వారా కుల పత్రం జారీ చేయాలి

## మాంగ్ సమాజ్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు గడేకర్ చంద్రభాన్

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1జగిత్యాల జిల్లా ప్రతినిధిజగిత్యాల జిల్లా పరిపాలన అధికారి గారిని మర్యాదపూర్వకంగా కలిసి, మాంగ్ సమాజ్ ప్రజలకు కులం పత్రం %=ఞా% ద్వారా కాకుండా తహశీల్దార్ కార్యాలయం ద్వారా జారి చేయాలనీ మరియు గతంలో మాంగ్ కులం వారు ఎవరైనా తప్పుగా ఇతర కులాల పేర్లతో కులం పత్రం తీసుకోని ఉంటె, వారికీ ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకుండా మాంగ్ కులం పత్రం తీసుకునే విధంగా న్యాయం చేయాలనీ కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సానుకూలంగా స్పందించిన జిల్లా రెవిన్యూ అధికారి గారు, మాంగ్ సమాజ్ న్యాయమైన డిమాండ్ ను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకొనివెళ్ళడానికి తగు చర్యలు తీసుకొంటానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమములోమాంగ్



సమాజ్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గాదెకర్ రామేశ్వర్ మాంగ్ మాంగ్ సమాజ్ కరీంనగర్ ప్రధాన కార్యదర్శి కోటంబే సందీప్ మాంగ్,మాంగ్ సమాజ్ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గాదెకర్ పరశురామ్ మాంగ్ మరియు మాంగ్ సమాజ్ బంధువు రాజ్బంగే చందు మాంగ్ పాల్గొన్నారు.

# పలువురుని పరామర్శించిన ఆర్మూర్ ఎమ్మెల్యే..

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక)** జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి శనివారం నియోజకవర్గంలో పర్యటించారు ఈ సందర్భంగా ఆయన పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు మండల కేంద్రంలో పాటు మాదాపూర్, ఓడేట్ పల్లి, నంది పేట్ మండలం బాద్గుణ గ్రామాలలో ఆయన పలువురిని పరామర్శించి సంతాపాన్ని ప్రకటించారు ఆయన వెంట బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# మేలు జరిగేలా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్: ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి..

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01**కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి స్పందించారు. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ సామాన్యులకు మేలు జరిగే విధంగా ఉందని ఒక ప్రకటనలో తెలిపారు రైతులకు రుణాల వడ్డీ రాయితీ పెంపు, అధిక దిగుబడి, విత్తనాల అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక, మెడికల్ సీట్ల పెంపు ఇలా కేంద్ర ప్రభుత్వం అందరికీ ఉపయోగపడేలా బడ్జెట్ ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా జరగాలి

**- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించిన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి**

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):** శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్, నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్



బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్, అదిలాబాద్, మెదక్, నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్ ఆర్డీఓలు సధానందం, చంద్రకళ, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటిన కానిస్టేబుల్ మహేష్



**సిద్దిపేట, ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):** అత్యవసర సమయంలో రక్త దానం చేసి సిద్దిపేట రూరల్ కానిస్టేబుల్ మహేష్ మానవత్వాన్ని చాటారు. శనివారం సిద్దిపేట పట్టణానికి చెందిన ఓ మహిళ సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో ' ఓ' పాజిటివ్ రక్తం అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న సిద్దిపేట రూరల్ కానిస్టేబుల్ మహేష్ వెంటనే స్పందించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చికిత్స పొందుతున్న వారి యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఉమేష్ రావును పరామర్శించిన మృత్యుంజయం



**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి** 1కాంగ్రెస్ నాయకులు చీటీ ఉమేష్ రావు తల్లి ఇటీవల మరణించగా నేడు హైదరాబాదులోని వారి నివాసంకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సీనియర్ అధికార ప్రతినిధి శ్రీ కటకం మృత్యుంజయ%శీ% పరామర్శించి ఓదార్చారు

# మందకృష్ణ మాదిగ స్ఫూర్తితో ముందుకు వెళతాం..

**చర్మకారుల కుటుంబాలకు అండగా ఉంటాను**
**చదలవాడ సూరి చర్మకారుల సంఘం నూతన అధ్యక్షుడు**

**కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా..కొత్తగూడెం అంబేద్కర్ సెంటర్లో చర్మకారుల సంఘం కమిటీ ఏర్పాటు..చర్మకారుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన చదలవాడ సూరి..ఈసందర్భంగా చర్మకారుల సంఘం అధ్యక్షులు చదలవాడ సూరి మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా ఉద్యమాలు నిర్వహిస్తున్నారని,కేంద్ర ప్రభుత్వం ఇటీవల పద్మశ్రీ అవార్డు కి ఎంపిక చేసినందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్మకారుల సంఘం తరఫున శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 7వ తేదీన వెయ్యి గొంతులు లక్ష డప్పుల నినాదాన్ని మందకృష్ణ మాదిగ పిలుపుతో ముందుకు సాగుతామని,హైదరాబాదులో మందకృష్ణ మాదిగను డప్పులు మేళతాళాలతో కలసి సన్మానం చేయనున్నట్లు తెలిపారు. అలా వీలుకాని పక్షంలో కొత్తగూడెంలో చర్మకారుల సంఘం ఆధ్వర్యంలో



మందకృష్ణ మాదిగకు ఘన స్వాగతం పలికి సన్మానం చేస్తామని తెలిపారు.చర్మకారుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కమిటీ సభ్యులకు చదలవాడ సూరి ధన్యవాదాలు తెలిపారు.చర్మకారులకు చర్మకారుల కుటుంబాలకు ఏ ఆపద వచ్చిన సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. సాధ్యమైనంత త్వరలో కొత్తగూడెంలో చర్మకారుల సంఘం ఆధ్వర్యంలో మందకృష్ణ మాదిగ కు పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. పెద్దపూడి నాగేంద్రబాబు,పిట్టల సతీష్,సంజీవ్ బాబు,రాము, ప్రకాష్,రాంబాబు, శ్రీను,ప్రసాద్, నాగరాజ్,చంటి,లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థిచేత పదవతరగతి విద్యార్థులకి మోటివేషనల్ క్లాస్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 1:-** సోన్ మండలంలోని సిద్దులకుంట ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన పూర్వ విద్యార్థి తలారి చందు తో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉపాధ్యాయులు తెలిపిన విధంగా ఒక ప్రణాళికాబద్ధంగా చదివితే అందరూ ఉత్తీర్ణత సాధించడమే కాకుండా పది జీపీఏ సాధించవచ్చు అని, తాను కూడా ఒక ప్రణాళిక తోనే పరీక్షలకు సంసిద్ధమయ్యానని తెలిపారు. ఈ 45 రోజులు ప్రతిరోజు ప్రత్యేక తరగతు లకు హాజరవుతూ, స్లిప్ టెస్ట్ లు, ప్రాక్టీస్ టెస్టులు కచ్చితంగా రాస్తూ, రైటింగ్ ప్రాక్టీస్, బొమ్మలు వేయడం, మ్యాప్ పాయింటింగ్ పై ఫోకస్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. సోన్ మండలంలోని సిద్దులకుంట ఉన్నత పాఠశాలలో గత సంవత్సరం ట్రిపుల్ ఐటీ లో సీటు సాధించిన పూర్వ విద్యార్థి తలారి చందు తో ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు మోటివేషనల్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఉపాధ్యాయులు తెలిపిన విధంగా



ఒక ప్రణాళికాబద్ధంగా చదివితే అందరూ ఉత్తీర్ణత సాధించడమే కాకుండా పది జీపీఏ సాధించవచ్చు అని, తాను కూడా ఒక ప్రణాళిక తోనే పరీక్షలకు సంసిద్ధమయ్యానని తెలిపారు. ఈ 45 రోజులు ప్రతిరోజు ప్రత్యేక తరగతు లకు హాజరవుతూ, స్లిప్ టెస్ట్ లు, ప్రాక్టీస్ టెస్టులు కచ్చితంగా రాస్తూ, రైటింగ్ ప్రాక్టీస్, బొమ్మలు వేయడం, మ్యాప్ పాయింటింగ్ పై ఫోకస్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరీష్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు పదో తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

**-రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి. సుదర్శన్ రెడ్డి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి 1:-** రాష్ట్రంలో ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సి సుదర్శన్ రెడ్డి, రాష్ట్ర ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ, ఈ నెల 27వ తేదీన ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్న జిల్లాలలో పటిష్ట చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ ప్రక్రియలో భాగంగా ఈనెల మూడవ తేదీ నుంచి నోటిఫికేషన్ అమలులోకి వస్తుందని తెలిపారు. 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 11న నామినేషన్ల పరిశీలన, 13వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ, 27 న ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మార్చి 3 వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసే వరకు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని. ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరం నుంచి కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులు అంతా సమన్వయంతో పనిచేసి ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్



(రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు అవగాహన కల్పన

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-ఫిబ్రవరి1:-** శనివారం నిర్మల్ సోఫినగర్ కేజీబీవిలో విద్యార్థులకు బాల్య వివాహాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్, బాలల హక్కులు తదితర అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న 45 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బాలశక్తీ కార్యక్రమాన్ని భాగస్వామ్యం చేస్తూ, విద్యార్థులకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్, బాల్యవివాహాలు, బాల్య వివాహ నిర్మూలన చట్టం-2006, వివిధ హెల్ప్ లైన్ నెంబర్లు 100, 1098 ,181, 1930, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులంతా అన్ని అంశాలపై తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపిఓ మురళి, జిసిడిఓ సలోమి కరుణ ,కేజీబీవీ ఎస్ఓ సుజాత, మిషన్ శక్తి జెండర్ స్పెషలిస్ట్ జ్యోతి, మౌనిక లు, చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థినులు ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# మిర్యాలగూడ 1వ,పట్టణ బిజెపి అధ్యక్షుడిగా బంటు గిరి

**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 1:** నల్లగొండ జిల్లా మిర్యాలగూడ బిజెపి ఒకటవ పట్టణ అధ్యక్షుడిగా ఎన్నికైన బంటుగిరి సందర్భంగా ముదిరాజు బంధువులు , బిసి సంఘం నాయకులు మిర్యాలగూడ పట్టణంలోని బీసీ భవన్ లో ఘనంగా వారికి కాలువాలతో సన్మానించి పూలదండలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా కోల సైదులు ముదిరాజ్ మాట్లాడుతూ బీసీలు ఏ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ బీసీలంతా రాజ్యాధికార దిశగా పయనించాలని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.అలాగే మరెన్నో ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కోల సైదులు,బంటు లక్ష్మీనారాయణ,లింగంపల్లి చిరంజీవి,బంటు సైదులు,కోల వెంకన్న,బంటు వెంకన్న,దాసరాజ్




జయరాజ్,నక్క బిక్షం,బంటు చిన్న కట్ల లక్షణ్ బాబు,నక్క వెంకన్న,నక్క శంకర్,బంటు పృద్వి,నక్క వెంకన్నతో పాటుగా తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

**తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 01** తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ గ్రామంలో జక్కని మహేష్ అనే వ్యక్తి గత వారం క్రితం మరణించగా వారి కుటుంబానికి 50 కిలోల బియ్యంను మాజీ సర్పంచ్ బైరి శ్రీవాణి రమేష్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం గుండె పూడుతో మరణించిన జక్కని మహేష్ అనే వ్యక్తి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి మా వంతు సహాయంగా50 కిలోల బియ్యాన్ని ఇచ్చి మనోధైర్యాన్ని చెప్పి ప్రభుత్వ పెద్దలతో దృష్టికి తీసుకువెళ్లి మీకు సహాయ సహకారం అందించడానికి మా వంతుగా కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్టి బియ్యాన్ని సహాయం చేసినందుకు గాను బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఇట్టి



కార్యక్రమంలో చిలుక శ్రీను, జంగంపెల్లి భాగ్య, కొంపెల్లి శ్యామ్, ప్రశాంత్, కొండి లక్ష్మి మామిడాల అరుణ లక్ష్మి, మామిడాల అరుణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నార్సింగిలో ఘోర రోడ్డు ప్రమాదం

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 01,తెలంగాణ పత్రిక..ఓవర్ స్పీడ్ గా వెళ్లిన కారు డివైడ్ ను ఢీకొనడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నార్సింగి పరిధి ఖానాపూర్ లో చోటుచేసుకుంది. నార్సింగి పోలీసులు తెలియజేసిన వివరాల ప్రకారంకామినేని ఆసుపత్రిలో హౌస్ సర్జన్స్ గా పని చేస్తున్న ఇద్దరు వైద్యులు బాచుపల్లికి చెందిన జస్వంత్ ఎల్బీనగర్ కు చెందిన భూమిక జన్వాడలోని ఒక ఫంక్షన్ కు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగినట్లు తెలిపారు. ఈ ఘటనలో కారును ఓవర్ స్పీడ్ గా నడిపినందున డివైడర్ కు ఢీ కొని కారును నడిపిన జస్వంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. వైద్యురాలు భూమిక కి తీవ్ర గాయాలు కావడంతో ఆస్పత్రికి తరలించారు. భూమిక పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిపారు.

# ఎంపిడిఓ. తో యూత్ నాయకులు భేటి

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి1: మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన మల్లికార్జున స్వామి యూత్ నాయకులు స్థానిక తొలి ఎంపీడీవో హరిప్రసాద్ తో శుక్రవారం మర్యాదపూర్వక భేటీ అయ్యారు.శుభాభినందనలు తెలిపారు. ఇనుగుర్తి పట్టణంలో ఈ నెల 13-14 తేదీలలో నిర్వహించే యాదవుల ఆరాధ్య దైవం లింగమంతుల స్వామి జాతరకు హాజరుకావాలని ఆహ్వానించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు వల్లముల రాజేందర్,గట్టి గొర్ల సందీప్, గాడుదుల వీరన్న, వల్లముల హనుమంతు,గాడుదుల గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# కుష్టి వ్యాధి నివారణపై ప్రతిజ్ఞ

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ఆవరణలో శనివారం రోజున జాతీయ కుష్టి (లెప్రసీ) వ్యాధి నివారణలో భాగంగా కళాశాలలో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరి చేత కుష్టివ్యాధి నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేష్ డిపిఎమ్ఓ దేవ్ సింగ్ సిహెచ్ఓ రమేష్ ఏఎన్ఎం విజయ ఆశవర్కర్లు మరియు కళాశాల హెచ్ ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు



# ఉద్యమ స్ఫూర్తి నాయకుడు, తెలంగాణ రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యదర్శిగా, జాన్ వెస్లీ ఎంపిక పట్ల హర్షం.

**-బోయినిపల్లి మండల సిపిఎం పార్టీ.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 01)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ట్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగాజాన్వెస్లీని,ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల సిపిఎం మండల కమిటీ పక్షాన పత్రిక ముఖంగా హర్షం వ్యక్తం చేస్తున్నాము. జాన్ వెస్లీ, విద్యార్థి దశ నుంచే వామపక్ష భావజాలం నాయకునిగా, ఉద్యమకారుడుగా మంచి పేరుందిన వ్యక్తి. అలాగే కుల వివక్ష వ్యతిరేక కెవిపిఎస్ ఉమ్మడి రాష్ట్రాల అధ్యక్షునిగా అంటరానితనం నిర్మూలన కోసం సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాగవులతో, కలిసి ఆయన చేసిన సైకిల్ యాత్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది. జాన్ వెస్లీ, తెలంగాణ రాష్ట్రంలో సిపిఎం పార్టీ బలోపేతానికి కృషి చేస్తారని ఆశిస్తున్నాం. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం పార్టీ కన్వీనర్



గురిజాల శ్రీధర్, మండల యువనాయకులు ఎర్ర నాగరాజు,సింగిరెడ్డి శంకర్, అనుముల రవి, ఆవుల రాములు, కడుదుల రవి, ఆవుల మల్లయ్య, యాదగిరి, లింబాద్రి , వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భక్త మార్కండేయూని జయంతి వేడుకలు

సారంగాపూర్ ఫిబ్రవరి 1(తెలంగాణ పత్రిక ):సారంగాపూర్ మండల కేంద్రంలోని పెంబట్ల గ్రామంలో శనివారం పద్మశాలీల ఆరాధ్య దైవం ఋషి సంస్కృతి అయినా శ్రీ భక్త మార్కండేయ మహాఋషి జయంతి వేడుకలు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ భక్త మార్కండేయుని చిత్రపటానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సంఘం హనుమండ్ల నవీన్ మాట్లాడుతూ... శ్రీ భక్త మార్కండేయుని ఆశీస్సులతో పద్మశాలీలు యాసించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదగాలని,రాజకీయాలకు అతీతంగా పద్మశాలీలు ఏకమై రాజ్యాధికారంలో భాగస్వామ్యం కొరకై పోరాడాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చిందం శ్రీనివాస్ ,వాసం శ్రీనివాస్ ,అనుమండ్ల రాజేశం ,పోతు రమేష్, ఇట్టే



భూమయ్య, పడాల వెంకటేష్ ,బింగి రాజేష్ ,హనుమండ్ల నవీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఘనంగా మార్కండేయస్వామి మహర్షి జయంతి వేడుకలు

తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1 దండేపల్లిదండేపల్లి మండల కేంద్రంలోనూ పద్మశాలి కులబంధువుల ఆరాధ్య దైవమైన మార్కండేయస్వామి మహర్షి జయంతి పురస్కరించుకోని దండేపల్లిలో పద్మశాలి సంఘ భవనంలో శనివారం మార్కండేయ స్వామి జయంతి వేడుకలను సంఘం నాయకులు వైభవంగా నిర్వహించారు ముందుగా ఆలయంలో అర్చకుడు బూర్ల వెంకటేశ్వ ర్లు భీమండి కి చెందిన పురోహితులు జంజిరాల నంబయ్య అధ్వర్యంలో శ్రీమార్కండేస్వామికి మహారుద్రభిషేకంతో పాటు ప్రత్యేక పూజలను నిర్వహించగా పద్మశాలి కులబందువులు ప్రత్యేక పూజలతో మొక్కులు చెల్లించుకున్నా రు. అనంతరం పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు నోదాల శంకర్ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు వడ్డెపల్లి దేవయ్య, ఎనగందుల



సుబ్బయ్య దేవేందర్ శ్రీనివాస్, శంకర్. రామస్వామి, తిరుపతి, సత్యం, కుడికాల రాజ్ కుమార్ . బోల్లి శ్రీనివాస్, దావనపల్లి సత్తన్న, కడారి పెద బుచ్చన్నలు, మహిళలు శంక రమ్మ, పద్మ, వెంకటలక్ష్మి, బ్యాగలక్ష్మి, యశోదలు పాల్గొన్నారు,,

# రాష్ట్రపతిని అవమానించిన సోనియా....

**-క్షమాపణ చెప్పాలి..బీజేవైఎం మదన్.**

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 1: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ను సోనియాగాంధీ పూర్ లేడీ, రబ్బర్ స్టాంప్ అని అవమానించడం కోట్లాది గిరిజనులను అవమానించడమేనని ఇది దారుణమని బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి గుగులోతు మదన్లాల్ అన్నారు.శనివారం ఆయన



మీడియాతో మాట్లాడుతూ.. గిరిజన తెగల నుంచి ఆదివాసీ మహిళగా ఎంతో శ్రమించి దేశంలోనే అత్యున్నత స్థాయికి ఎదిగిన ద్రౌపది ముర్ము ను చూసి ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా జీర్ణించుకోలేకపోతోందని విమర్శించారు. వెంటనే సోనియా అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము కు,దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు.

# ఘనంగా శ్రీ భక్త మార్కండేయూని జయంతి వేడుకలు

జైపూర్ ఫిబ్రవరి 1(తెలంగాణ పత్రిక ):జైపూర్ మండల కేంద్రంలో శనివారం పద్మశాలీల ఆరాధ్య దైవం ఋషి సంస్కృతి అయినా శ్రీ భక్త మార్కండేయ మహాఋషి జయంతి వేడుకలు మండల పద్మశాలి సంఘం మరియు శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా శ్రీ భక్త మార్కండేయుని చిత్రపటానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు వేముల మల్లేష్, మరియు ప్రధాన కార్యదర్శి దుస్స భూమన్న మాట్లాడుతూ... శ్రీ భక్త మార్కండేయుని ఆశీస్సులతో పద్మశాలీలు యాసించే స్థాయి నుండి శాసించే స్థాయికి ఎదగాలని,రాజకీయాలకు అతీతంగా పద్మశాలీలు ఏకమై రాజ్యాధికారంలో భాగస్వామ్యం కొరకై పోరాడాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షుడు



కర్నె భూమన్న, డా: శంకర్ చిలకని వెంకటేష్, దేవయ్య, రాము,మల్లేష్, తదితరులు పాల్గొన్నారు..

# అక్రమ నిర్మాణాల కొల్చివేత...

రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 01,తెలంగాణ పత్రికరాజేంద్రనగర్ మైలార్దేవ్పల్లి పోలీస్టేషన్ పరిధిలోని అక్రమ నిర్మాణాలపై రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ ఎసిపి శ్రీధర్ కొరడా ఝళిపించారు. శనివారం నాడు మైలార్దేవ్పల్లి దుర్గానగర్ ఫుట్పాత్ పై అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టారు.రోడ్డుకు ఇరువైపులా ఫుట్ పాత్ ఆక్రమణలను జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్ ఆదేశాలతో రంగంలోకి దిగిన సిబ్బంది అక్రమ నిర్మాణాలను కొల్చివేశారు.మైలార్దేవ్పల్లి దుర్గానగర్ ఫుట్పాట్ పై వెలసిన అక్రమ నిర్మాణాలను పోలీస్ బందోబస్తు నడుమ కూల్చివేతలను చేపట్టారు. ప్రభుత్వ స్థలాలలో నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.




# విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వేళ

**-స్వీయ అనుభవం కోసమే స్వపరిపాలన**
**-ఘనంగా విద్యార్థుల స్వయం స్వపరిపాలన దినోత్సవం**

తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి ఫిబ్రవరి 01సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని వర్ధాపురం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 21 మంది విద్యార్థులు ఉపాధ్యాయులు పాత్రలతో తోటీ విద్యార్థులకు బోధన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, నాయకులుగా ప్రజా ప్రతినిధులుగా అధికారులుగా పాత్రలు విద్యార్థులే ఉపాధ్యాయులకు చక్కటి పాటలను బోధించారు.జిల్లా కలెక్టర్ గా మీనాక్షి, ఎమ్మెల్యే గా అనూష, డిఈవో గా షర్మిల పాఠశాలను సందర్శించి పాఠశాల తనిఖీలు చేయడం ఆకట్టుకుంది అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా నూకపంగు సంగీతతో పాటు ఉపాధ్యాయులుగా ఇతర విద్యార్థులు వ్యవహరించారు. పల్లె. ప్రశంస తెలుగు ఉపాధ్యాయురాలుగా వ్యవహరించారు.




ప్రధానోపాధ్యాయులు డి వెంకటేశ్వర్లు విద్యార్థులను అభినందించారు. స్వ పరిపాలన దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థులకు అల్లిపురం కాంప్లెక్స్ చైర్మన్ ఎం శేశిరెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా హెచ్. ఎం మాట్లాడుతూ సమాజంలో విద్యార్థులను సమాజాన్ని సరైన మార్గంలో ముందుకు తీసుకెళ్లడంలో ఉపాధ్యాయుని కృషి అనిర్వచీయమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిక్షం, రాజశేఖర్ రెడ్డి, రామకృష్ణ, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే జారె ఐడీసి చైర్మన్ మువ్వా

దమ్మపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 1మొద్దులగూడెం గ్రామంలో మేడా అప్పారావు కుమారుని వివాహ వేడుకలో పాల్గొని పెళ్లికుమారుడిని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.మల్కారం గ్రామంలో మాజీ ఎంపీటీసీ నాయుడు శ్రీను మనవడి అన్నప్రాసన వేడుకలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు..అదే గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న దేరంగుల సూర్యం, కందుల నరసయ్య ని పరామర్శించి పెరాలసిస్తో బాధపడుతున్న బొమ్మగాని జయరాం కి ఫిజియోథెరపీ చేశారు.... కోడిసెలగూడెం గ్రామంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన పెనుబల్లి భరత్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారుగండుగులపల్లి గ్రామంలో కూకలకుంట వెంకటేశ్వరరావు అమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# మృతుని కుటుంబానికి పరామర్శ ...

పరామర్శించిన మాజీ మంత్రి సత్యావతి రాథోడ్, మాజీ ఎంపీ సీతారాం నాయక్ లుపెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 01. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్ర పరిధిలోని, మచ్చర్ల గ్రామం, రేగడి తండా.తెలంగాణ ఉద్యమకారులు, బి.ఆర్.ఎస్. రాష్ట్ర సీనియర్ నాయకులు బానోత్ రవికుమార్ తండ్రి, బిచ్యా నాయక్ (86) అనారోగ్యంతో మృతిచెందగా, వారి చిత్రపటానికి పూలమాలలు వేసి,. నివాళులర్పించి, రవికుమార్ కుటుంబ సభ్యులను, ఎం ఎల్ సి. సత్యవతి రాథోడ్ మాజీ మంత్రి, మహబూబాబాద్ మాజీ ఎంపీ. ప్రొఫెసర్ సీతారాం నాయక్ లు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చెల్పూరి వెంకన్న, జలగం సంపత్



రావు, బొమ్మకంటి వెంకన్న, శ్రీను నాయక్, ఎడ్ల రమేష్, పింగిలి శ్రీనివాస్, వేణు మాధవ్ రెడ్డి, బోడ వెంకన్న, సంతోష్ , మహిపాల్, బుర్క ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ ను సన్మానించిన బీజేపీ నాయకులు

కుకునూరుపల్లి, ఫిబ్రవరి 01, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరుపల్లి మండల తహసీల్దార్ సుజాతను శనివారం బీజేపీ యువ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు శాలువాతో తహసీల్దార్ ను సన్మానించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ నాయకులు రెడ్డమైన లింగం ముదిరాజ్, కోరే సంతోష్, భూర్గు కనకరాజు తదితరులు ఉన్నారు.



# ఘనంగా శ్రీ భక్త మార్కండేయ జయంతి వేడుకలు..

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 01సదాశివపేట పట్టణంలో శనివారం నాడు పద్మశాలీల ఆరాధ్య దైవం ఋషి సంస్కృతి అయినా శ్రీ భక్త మార్కండేయ మహాఋషి జయంతి వేడుకలు లోపలి కోట పద్మశాలి సంఘం నుంచి ఈశ్వర మార్కండేయ మందిరం వరకు కలిశంబుల ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో సదాశివపేట పట్టణ అధ్యక్షుడు మునిపల్లి విశ్వనాథం , రామకృష్ణ, నాగారం గోపాల్, మధునాల కాశీనాథం గజం సురేష్, నాగారం నర్సింలు,గున్నాల సత్యం, పోల వెంకటేశం, పోల ఆంజనేయులు, పద్మ గణేష్, తదితరులు పాల్గొన్నారు



# సీఐ కి పాత్రికేయుల సన్మానం...

జగిత్యాల జిల్లా తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 01ు02ు2025ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికైన నిరంజన్ రెడ్డి ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికైన జగిత్యాల జిల్లా మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎనుముల నిరంజన్ రెడ్డిని శనివారం పాత్రికేయులు సన్మానించారు.పోలీస్ శాఖలో సమర్థవంతమైన విధులు నిర్వర్తించడమే కాకుండా జగిత్యాల జిల్లాలో నక్సలైట్ల కార్యకలాపాలను అడ్డుకోవడంతో పాటు వారిపై ఉక్కుపాదం మోపిన సీఐ నిరంజన్ రెడ్డి కి పోలీస్ శాఖలో దేశ అత్యున్నత ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపిక చేయడం గర్వకారణమని పాత్రికేయులు



కొనియాడారు.మెట్పల్లి సీఐ కార్యాలయంకు వెళ్లిన జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఉపాధ్యక్షులు తిరుణగరి శ్రీనివాస్, మెట్పల్లి పాత్రికేయుడు ఎండి వసిమ్ లు సీఐ నిరంజన్ రెడ్డినీ శాలువాలతో సన్మానించి భవిష్యత్ లో మరిన్ని పథకాలు ఎందుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం ప్రజాపక్షం దినపత్రిక డైరీని జగిత్యాల జిల్లా ప్రజాపక్షం ప్రతినిధి సీఐ నిరంజన్ రెడ్డికి పాత్రికేయులు వసీమ్, శ్రీనివాస్ లతో కలిసి అందించారు.

# సోనియా గాంధీ దిష్టిబొమ్మ దహనం చేసిన భాజపా నాయకులు...



పాలకుర్తి,ఫిబ్రవరి 01(తెలంగాణ పత్రిక):భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పై ప్రతిపక్ష నేత సోనియాగాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా అధ్యక్షులు లకావత్ రవి కుమార్ ఆధ్వర్యంలో స్థానిక మండల అధ్యక్షులు మారం రవికుమార్ అధ్యక్షతన స్థానిక రాజీవ్ చౌరస్తాలో సోనియా గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయటం జరిగింది. ఈ సందర్భంగా సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్ మాట్లాడుతూ సోనియా గాంధీ పార్లమెంటులో రాష్ట్రపతి ,గిరిజన మహిళ ద్రౌపది ముర్ము ప్రసంగాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఓల్డ్ పూర్ లేడీ అని ,రాహుల్ గాంధీ మాట్లాడుతూ వెరీ బోరింగ్,నో కామెంట్ అని అనుచిత వ్యాఖ్యలు చేయడం వారి యొక్క దురాహంకారానికి నిదర్శనం అని, నిరుపేద మహిళలు గిరిజనులు దళితుల పట్ల వారి వ్యాఖ్యలు సరికావని ,అతి త్వరలోనే గిరిజనులు దళితులు కాంగ్రెస్ పార్టీకి సరైన బుద్ధి చెప్తారని, పేదలంటే వారికి చిన్న చూపు అని ,పక్క దేశం నుంచి వచ్చి ఈ దేశం తిండి తింటూ ఈ దేశంలో నుండి వచ్చిన రాష్ట్రపతిపై ఇలా మాట్లాడడం సిగ్గుచేటని, పక్క దేశం నుంచి వచ్చిన మహిళను కూడా గౌరవంగా చూసుకోవడం భారతమాత ముద్దుబిడ్డలకే సాధ్యమని, ఇటువంటి పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడితే సహించేది లేదని అన్నారు, ఈ విషయాన్ని దేశ ప్రజలు గమనిస్తున్నారని , కాంగ్రెస్ కు సరైన బుద్ధి చెప్తారని రాష్ట్రంలోనే కాదు మరి ఎక్కడ కూడా కాంగ్రెస్ పార్టీని గెలువకుండా ఇంటికి పంపిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కమ్మగాని శ్రీకాంత్, గౌడ్, వడ్లకొండ రవి, రచ్చ కుమార్ ,రాయపర్తి మండల అధ్యక్షులు నూనె అనిల్, తొర్రూర్ అర్బన్ రూరల్ మండల అధ్యక్షులు రాజేష్, గట్టు రాంబాబు, జిల్లా కౌన్సిల్ సభ్యులు మంచినీళ్ళ ఉపేందర్ రెడ్డి, పూజారి రమాకాంత్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ రామారావు, మండల ప్రధాన కార్యదర్శులు వేల్పుల దేవరాజు, పెనుగొండ సోమేశ్వర్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కాసోజు సమ్మయ్య చారి, మాజీ ఎంపిటిసి సభ్యులు కొడిశాల యాదగిరి, పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్, మండల ఉపాధ్యక్షులు హరికృష్ణ, ఈర్ల రాజు, బో నగిరి శ్రీను , ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మామిళ్ళ వెంకన్న, పూజారి మహేష్, పాలకుర్తి నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ శివ, ఘనగాని రాజు, మొగిలి వంశీ, గుగ్గిళ్ళ ముకుందం, రాజు నాయక్, శంకర్ నాయక్, బెల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# నమ్మిన సిద్ధాంతం కోసం వసంత కృషి





మాజీ జెడ్పిటిసి కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి భూమేశ్వర్నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి పేదలకు సేవచేసిన ప్రజల మనిషి మాజీ జెడ్పిటిసి గజ్జెల వసంత అని సిపిఐ జగిత్యాల జిల్లా సహాయ కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ అన్నారు. జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకురాలు మాజీ జెడ్పిటిసి గజ్జల వసంత ఇటీవల మృతి చెందగా గజ్జెల స్వామి కుటుంబాన్ని శనివారం ఇరుగురాల భూమేశ్వర్, తదితరులు పరమర్శించి సానుభూతి తెలిపారు.విప్లవ ఉద్యమంలో పనిచేసిన వామపక్ష భావజాలం కలిగినవసంత తను నమ్మిన పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేశారని భూమేశ్వర్ అన్నారు.మాజీ జెడ్పిటిసి గజ్జల వసంత మరణం చాలా బాధాకరనీ పేర్కొంటూ ఆమె మృతి పేద ప్రజలకు తీరని లోటన్నారు.దోపిడి వర్గాలకు వ్యతిరేకంగా పోరాడినటువంటి వ్యక్తి వసంత అని ఆమె త్యాగాలు వెలకట్టలేవని చెబుతూ .ఆమె మృతి పట్ల ప్రగాఢమైన సానుభూతి తెలియజేస్తూ సంతాపం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు శనిగారపు ప్రవీణ్, డిహెచ్పిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాచర్ల సురేష్, డిహెచ్ పీ ఎస్ మండల కన్వీనర్ బొమ్మన పురుషోత్తం, మాజీ ఎంపిటిసి ఆత్మకూరి చందు, జుట్టు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి స్టూడెంట్ కు"అపార్ ఐడి కార్డ్" అవసరం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 01)మండల విద్యాధికారి,సదాశివపేట మండలం.ఈరోజు సదాశివపేట పట్టణంలో గల రవీంద్ర మోడల్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ నూతన ఉన్నత పాఠశాల, రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.జిల్లా విద్యాశాఖాధికారి గారి ఆదేశం ప్రకారం మండలంలో గల అన్ని యాజమాన్యాల పాఠశాలల మరియు కళాశాలకు మీ పరిధిలో గల ప్రతి స్టూడెంట్ కు అపార్ ఐడి కార్డ్ (ఆటోమేటెడ్ పర్మనెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ ఐడి కార్డ్) రావాలంటే స్టూడెంట్ వివరాలు ఆన్ లైన్ లో పూర్తి చేయాలని,వివరాలు పూర్తి చేసినట్లయితే ప్రతి స్టూడెంట్ అపార్ ఐడి కార్డ్ తొందరగా పొందగలుగుతారని, రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాలలోని సమావేశాన్ని ఏర్పాటు చేసి పిజిహెచ్ఎం రవీంద్రనాథ్, ఇన్చార్జి హెచ్.ఎం నిజాముద్దీన్, హెచ్.ఎం సరిత మరియు టీచర్స్ తో సమావేశం ఏర్పాటు చేసి పై విషయాన్ని తెల్పడం జరిగిందని,రవీంద్ర మోడల్ ప్రాథమిక పాఠశాలలో గల ప్రతి తరగతి లోని ప్రతి స్టూడెంట్ ఎఫ్.ఎల్.ఎన్ అంశాలను పరిశీలించడం జరిగిందని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో టీచర్స్ మరియు సిఆర్పి రాజేశ్వర్ పాల్గొన్నారని మండల విద్యాధికారి ఎన్.శంకర్ తెలిపారు.

# బిసి గర్జన సభకు బి.ఆర్.ఎస్ శ్రేణుల మద్దతు



పాలకుర్తి ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ శ్రేణుల మీడియా సమావేశంమండల అధ్యక్షుడు పసునూరి నవీన్ మాట్లాడుతూ.బిసి గర్జన సభకు బిసి బిఆర్ఎస్ శ్రేణుల మద్దతు


మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం బిసి గర్జన సభకు బిసిలు కలిసి కట్టుగా వచ్చి విజవంతం చేయాలి.స్థానిక సంస్థ ఎన్నికలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి.జనాభా ప్రాతిపదికన బీసీలకు అన్ని రాజాకీయా పార్టీలు సముచిత స్థానం కల్పించాలి.బిసి నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వెంటనే రద్దు చేయాలి.బిసిల రక్షణ కోసం అట్రాసిటీ చట్టం తేవాలి.బిసి విద్యార్థులకు పూర్తి ఫీజు రీఎంబర్స్మెంట్ చెల్లించాలి.చేతి కుల వృత్తులను పరిశ్రమలుగా గుర్తించి ప్రోత్సహించాలి.బిసి పేద బిడ్డలకు ప్రభుత్వం భూములు పంపిణీ చేయాలి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షులు కడుదుల కర్ణాకర్ రెడ్డి, జిల్లా నాయకులు బానోత్ మహేందర్ నాయక్, కోల నారాయణ గౌడ్, పసులది వెంకటేష్, గుణ మధు,కమ్మగాని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

# మధ్యతరగతికి మరింత ప్రయోజనం చేకూర్చేలా బడ్జెట్ ఉంది

కేంద్ర బడ్జెట్ చాలా గొప్పగా ఉందని కేంద్ర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. రూ. 12 లక్షల వరకు ఆదాయ పన్ను మినహాయింపును ఇవ్వడం చరిత్రాత్మకమని ప్రశంసించారు. దీనివల్ల మధ్యతరగతికి మరింత ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. పార్టీలకు అతీతంగా బడ్జెట్ ను స్వాగతించాల్సిన అవసరం ఉందని తెలిపారు. గురజాడ అప్పారావు మాటలతో నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించడం తెలుగువారందరికీ గర్వకారణమని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రూ. 15 వేల కోట్ల జల్ జీవన్ మిషన్ నిధులను వినియోగించుకోలేదని విమర్శించారు. ఈ మిషన్ కింద చేపట్టే పనుల గడువు ముగుస్తుండటంతో... గడువు పొడిగించాలని చంద్రబాబు కోరారని... దీంతో మిషన్ పనులను 2028 వరకు పొడిగించారని తెలిపారు. దీని వల్ల రాష్ట్రంలో ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా తాగు నీరు అందించేందుకు ఉపయోగపడుతుందని చెప్పారు. ఎంఎస్ఎంఈలకు బడ్జెట్ లో ప్రాధాన్యతను కల్పించడం, ఉడాన్ పథకాన్ని మరో 10 ఏళ్లు పొడిగించడం గొప్ప విషయాలని అన్నారు.

# కెసిఆర్ ను ప్రజలే ఫామ్ హౌస్ పంపిరి

**-కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్.**



కెసిఆర్ వైఖరిపై ధ్వజం. రాజన్న సిరిసిల్ల బ్యూరో. ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక). కెసిఆర్ ను ప్రజలే ఫామ్ హౌస్ కు పంపించారని సింహం నిద్ర లేచింది అంటూ మాట్లాడడం పై సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ 2023 నవంబర్లో ప్రజలు కొట్టిన దెబ్బకు కుంభకర్ణుడిలా ఏడాదిన్నర పాటు ఫామ్ హౌస్ లో నిద్రపోయి ఇప్పుడు తానేంటో చూపిస్తానంటూ నంగనాచి మాటలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచ మేధావులలో ఒకడిగా ప్రకటించుకున్న కేసీఆర్ కట్టిన కాళేశ్వరం కూలేశ్వరం అయ్యిందని కాంగ్రెస్ కట్టించిన శ్రీరామ్ సాగర్ ద్వారా నీళ్లు అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలపై ప్రేమతో కెసిఆర్ ఫామ్ హౌస్ నుంచి బయటకు రాలేదని మరోసారి ప్రజలను వంచించే ఉద్దేశంతో మాట్లాడుతున్నారని ఆరోపించారు. కెసిఆర్ కుటుంబ కంపెనీ ల వ్యవహరించి 16 లక్షల కోట్ల మిగులుతో ఉన్న రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల్లో ఉంచారని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు గుర్తుకురాని బీసీలు ఇప్పుడు గుర్తుకొచ్చారా అంటూ నిలదీశారు. ఢిల్లీ లిక్కర్స్ మర్చిపోకముందే కేరళ లిక్కర్స్ లో కవిత పేరు వినిపిస్తోందని అన్నారు. తన అనుభవంతో ప్రభుత్వానికి సలహాలు ఇస్తే తీసుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధంగా ఉన్నారని అసెంబ్లీ కి రావడం చేతకాక కేసీఆర్ వ్యవహరిస్తున్న తీరును తప్పు పట్టారు. అడ్డగోలుగా మాట్లాడితే ప్రజలు సహించబోరని అన్నారు. సమావేశంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులే నాయకులైన వేళ...





**-సిద్ధార్థలో ఘనంగా మాక్ అసెంబ్లీ**

పాలకుర్తి,ఫిబ్రవరి 01(తెలంగాణ పత్రిక): విద్యార్థులే రాజకీయ నాయకులయ్యారు. ఒకరు సీఎం, మరొకరు డిప్యూటీ సీఎం, ఇంకొకరు ప్రతిపక్ష నేత.. మరికొంతమంది మంత్రులు, ఎమ్మెల్యేలు. వారి మధ్య వాద ప్రతివాదాలు. ఆలోచింపజేసే చర్చలు. వీటన్నింటికీ మండల కేంద్రంలోని సిద్ధార్థ విద్యాలయంలో శనివారం నిర్వహించిన మాక్ అసెంబ్లీ వేదికగా నిలిచింది. పాఠశాల ప్రిన్సిపాల్ జె.రవీందర్, కరస్పాండెంట్ జె.ఊర్మిళ నేతృత్వంలో 9వ తరగతి విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గవర్నర్ గా పి. శివప్రసాద్, సీఎంగా కె.అఖిల్, స్పీకర్ గా ఆర్. హర్షిణి, డిప్యూటీ సీఎంగా ఎల్. సుప్రియ, ప్రధాన ప్రతిపక్ష నేతలుగా అభినయ్, వేణు, వివేక్, కె.యశ్వంత్ లు వ్యవహరించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకుల వేషధారణలో విద్యార్థులు అలరించారు. అచ్చం నిజమైన నాయకుల్లా మాట్లాడుతూ వివిధ అంశాలపై చర్చించారు. వారి మధ్య జరిగిన వాద ప్రతివాదాలు చూపరులను కట్టిపడేశాయి. లెక్కలతో సహా వారు మాట్లాడిన తీరు ప్రతి ఒక్కరినీ మంత్రముగ్ధులను చేసింది. నేటి బాలలే రేపటి నాయకులు అన్న చందంగా కార్యక్రమం ఆద్యాంతం విద్యార్థులు తమ ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా విద్యార్థులు, వారికి శిక్షణ ఇచ్చిన సోషల్ టీచర్ బి. వెంకట సోములు, ఇతర టీచర్లు, సిబ్బందిని పాఠశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ అభినందించారు.

# నేడు వరంగల్ బీసీ గర్జన సభను జయప్రదం చేయండి

**-చిన్నాబత్తిని బాలరాజు**




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 02ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఆధ్వర్యంలో వరంగల్ లో 02-02-2025న జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి బీసీ గర్జన మహాసభను జయప్రదం చేయాలని తొగట సంఘం రాష్ట్ర అధ్యక్షులు చిన్నాబత్తిని బాలరాజు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..రానున్న రోజులలో తొగట సంఘమునకు ఈ భారీ బహిరంగ సభ ఒక మంచి అవకాశం కల్పిస్తుందని,తెలంగాణ రాష్ట్రంలో మనకంటూ ఒక స్థానం ఏర్పడుతుందని, అన్ని రాజకీయ పార్టీలు మనని గుర్తిస్తాయని, అప్పుడే ప్రభుత్వ ద్వారా మనకు రావాల్సిన హక్కులు విధులను సంపాదించుకోవచ్చు అని తెలిపారు.ఈ భారీ బహిరంగ సభకు ప్రతి గ్రామము నుండి తొగుట కులస్తులు విధిగా హాజరుకావాలని కోరారు.

# రవాణా శాఖ కర్యాలయానికి స్థలం కేటాయించాలి



జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 01ు02ు 2025రవాణా శాఖ కర్యాలయానికి స్థలం కేటాయించాలిజగిత్యాల ప్రతినిధి :జగిత్యాల జిల్లా రవాణా శాఖ కార్యాలయానికి స్థలం కేటాయించాలని జిల్లా రవాణా శాఖ అధికారులు, ఆర్ టీ ఏ సభ్యులు ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని కోరారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో శనివారం ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డిని ఆయన నివాసం ఇందిరా భవన్ లోజిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ , ఎం వి ఐ లు రామారావు, అభిలాష్, ప్రమీల,ఆర్టిఏ సభ్యులు కమటాల శ్రీనివాస్ లు కలిశారు. ప్రస్తుతమున్న కార్యాలయ స్థలము జిల్లా కేంద్రానికి దూరం కావడమే కాకుండా పూర్తి అరకొర వసతులతో ఉందని గతంలో కార్యాలయానికి కేటాయించిన స్థలము వరద కాలువను ఆనుకొని ఉండడంతో కార్యాలయానికి వివిధ అవసరాలతో విచ్చేసే వాహనదారులకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉందనిఎమ్మెల్సీకి వివరించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు ఇట్టి విషయమై పూర్తిస్థాయిలో ఆలోచించి ప్రజలకు అందుబాటు లో ఉండి భావి తరాలకు ఉపయోగం పడే విధంగా స్థలాన్ని కేటాయించాలనిజీవన్ రెడ్డిని కోరామని ఆర్టీఏ సభ్యులు శ్రీనివాస్ చెప్పారుసానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కార్యాలయ స్థల సేకరణ కొరకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని కమటాల శ్రీనివాస్ వివరించారు.ఎమ్మెల్సీని కలిసిన వారిలో ప్రయివేట్ బస్ సర్వీస్ అసోసియేషన్ ప్రతినిధులు మాదాడి సుధాకర్ రావు, ఎగ్బల్ ఉస్సేన్, శ్రీనివాస్, తదితరులున్నారు.

# ముదిరాజ్ లు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలి.

**-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.**

**-ముదిరాజ్ జిల్లా కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం.**

రాజన్నసిరిసిల్ల బ్యూరో. ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక) ముదిరాజ్ కులస్తులు రాజ్యాధికారం దిశగా అడుగులు వేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన జిల్లా ముదిరాజ్ సంగం కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులకు అండగా ఉంటుందని తెలిపారు. గ్రామాలలో ప్రశ్నించే వారికి గుర్తింపు ఉంటుందని అన్నారు. బిసి ఎస్సి ఎస్టి బిడ్డలకు అండగా ఉంటూ ముందుకు సాగాలని కార్యవర్గాన్ని కోరారు. మధ్య మానేరులో చేపలు పట్టేవారికి ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుంది ముదిరాజులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కుల గణన ద్వారా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతుందని అన్నారు. రానున్న రోజుల్లో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు కలిసికట్టుగా ముందుకు సాగాలని సూచించారు. ప్రభుత్వం ముదిరాజులకు అండగా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం...

-మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్

-ఆరుట్లలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మంచాల ఫిబ్రవరి 01(తెలంగాణ పత్రిక):–సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం లాంటిదని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో మంజూరైన ఆరుట్ల గ్రామానికి చెందిన మానిపాటి గణేష్ 60,000 రూపాయలు,చీమల శివ 14000 రూపాయల చెక్కులను వారికి అందజేశారు. ఈ సందర్బంగా డైరెక్టర్ సాతిరి ఎల్లేష్ మట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన ప్రజలను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ ప్రభుత్వం సామాన్య ప్రజలకు నాణ్యతమైన వైద్య సేవలు అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ చేయూతనిస్తుందని వెల్లడించారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆపద్బాంధవుడుగా ఆదుకునే ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రభుత్వం నుండి పేద ప్రజలకు అందే ప్రతి సంక్షేమ పథకాన్ని లబ్ధిదారులకు అందించాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో



మాజీ సర్పంచులు సుంకరి పాండరీనాథ్,అనంగళ్ల యాదయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు రావుల భాషయ్య,మార సురేష్,అంతటి రాజు గౌడ్,వెదిరే రమణారెడ్డి,బుట్టి కృష్ణ,చెరుకు నర్సింహా,సుంకరి ప్రవీణ్,వస్పరి కుమార్,కంబాలపల్లి బుగ్గరాములు,నూకం బాలరాజు,ఆర్ల శ్రీకాంత్,ఎండి గాలెబ్,రావుల యాదయ్య,ఎండి రఫీక్ యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# విలేకరుల సమావేశంలో ఆ శాఖ అధికారి

-పులిగుండాల ఎకో టూరిజం అభివృద్ధికి ప్రణాళికలు..!

-త్వరలో సంబంధిత శాఖల తో

-కమిటీ ఏర్పాటు..!

-జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్

తెలంగాణ పత్రిక ప్రతినిధి/ ఖమ్మంఖమ్మం జిల్లా లో పులిగుండాల చెరువు నందు బోటింగ్ పక్షులను వీక్షించుట ట్రెక్కింగ్ రాత్రి సమయములలో నక్షత్రముల వీక్షణ కొరకు అటవీ ప్రాంతంలో క్యాంపులు ఏర్పాటు చేయనున్నట్లు తద్వారా అడవిలో సఫారీ చేయుట వృక్షజాలం జంతుజాలం గురించి అధ్యయనం చేయుటకు అవకాశాలు మెండుగా ఉన్నాయని జిల్లా అటవీ శాఖ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ అన్నారు. శనివారం జిల్లా అటవీశాఖ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఖమ్మం జిల్లా పర్యటక రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు జిల్లాలోని సంబంధిత శాఖలతో కలిసి ఒక పర్యాటక కమిటీని ఏర్పాటు చేసి త్వరలో మీటింగ్ నిర్వహించి పులిగుండాల ఎకో టూరిజం ప్రాంతాన్ని స్థిరమైన పర్యాటక కేంద్రంగా రూపుదిద్దుకునేందుకు కృషి చేయడం జరుగుతుందని దీని ద్వారా ఖమ్మం జిల్లా చుట్టు ప్రక్కల ఉన్న ప్రదేశాల నుండి



పర్యాటకులు అత్యధికంగా పెరగడమే కాకుండా అక్కడ ఉన్న స్థానికులకు ఉపాధి ఆదాయ వనరులు పెరుగుతాయని తద్వారా అటవీ మరియు వన్యప్రాణ సంరక్షణపై అవగాహన పెరిగి అటవీ రక్షణ పటిష్టంగా అమలవుతుందని అన్నారు. ఎకో టూరిజం అభివృద్ధి చేసేందుకు జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజ,దీక్ష రైనా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి. మంజుల ఏ సి ఎఫ్ సత్తుపల్లి ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ జి ఉమా ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తల్లాడ అటవీ రేంజ్ అధికారులు ఇటీవల పులి గుండాల ఎకో టూరిజం ప్రాంతాన్ని సందర్శించి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# వేల గొంతులు లక్ష డప్పుల వాల్ పోస్టర్ కరపత్రాల విడుదల...

ధర్మసాగర్ ఫిబ్రవరి 1 ( తెలంగాణ పత్రిక):శనివారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో వేల గొంతులు లక్ష డబ్బులు కరపత్రాలు వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిది బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి విచ్చేసి మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో ఎస్సి రిజర్వేషన్లు ఏబిసిడి వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మందకృష్ణమాదిగ ఆదేశాల మేరకు లక్ష డప్పుల వేల గొంతుల కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని కావున ఈ యొక్క కార్యక్రమానికి మాదిగ మాదిగ ఉపకులాలు మాదిగ మాదిగ ఉపకులాల్లో ఎదిగిన వంటి ప్రజాప్రతినిధులు ప్రతి మాదిగ సోదర సోదరీమణులు తప్పకుండా హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. డప్పు కళాకారులు ప్రతి కళాశాల నుండి ప్రతి యూనివర్సిటీ నుండి అధ్యాపకులు విద్యార్థులు ప్రతి మాదిగ సామజిక వర్గం బిడ్డలు భుజాన డప్పును వేసుకొని మాదిగల సాంస్కృతిక చిహ్నంగా ఉన్నటువంటి డప్పును ప్రతి ఒక్కరూ విధిగా తీసుకొని రావాలని ప్రపంచంలోనే అతిపెద్ద భారీ సంస్కృతిక మహా ప్రదర్శన లక్షల డప్పులతో మొట్టమొదటిసారిగా హైదరాబాద్ నగరంలో మాదిగల ఆవేదనను ప్రపంచానికి చాటింపు వేస్తున్నామని తెలియజేస్తూ



ఫిబ్రవరి 7న మాదిగ మాదిగ ఉపకులాల వారు వర్గీకరణకు మద్దతు ఇచ్చేవారు వర్గీకరణను సమర్థించే ప్రతి ఒక్కరు కూడా ఫిబ్రవరి 7 న హైదరాబాదుకు వచ్చి ఆ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ పి ఎస్ మరియు ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు ఎండి శంషుద్దీన్ ఎమ్మెస్ కే మండల అధ్యక్షుడు చిలుక రాజు మాదిగ మండల ప్రధాన కార్యదర్శి చిలుక సదానందం మాదిగమండల నాయకులు బొడ్డు ఆల్బర్ట్అన్నం మునిగాల శ్రీనివాస్ సోంపేల్లి సూరిబాబు గంగారపు కుమారస్వామిఎలా రమేష్ చిలుక గణేష్ సింగరపు పోచయ్య సింగారపు అరవింద్ గుంజా రాజా రామ్ రాజుఎర్ర శ్రీను పంబాల శోభన్ బాబుతదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బ్యాలెట్ పేపర్ పరిశీలన



-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 01:వరంగల్– ఖమ్మం– నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకై ఆర్జాలబావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ గోదాము లో ఓట్ల లెక్కింపు చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపించేందుకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, వ్యవసాయ అధికారి శ్రవణ్ తదితరులతో కలిసి ప్రభుత్వ ఆసుపత్రిలోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నికల బ్యాలెట్ పేపర్ ను పరిశీలించారు. శనివారం ఆమె జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ,సర్వే ల్యాండ్ రికార్డ్స్, ఇతర సంబంధించిన అధికారులతో కలిసి అర్జల



భావి వద్ద ఉన్న వేర్ హౌసింగ్ గోదామును పరిశీలించారు. కాగా ఎన్నికల సంఘం వరంగల్– ఖమ్మం– నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు షెడ్యూల్ జారీ చేసిన విషయం తెలిసిందే. ఈనెల 28 న ఈ ఎన్నికల పోలింగ్ జరగనుండగా, మార్చి 3 న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఇందులో భాగంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపటెందుకుగాను ఆర్జాల బావి వద్ద ఉన్న వేర్ హెూసింగ్ గోదామును ప్రతిపాదించేందుకు ఆమె పరిశీలించి ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. ఈ సందర్భంగా గోదాంలో ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాట్లు, అందుబాటులో ఉన్న స్థలం, తదితరాలన్నింటిని జిల్లా ఎస్పీ అధికారులతో ఛేరీజు వేసుకున్న అనంతరం ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ డి శ్రీనివాస్, ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, నల్గొండ తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థులకు మెడల్స్ మరియు పత్రాలు బహుకరణ

తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 01)జీనియస్ స్కూల్ అఫ్ ఎక్సలెన్స్విద్యార్థులకు ఐఐటి –జె ఈ ఈ /నీట్ / ఓలింపాడ్ – జనవరి –25 పాఠశాల స్థాయి పరీక్ష ఫలితాలలో తరగతి వారీగా ప్రథమ, ద్వితీయ స్థానాలు పొందిన ర్యాంకర్స్ కు స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు మెడల్స్ మరియు ప్రశంస పత్రాలు అందజేసినారు .ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు మాట్లాడుతూ జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఐ ఐ ఐ టీ ఎజె ఈ ఈ /నీట్ /ఒలింపిడ్ పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తున్నందుకు అభినందించారు. భవిష్యత్తులో కూడా పాఠశాలలో అన్ని పోటీ పరీక్షలకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముద్ద నాగనాథ్, కరస్పాండెంట్ రఘువర్ధన్ రెడ్డి, ప్రిన్సిపల్ ప్రణిత గారు, వైస్



ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్ గారు పాల్గొన్నారు.

# లక్ష రూపాయలకే కోటి రూపాయల ఇల్లు

-అదృష్టం వరిస్తే మీ సొంతం అంటున్న కుంచెపు రాంబాబు

తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మంఓ సామాన్యుడు కోటి రూపాయల ఇల్లు కొనుగోలు చేయడం అనేది దాదాపు అసాధ్యం. అటువంటి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తున్నారు ఖమ్మం లో ఉన్న శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ వారు. కేవలం లక్ష కే ఆ అదృష్టం వరించనుంది. లాటరీ పద్ధతిలో లక్ష కట్టిన వారికి కోటి రూపాయల ఇల్లు సొంతం కాబోతుంది. ఇంతటి సువర్ణ అవకాశాన్ని అందించబోతోంది శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్. లక్ష కట్టు – కోటి రూపాయల ఇల్లు పట్టు అంటూప్రస్తుతం ఖమ్మంలో వినిపిస్తున్న హాట్ టాపిక్ ఇదే...రియల్ ఎస్టేట్ చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది శ్రీ జయ విలాసిని డెవలపర్స్ అండ్ కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్. డాక్టర్ కుంచపు రాంబాబు ఆలోచనలో నుంచి జాలువారిన ఈ నినాదంతో ఎంతోమంది సామాన్యులకు కోటీ రూపాయల %+%ం1 ఇల్లు సొంతం కానుంది. అతి సామాన్య కుటుంబం నుంచి వచ్చిన తాను ప్రతి సామాన్యుడు తన కలల భవనము ను సొంతం చేసుకునేలా ప్రణాళికలు సిద్ధం చేశాడు. దానికి కేవలం లక్ష రూపాయలతో కూపన్ కొనడం మాత్రమే. ఇంటి నిర్మాణం జరిగిన ప్రాంతంలో ఉన్న రేటును బట్టి కోటి రూపాయల



ఇంటికి లక్ష రూపాయలతో కూపన్ కొని వంద కూపన్ లు కాగానే లైవ్ లో ప్రజలు,ప్రముఖుల సమక్షంలో లాటరీ పద్ధతుల్లో గెలిచిన వారికి సన్మానం చేసి మరీ ఆ కలల ఇంటిని బహూకరిస్తామని తెలిపారు. వినియోగదారుల విజ్ఞప్తుల మేరకు 70 లక్షల పైన కూడా ఇల్లు నిర్మించి,ఇదే పద్ధతిలో బహుకరించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఖమ్మం నగరానికి అతి చేరువలో ఉన్న రఘునాధపాలెం మండలం పోలీస్ స్టేషన్ ఎదురుగా సకల సౌకర్యాలతో ఈ వెంచర్ ఉంటుందని,ఈ సదా అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే ఈ వెంచర్లో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి ఈ స్కీమ్ లో రాయితీ కూడా ఉంటుందని తెలిపారు. నేటి మీ తెలివైన నిర్ణయమే రేపటి మీ పిల్లల బంగారు భవిష్యత్తు అని అన్నారు.

# గుండెపోటుతో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి..

రాజేంద్రనగర్ప్రతినిధి,ఫిబ్రవరి01,తెలంగాణపత్రిక..రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం నాడు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి తీవ్ర గుండెపోటుకు గురై బస్సులోమృతిచెందినసంఘటనచోటుచేసుకుంది. మెహదీపట్నం నుంచి శంకర్ పల్లి కి వెళ్తున్న సమయంలో నార్సింగి వద్దకు రాగానే తీవ్ర గుండెపోటు రావడంతో మృతిచెందినట్లు ప్రయాణికులు తెలిపారు. మృతి చెందిన వ్యక్తి జన్వడ గ్రామానికి చెందిన శెట్టి బలరాజ్ గా పోలీసులు గుర్తించారు. సంఘటన స్థలానికి నార్సింగి పోలీసులు చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉస్మానియాకు తరలించారు .



# కాంగ్రెస్ ఎన్నికల హామీలను అమలు చేయాలి

-సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ డిమాండ్

-ఫిబ్రవరి 20 న ఛలో హైదరాబాద్ ధర్నా ను జయప్రదం చేయండి

-ఆలేరు లో కరపత్రాల ఆవిష్కరణ

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 01

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరం దాటినప్పటికి ఎన్నికలలో చేసిన అనేక హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలం చెందుతున్నదని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ స్పష్టం చేశారు. ప్రభుత్వం పై వత్తిడి తేవడంలో భాగంగా ఫిబ్రవరి 20 నాడు సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో భారీ ఎత్తున ధర్నా కు పిలుపు నిచ్చిందని,ధర్నాకు సంబంధించిన కరపత్రాలను శనివారం రోజున సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయం ఆలేరు లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ..ఒక్క ఉచిత బస్సు ప్రయాణం తప్ప అదికూడా సరిపోను బస్సులు లేక ప్రయాణికులు నానా అవస్థలు పడుతుంటే సంవత్సరం కాలంగా కనీసం పట్టించుకోకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుడ్లప్పగించి చూడడమే కాకుండా,ఉన్న బస్సులను తగ్గించడం,రూటు మార్చడం



చేస్తుందని క్రమేణా ఆర్టీసీ పై భారాన్ని తగ్గించుకోవడానికి పూనుకుంటుందని ఆరోపించారు. పైలెట్ ప్రాజెక్టుగా కొన్ని గ్రామాలను ఎంపిక చేసి మండలానికొక గ్రామంలో అరకొర పథకాలను ప్రకటించడమే తప్ప ఎన్నికలలో ఇచ్చిన మెజారిటీ హామీలను అమలు చేయలేక రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం బలహీనపడుతుందని అన్నారు. గత పది సంవత్సరాల బీ ఆర్ ఎస్ కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన డబల్ బెడ్ రూమ్,దళితులకు మూడెకరాల భూమి,ఉద్యోగాలు,కే జీ టూ పీ జీ ఉచిత విద్య, రేషన్ కార్డులు లక్ష లోపు రుణమాఫీ తదితర హామీలను అమలు చేయకపోగా పూర్తిగా ప్రజా,రైతు,కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయడంతో విసిగిపోయిన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం ను అధికారంలోకి తెచ్చారని,కానీ కాంగ్రెస్ కూడా అదే తరహాలో తన పరిపాలనను తూచా తప్పకుండా అమలు చేస్తుందని,ఆవిదంగా ॥ ఉద్యమాన్ని నిర్మిస్తామని జనార్ధన్ అన్నారు.

# నిరుద్యోగులకు నిరాశ...

జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 01౦02౦2025నిరుద్యోగులకు నిరాశతాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, జగిత్యాల జిల్లాదేశంలో నిరుద్యోగం కోరలు చాస్తు రోజు రోజుకు నిరుద్యోగుల శాతం పెరుగుతుంది. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో నిరుద్యోగం విషయం ఊసే లేదు. దేశంలో నిరుద్యోగం పెరిగితే, ఆర్థిక వ్యవస్థ ప్రమాదంలో పడే అవకాశం ఉంది. మోదీ సర్కార్ ఏడాదికి 2 కోట్ల



ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మర్చింది. సర్కార్ నిర్లక్ష్యంతో పదేళ్లల్లో 20 కోట్ల ఉద్యోగాలు లభించే పరిస్థితిని యువత కోల్పోయింది. ప్రస్తుతం కేంద్రం బడ్జెట్ లో సైతం నిరుద్యోగం అంశం లేకపోవడంతో దేశంలో నిరుద్యోగిత రేటు మరింత పెరిగే ప్రమాదం ఏర్పడింది. కేంద్రం ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశలు కల్పించడంలో విఫలం అయింది.

# ఛత్తీస్ గఢ్ లో మరో భారీ ఎన్ కౌంటర్

కొంతకాలంగా మావోయిస్టులకు కోలుకోలేని ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. తాజాగా మరో ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్ గఢ్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. కాల్పుల మోతతో అటవీప్రాంతం హెూరెత్తింది. బీజాపూర్ జిల్లా గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్న ఎన్ కౌంటర్ లో ఎనిమిది మంది మావోలు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని పోలీసు అధికారులు ప్రకటించారు. ఎన్ కౌంటర్ జరిగిన ప్రాంతంలో గాలింపు చర్యలు జరుగుతున్నాయని చెప్పారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్టు సమాచారం.

# ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ.

ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి1 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోల్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక




మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్, నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి




బృందాలు, ప్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు.ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, ములుగు జిల్లాలోఉపాధ్యాయులకు సంబంధించి 09 మండలాల పరిధిలో 625 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి వెంకటేష్, ఎలక్షన్ సెల్ పర్యవేక్షకులు సలీమ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మందమర్రి మున్సిపల్ కొత్త కమిషనర్ కి కాంగ్రెస్ నాయకుల సన్మానం



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 1 (తెలంగాణ పత్రిక)మందమర్రి పట్టణ మున్సిపాలిటీ నూతన కమిషనర్ గా తుంగపిండి రాజలింగు, బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శనివారం మున్సిపల్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్లో మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబేద్కర్ చిత్రపటం, పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘన సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. మందమర్రి మున్సిపాలిటీ అభివృద్ధికి అన్ని వర్గాల నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండీ ఇషాక్, వేముల శ్రీనివాస్, తిరుమలగిరి సమ్మయ్య , పట్టణ యువ నాయకులు ఎండీ జావిద్ ఖాన్, అలువాల వెంకటేష్, గాదె రాజు, వేముల రాము, పెరుక రాజశేఖర్, రాము, అజయ్ తదితరులు పాల్గొన్నారు

## బీసీ రాజకీయ యుద్ధభేరి సభను విజయవంతం చేయండి



నూతనకల్,ఫిబ్రవరి 1(తెలంగాణ పత్రిక )నూతనకల్ మండలం మిర్యాల గ్రామంలో సన్నాహక కార్యక్రమం లో బీసీ సంఘము జిల్లా నాయకులు దరిపెల్లి వీరన్న,పసుల అశోక్ మాట్లాడుతు వరంగల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగే బీసీ రాజకీయ యుద్ధభేరి మహాసభకు నూతనకల్ మండల బీసీ సోదరులు పెద్ద ఎత్తున తరలివచ్చి మన బీసీల ఐక్యతను చాటుకోవాలని కోరారు బీసీ సంఘం జిల్లా నాయకులు , ఆనంతుల శ్రీను,వేల్పుల ఉదయ్ ,వేల్పుల రఘు,యమగాని వెంకన్న, రాచకొండ ఎల్లయ్య, చలిగంటి శ్రీశైలం, పొడేటి ప్రదీప్, సీత నరేష్, గుండెబోయిన మధు, చలిగంటి మల్లయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలి



**- జిల్లా విద్యాధికారి జ్ఞానేశ్వర్**

నర్సంపేట ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక)నారక్కపేట ఉన్నత పాఠశాలను వరంగల్ జిల్లా విద్యాధికారి . ఏమ్. జ్ఞానేశ్వర్ సందర్శించారు. ఈ సంధర్భంగా పాఠశీల రికార్డులను పరిశీలించి సంతృప్తి “ వ్యక్తం చేసారు. పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంకా సంభాషిస్తూ పరీక్షలు దగ్గర పడుతున్నందున కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధించాలిని సూచించడంతో పాటు ఈ రోజు నుండి పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులలో అందించబడుతున్న స్నాక్స్ ను స్వయంగా అందజేసారు. అదేవిధంగా పాఠశీలలో ఉన్నాటువంటి ఐ ఎఫ్ పి పానెల్ ద్వారా పాఠ్యాంశాలను లను నెచ్చికోవాలని సూచించారు. ఉపాధ్యాయులతో నిర్వహింంచిన సమావేశంలో విద్దారుల అభ్యున్నతికి మరింత చిత్తనుద్ధితో కృషి చేయాలిని సూచించారు. ఉదయం ప్రార్థనా సమయానికి హాజరైన డి ఈ డి పాఠశాలలోని అన్ని అంశాలను గురించి ప్రధానోపాధ్యాయులు ఏల్. సుధాకర్ రావుతో చర్చించినారు. ఇందులో ప్రధానోపాధ్యాయులతో పాటు ఉపాధ్యాయ బృందం ఏన్. దామోదర్, ఏ. నీలిమ, టి. సుధాకర్, ఎండి, ఆశాసుల్తాన, కె. వినోద, బి. రాజు, వెస్. మహిపాల్, సి. ఆర్.పి . రాజేందర్ పాల్గొన్నారు .

# కార్మిక హక్కులు కాలరాస్తున్న మోడీ..

**- హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..**
**- 60సం.దాటిన కార్మికులకురూ.6 వేలపెన్షనివ్వాలి..**
**- సిపిఎం,సిఐటియు: సాదుల- కుంట**

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 1: అనాదిగా వస్తున్న కార్మిక హక్కులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కాలరాస్తోందని సిపిఎం, సిఐటియు జిల్లా కార్యదర్శి లు శ్రీనివాస్,కుంట ఉపేందర్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అనుబంధమండల సదస్సు జల్లె జయరాజు అధ్యక్షతన శనివారం జరిగింది.దీనికి వారు హాజరై




మాట్లాడుతూ వృత్తులు అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి,60 సం.లు దాటిన వారికి రూ.6000 పెన్షన్ ఇవ్వాలన్నారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం సిఐటియు నేతలు గునిగంటి రాజన్న, పాపారావు, నాగన్న,రాజమౌళి,వెంకన్న,ఆవుల వెంకన్న,సంజీవరెడ్డి,సత్యం,సోమయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిఐటియు మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా అల్లపు రాములు, కార్యదర్శి మాలి జంపయ్య కోశాధికారి పింగిలి శ్రీను,ఉపాధ్యక్షులు గుగులోతు దామ, సహాయ కార్యదర్శులు జెట్టి సూరయ్య,పెంతల బుచ్చయ్య, సలహాదారులుగా మార్క సూరయ్య, పింగిలి ప్రభాకర్ తోపాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

# టాటా ఏఐఏ ఆర్థిక భరోసా...

- టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ నుంచి రూ.1కోటి 95లక్షల విలువైన చెక్కులు
- ఆత్మహత్య,విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన వారికి పరిహారం
- ప్రతి పౌరుడికి జీవిత భీమా కల్పించాలన్నదే లక్ష్యం
- సీనియర్ బ్రాంచి మేనేజర్ రామకృష్ణారెడ్డి
- సంకల్ప యాత్ర పేరుతో బీమాపై అవగాహన

చిగురుమామిడి,ఫిబ్రవరి01(తెలంగాణ పత్రిక)కరీంనగర్టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ కరీంనగర్ బ్రాంచి ఒకే రోజు రెండు కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించింది.కరీంనగర్ పట్టణం కోతి రాంపూర్‌కు చెందిన గూడ సతీష్ రెడ్డి (39) ఆత్మహత్య చేసుకోగా, జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలం రాగోజిపేటకు చెందిన అరిసెల వెంకటేశం (35) విద్యుత్ ప్రమాదంలో మరణించారు.ఇద్దరి కుటుంబాలకు టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ శనివారం సీనియర్ బ్రాంచి మేనేజర్ సూర రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా రూ.1కోటి 95లక్షల బీమా చెక్కులు అందించింది.సతీష్ రెడ్డి నాలుగు సంవత్సరాల కిందట రూ.కోటి టర్మ్ పాలసీ తీసుకోగా,వెంకటేశం రెండేండ్ల కిందట రూ.50 లక్షల టర్మ్ పాలసీతో పాటు రూ.45 లక్షల ప్రమాద బీమా తీసుకున్నారు. ఇద్దరికీ భార్యలు,పిల్లలు ఉన్నారు.టాటా ఏఐఏ సంస్థ సతీష్ రెడ్డి భార్య గూడ ఆమనికీ కోటి రూపాయల చెక్కును,వెంకటేశం భార్య అరిసెల సరితకు రూ.95 లక్షల చెక్కును వారి నివాసాలకు వెళ్లి బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శనివారం అందించారు.ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ టర్మ్ ఇన్సూరెన్స్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి కుటుంబ పెద్ద టర్మ్ ఇన్సూరెన్స్ తీసుకోవడం ద్వారా తమ కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలని ఆయన సూచించారు. ప్రతి భారత పౌరుడికి ఇన్సూరెన్స్ ద్వారా ఆర్థిక భద్రత కల్పించాలనేదే లక్ష్యంగా సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 25న గోదావరిఖనిలో సంకల్ప్ యాత్ర ఇన్సూరెన్స్ ఫర్ ఆల్ నినాదంతో భారీ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. అంతేకాకుండా రతన్ టాటా జయంతి సందర్భంగా చేసిన సేవా కార్యక్రమాలైన అనాథ ఆశ్రమంలో పిల్లలకు దుప్పట్ల పంపిణీ,వృద్ధాశ్రమం,ప్రభుత్వ




ఆస్పత్రిలో అన్నదానం వంటి కార్యకలాపాలను గుర్తు చేశారు.టాటా ఏఐఏ సంస్థ ప్రతి కుటుంబానికి జీవిత బీమా ద్వారా ఆర్థిక రక్షణ కల్పించాలనే లక్ష్యంతో పనిచేస్తోందని తెలిపారు. ఇన్స్యూరెన్స్ క్లెయిమ్ విషయంలో అపోహలు నమ్మవద్దని, నమ్మకమైన కంపెనీ నుండి ఇన్స్యూరెన్స్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో అసిస్టెంట్ మేనేజర్ ఆదర్శ్ కుమార్, వీరస్వామి,చంద్రశేఖర్, మహేందర్ బ్రాంచ్ ప్రతినిధులు గోపు బాపురెడ్డి,బొమ్మ సాయి శరణ్,గట్టు అనిల్,గొట్టే రమేష్, కె సతీష్, కె రాజేందర్,సిహెచ్ ప్రశాంత్,సత్యజిత్ పాల్గొన్నారు.ఇంటి పెద్దను కోల్పోయి దుఃఖంలో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకున్న టాటా ఏఐఏ సంస్థకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి, తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 01మండలంలోని కాట్నపల్లి , రుక్మాపూర్, చాకుంట గ్రామాల్లో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కాంగ్రెస్ నాయకులతో కలసి పరామర్శించారు. కాట్నపల్లిలో ఆత్మహత్య చేసుకుని చనిపోయిన విద్యార్థి పంబాల రాకేష్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించి భరోసా కల్పించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, మాజీ ఎం పి టి సి కట్టేకోల లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ మల్లయ్య, ఆకుల సురేష్, నాయకులు, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీలో అక్రమ నిర్మాణాలు నిలుపుదల చెయ్యాలి



**- గోండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షుడు రేగ గణేష్**

వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) ఫిబ్రవరి. 1 ములుగు జిల్లా వెంకటాపురం మండలం కొమరం భీమ్ నందు జిల్లా ప్రధాన కార్యదర్శి కనితి వెంకటకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా అధ్యక్షులు రేగ గణేష్ పాల్గొని ఏజెన్సీలో 1/70. మరియు 1/59 పెషా చట్టాలకు విరుద్ధంగా వెంకటాపురం మండలంలో 68 సర్వేనెంబర్ ప్రభుత్వ భూమిలో గిరిజనేతరులు వ్యాపార%శీ% నిమిత్తం అక్రమంగా భారీగా నిర్మాణాలు చేస్తున్నారు గ్రామపంచాయతీ అధికారులు ఏజెన్సీలో చట్టాలకు విరుద్ధంగా నిర్మాణాలకు ఎలా పర్మిషన్ ఇచ్చారని ఆయన మండిపడ్డారు, అదేవిధంగా వెంకటాపురం మండలంలో చట్టాలకు విరుద్ధంగా గ్రావెల్ ఇసుక తోలకాలు విచ్చలవిడిగా జరగడానికి రెవెన్యూ అధికారుల హస్తం ఉందని ఆయన ఆరోపించారు, ఏజెన్సీలో చట్టాలకు విరుద్ధంగా జరుగుతున్న అక్రమ నిర్మాణాలు బహుళ అంతస్తుల పై ఎల్ టి ఆర్.కేసులు నమోదు చేయాలి, 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములలో గిరిజనేతరులు అక్రమ బహుళ అంతస్తులు నిర్మిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు పెట్టి145 సెక్షన్ నమోదు చేయాలని ఆయన అన్నారు ఏజెన్సీ చట్టాల మీద అవగాహన లేని అధికారుల వల్లనే ఏజెన్సీలో చట్టాలు అమలు కావడం లేదని అన్నారు, ఏజెన్సీలో ఉద్యోగం చేస్తున్న రెవిన్యూ, ఎం పి ఓ గ్రామపంచాయతీ అధికారులకు, ఐటీడీఏ పిఓ సొరవ తీసుకొని ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని ఆయన అన్నారు, అక్రమ నిర్మాణాలు బహుళ అంతస్తుల పై ఎల్ టి ఆర్ కేసులు నమోదు చేసే వరకు ఉద్యమం ఉధృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు రేగా గణేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి కణితి వెంకటకృష్ణ సోడి వీరాస్వామి రేగా రమేష్ చేలా రామారావు తదితరులు పాలుగోన్నారు.

# ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



మునగాల – ప్రతిని, ఫిబ్రవరి 1, (తెలంగాణ పత్రిక) మునగాల మండలం రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కోటాచలం శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్పటల్ లో కొనసాగుతున్న వైద్యం, ల్యాబ్ తదితర వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులకు పరీక్షలు నిర్వహించి, సరైన వైద్యం అందించాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం సేవలపై సంతృప్తి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి డీహెచ్ఎంఓ మనోహర రాణి, కోదాడ డిప్యూటి డీహెచ్ఎంఓ జయ మనోహరి, రేపాల వైద్యులు వినయ్ కుమార్, బస్కరల్ రాజు, పనిందర్, శాంతయ్య పాల్గొన్నారు.

# మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



నర్సంపేట ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక) స్వాతంత్ర సమరయోధుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కీర్తిశేషులు కీసరి ముత్తయ్య సతీమణి శ్రీమతి కీసరి ముత్తమ్మ శనివారం రోజు ఉదయం అనారోగ్యంతో మృతి చెందగా ముత్తమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుమారులు కీసరి నరేందర్, కీసరి వెంకటేశ్వర్లు ను పరామర్శించి ఓదార్చిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ,ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, నర్సంపేట మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవికుమార్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి మోటం రవికుమార్, మాజీ వార్డు సభ్యులు పేరం బాబురావు, రాయపురం పెద్దరాజు, స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# స్వీయ అనుభవం కోసమే స్వపరిపాలన

మఠంపల్లి : ఫిబ్రవరి 1(తెలంగాణ పత్రిక సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం వర్ధాపురం గ్రామ జడ్పీ ఉన్నత పాఠశాలలో స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు స్వయంగా అనుభవం కోసమే స్వపరిపాలన దినోత్సవం నిర్వహించినట్లు వర్ధాపురం జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. వెంకటేశ్వర్లు తెలిపారు.శనివారం పాఠశాలలో నిర్వహించిన సుపరిపాలన దినోత్సవ కార్యక్రమాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఒక్కరోజు పరిపాలనలో విద్యార్థిని విద్యార్థులు నాయకులుగా ప్రజాప్రతినిధులుగా అధికారులుగా ఉపాధ్యాయులుగా తమ పాత్రలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకున్నారని అన్నారు .విద్యార్థినీ విద్యార్థులు క్రమ శిక్షణతో కూడిన విద్యను అల వర్చుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని వారు ఆకాంక్షించారు. ముఖ్యంగా పదో తరగతి చదివే విద్యార్థులకు వారి పై చదువులకు తొలి మెట్టుగా భావించి కష్టపడి చదివి పాఠశాలకు వారి తల్లిదండ్రులకు పేరు తీసుకొచ్చే విధంగా అందరూ ఉత్తీర్ణులు కావాలని పాఠశాల పేరు చిరస్థాయిగా నిలపాలని తెలిపారు . ఈ స్వపరిపాలన దినోత్సవం లో కలెక్టర్ గా అక్షయ, డి ఈ ఓ గా ఎస్. ధరణి, ప్రధానోపాధ్యాయురాలు గా యన్. మల్లేశ్వరి, ఎమ్మెల్యే గా ఎస్. నితిన్, జడ్పిటిసి గా ఆర్ స్వాతి, ఎంపీటీసీ గా ఎం .సిద్ధార్థ్, సర్పంచ్ గా బి. భాను లు వ్యవహరించారు. స్వ పరి పాలన దినోత్సవం లో పాల్గొన్న వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# నీటి సరఫరా పరిశీలనకు స్పెషల్ డ్రైవ్...

**- ఈ నెల 1 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు గ్రామాల్లో అధికారుల బృందం తనిఖీలు**

సిరిసిల్ల, ఫిబ్రవరి 01,(తెలంగాణ పత్రిక)రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని తాగునీటి సరఫరాలో లోపాలు తలెత్తకుండా, నీటి సమస్య రాకుండా కార్యాచరణ సిద్ధం చేయనున్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సరఫరాను పరిశీలించేందుకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 1 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు అధికారులు ఆయా గ్రామాల్లో పర్యటిస్తున్నారు. షెడ్యూల్ విడుదల... రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఇటీవల



జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీఓలు, మిషన్ భగీరథ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సుదీర్ఘ సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఆయా గ్రామాల్లో ఎన్ని కుటుంబాలు ఉన్నాయి? ఎన్ని నల్లా కనెక్షన్లు ఉన్నాయి..? నీటి సరఫరా పై ఆరా తీశారు. వేసవి కాలం దృష్ట్యా జిల్లాలోని అన్ని గ్రామాల్లో నీటి సరఫరాను క్షేత్రస్థాయిలోకి వెళ్లి పరిశీలించాలని, ఈ మేరకు ఆయా మండలాల వారీగా పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ అధికారులతో ఒక బృందాన్ని వేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 1వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో నీటి సరఫరాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని షెడ్యూల్ విడుదల చేశారు. అధికారుల బృందం సమస్యలను గుర్తించి, వాటిపై నివేదిక అందజేయాలని సూచించారు. దీంతో రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తుగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్ళేలా కార్యాచరణ కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సిద్ధం చేయనున్నారు.


# గీతాంజలి హైస్కూల్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నర్సంపేట ఫిబ్రవరి 01 (తెలంగాణ పత్రిక)నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఒకరోజు తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయుల వలె పిల్లలకు పాఠాలు బోధించారు. విద్యార్థులు తమ అనుభవాలను తెలుపుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఆదర్శమని, విద్యార్థులకు పాఠాలు నేర్పించడం వెనక ఉపాధ్యాయుల ఎంతో కృషి ఉందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో మంది భావిభారత పౌరులను తీర్చిదిద్ది, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గ నిర్దేశకాలుగా ఉండే ఉపాధ్యాయ వృత్తి ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించిన తీరును కొనియాడారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ఎండి షిఫా మెహవిన్, ఎంఈఓ గా పూజిత, చైర్మన్ గా ఆయేషా, ప్రిన్సిపల్ గా అక్షిత రెడ్డి సుమారు 60 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా ఉన్నారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అధిక సంఖ్య లో పాల్గొని విద్యార్థులను అభినందించారు.



# టాటా ఏఐఏ. 95 లక్షల భీమా మా చెక్కు అందజేత

కొడిమ్యాల ఫిబ్రవరి 01.తెలంగాణ పత్రిక.జగిత్యాల జిల్లా భీమారం మండలం రాగోజిపేట గ్రామస్తులు అరిసెల్లి వెంకటేశం 2023 మార్చి నెలలో టాటా ఏ ఐ ఏ. ఇన్సూరెన్స్ కంపెనీలో 50 లక్షలు విలువ చేసే టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకోవడం జరిగింది.అరిసెలు వెంకటేశం ప్రమాదవశాత్తు దసరా రోజున విద్యుత్ ఘాతంతో చనిపోవడం జరిగింది.అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.టాటా ఏ ఐ ఏ. ఇన్సూరెన్స్ కంపెనీ నుండి సాధారణ భీమా 50 లక్షలు మరియు ప్రమాద బీమా 45 లక్షలు మొత్తం కలిపి రూ. 95 లక్షలు విలువ చేసే చెక్కు వారి భార్య సరిత మరియు వారి తల్లిదండ్రులకు వారి నివాసంలో అందజేయడం జరిగింది.వారు మాట్లాడుతూ ఒక కుటుంబ యజమాని లేని పక్షంలో ఆ కుటుంబానికి అండగా ఉండే ఏకైక సాధనం ఇన్సూరెన్స్ అని కరీంనగర్ బ్రాంచ్ సీనియర్ మేనేజర్ రామకృష్ణా రెడ్డి టర్మ్ ఇన్సూరెన్స్ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. తరమించినందుకు తీసుకోవడం వల్ల ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలని లక్ష్యంతో సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రతి భారతీయునికి ఇన్సూరెన్స్ కనిపించాలని.టాటా ఏ ఐ ఏ. లక్ష్యం అన్నారు ప్రతి ఒక్కరూ నమ్మకమైన కంపెనీలో ఇన్సూరెన్స్ తీసుకోవాలని సూచించారు.ఇంటి పెద్దను కోల్పోయిన మా కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్న టాటా ఏఐఏ సంస్థకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఆదర్శ కుమార్ బ్రాంచి ప్రతినిధులు బాపు రెడ్డి, బొమ్మ సాయి శరణ్, రాజేందర్, సతీష్, సత్యజిత్, ప్రశాంత్ మరియు రమేష్ పాల్గొన్నారు.




# 2025-26: కేంద్ర బడ్జెట్లో ఏపీని దారుణమైన రీతిలో విస్మరించారు: జైరాం రమేశ్

**- నేడు కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్**

**- తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తిన జైరాం రమేశ్**

**- బీహార్ లో ఎన్నికలు ఉండడంతో వరాలు ప్రకటించారని ఆరోపణ**

**- ఏపీని ఎందుకు పట్టించుకోలేదంటూ ప్రశ్న**

కేంద్ర బడ్జెట్ పై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తింది. ఎన్నికలు ఉన్నందునే బీహార్ కు భారీ బొనాంజా ప్రకటించారని, అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దారుణమైన రీతిలో విస్మరించారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శనాస్త్రాలు సంధించారు. బీహార్ కు భారీ ఎత్తున వరాలు ప్రకటించడం ఆశ్చర్యమేమీ కలిగించలేదని, ఈ ఏడాది బీహార్ లో ఎన్నికలు జరగనుండడమే అందుకు కారణమని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయే ప్రభుత్వానికి బీహార్, ఏపీ వెన్నుదన్నుగా ఉన్నాయని... కానీ బీహార్ కు భారీ కేటాయింపులు చేసి, ఏపీ పట్ల నిర్దాక్షిణ్యంగా వ్యవహరించారు... ఎందుకని? అని జైరాం రమేశ్ సూటిగా ప్రశ్నించారు. అంతేకాదు, వార్షిక బడ్జెట్ ను రూపొందించిన విధానంపైనా ఆయన విమర్శలు చేశారు. “ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ నాలుగు రంగాల్లో సంక్షోభ పరిస్థితులు ఎదుర్కొంటోంది. అవి 1. వాస్తవ వేతనాల స్తంభన 2. సామూహిక వినియోగంలో సరళత్వం లోపించడం 3. ప్రైవేట్ రంగంలో మందగించిన పెట్టుబడుల రేటు 4. సంక్లిష్టమైన సమస్యాత్మక జీఎస్టీ విధానం. ఈ రుగ్మతలను నయం చేయడానికి నేడు ప్రకటించిన బడ్జెట్ ఏమాత్రం సరైనది కాదు. కేవలం ఆదాయపన్ను చెల్లింపుదారులకే ఈ బడ్జెట్ తో ఊరట లభించింది. ఈ బడ్జెట్ తో ఆర్థిక వ్యవస్థపై ఎలాంటి ప్రభావం పడుతుందో చూడాలి” అని జైరాం రమేశ్ వివరించారు.

# వైభవంగా శ్రీ ఆంజనేయ ఘనంగా స్వామి వేడుకలు





ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 1శ్రీఆంజనేయస్వామి దేవాలయములో ప్రతి నెల పూర్వభద్ర నక్షత్ర మనకు స్వామివారికి అభిషేకం పుష్ప అర్చన గుడి వ్యవస్థాపకులు బొల్లు మల్లయ్య పద్మ చేతుల మీదుగాభక్తిశ్రద్ధలతో జరిగింది అర్చకులు శ్రీమాన్ కృష్ణమాచార్య నీలేష్ పంతులు బి శ్రీధర్ ఈ యొక్క దైవ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు